రుచిలో నెం.1
కింగ్ వక్కపొడి
దక్షిణ భారతదేశపు నెం.1 వక్కపొడి

స్వాతంత్ర్య సమరానికి ఖడ్గరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA | Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA | Regd. H/HD 231

పుటం: 77 సంచిక: 295 | ఉదయం * | హైదరాబాదు శనివారం 26-1-91 | పుటలు: 8 వెల: 1-30 పైసలు (బహుమతి ద్వారా సర్క్యులేషన్ పది పైసలు అధనం)

నుంబూరులో
తే.2-2-91 శనివారం
శ్రీ హజరత్ కాలే మస్తాన్ బావలియా వారి గంధల్
98వ ఉరుసు
మహోత్సవము అతి వైభవముగా జరుగును.
3-2-91 బీపాలు ★ 4-2-91 ఖురాన్ పఠనము
కావున భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన!
ధర్మకర్త: రావి రామమోహనరావు (దత్తత పుత్రుడు)

ఆర్వీ ఆందోళన

గల్ఫ్ యుద్ధం వినాశనకరం!

న్యూఢిల్లీ, జనవరి 25:

గల్ఫ్ యుద్ధం కారణంగా తలెత్తిన ఉద్రిక్తతలు తగ్గించవలసిందిగా రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఇది అందరికీ ఆందోళన కలిగిస్తోందని ఆయన చెప్పారు. భారత్‌తో పలు దేశాలు యుద్ధ నివారణకు చేసిన కృషి విఫలం కావడం దురదృష్టకరమని గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉపన్యసిస్తూ ఆయన చెప్పారు.

యుద్ధం పెద్దపెట్టున విధ్వంసానికి కారణం అవడమేకాక ప్రాణనష్టానికి కూడా కారణమవుతుందని రాష్ట్రపతి అన్నారు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన కారణంగా ప్రపంచ దేశాల మధ్య నెలకొన్న సంబంధాలు గల్ఫ్ యుద్ధం కారణంగా దెబ్బతింటాయని ఆయన హెచ్చరించారు. భారత్, గల్ఫ్ దేశాల మధ్య సత్సంబంధాలు సాంప్రదాయకంగా వస్తున్నాయని, వీటిని మరింత బలపరుచుకోవడానికి భారత్ కృషి చేస్తోందని ఆయన చెప్పారు.

యుద్ధం కారణంగా తమ ప్రయత్నాలు దెబ్బతినే ప్రమాదముందని రాష్ట్రపతి అన్నారు. ఉద్రిక్తతలను సడలించి, శాంతి నెలకొల్పవలసిన బాధ్యత ప్రపంచ దేశాలపై వుందని ఆయన చెప్పారు. వలసపాలన కారణంగా ఏర్పడిన అసమానతలు తొలగించే చారిత్రాత్మక బాధ్యత చేపట్టిన మూడవ ప్రపంచ దేశాలకు ప్రస్తుతం శాంతి చాలా అవసరమని ఆయన అన్నారు.

గల్ఫ్ యుద్ధ ప్రభావం భారత్‌పై ఎంత ఎక్కువగా వుండేదీ ఆయన ఈ సందర్భంగా చెప్పారు. చమురు దిగుమతి దేశంపై అపరిమితమైన భారం పడవేస్తుందని ఆయన అన్నారు. నిత్యావసర వస్తువులైన డీజిల్, కిరోసిన్‌వంటి వాటి కొరత గ్రామీణ ప్రజానీకంపై ఎక్కువ ప్రభావం చూపిస్తాయని రాష్ట్రపతి చెప్పారు. అందువల్ల అదనపు వనరులు సమకూర్చుకోవడం తప్పనిసరి అని ఆయన అన్నారు. ప్రస్తుత సంక్షోభం అధిగమించడానికి బడ్జెట్ ద్వారా అదనపు వనరులు సేకరించడంతోపాటు, దేశభక్తికల పౌరులు స్వచ్ఛంద విరాళాలు ఇవ్వాల్సిన అవసరం వుందని ఆయన అభిప్రాయపడ్డారు.

దీనికోసం 'జాతీయ పునర్నిర్మాణ నిధి'ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రపతి ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతూ ఉండడానికి స్వచ్ఛంద విరాళాలు ఆమోదించవలసిందిగా ఆయన కోరారు. ఆర్థిక సంక్షోభం సమయంలోకూడా అభివృద్ధి సాగడానికి తగు మొత్తంలో విరాళాలు ఇవ్వవలసిందిగా దేశ ప్రజానీకానికి రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు. జీతాలు చాలా తక్కువగా ఉండి, జీవన వ్యయం గణనీయంగా పెరుగుతున్న సమయంలో ఇది కష్టమేనంటూ అవసరమైనప్పుడు త్యాగాలు చేసే మన అలవాటు దీనిని అధిగమించగలదని చెప్పారు.

దేశంలో ఏర్పడిన పరిస్థితులను సదీ క్షిస్తూ మత ఘాదనం, భారతీయునిదికాదని, ఇటీవల దేశంలో చెలరేగిన మతహింసలను ప్రభుత్వం, ప్రజలు తీవ్రంగా నిరసించాలని శ్రీ వెంకట్రామన్ అన్నారు. జమ్ము-కాశ్మీర్, పంజాబ్‌లలో పెచ్చుపెరిగిన ఉగ్రవాదచర్యలు, భారతప్రజలను తీవ్రమనస్తాపానికి గురిచేస్తున్నాయని ఆయన అన్నారు. పంజాబ్‌లో రోజువారి జరుగుతున్న హత్యలు, దాడులకు అమాయకులు, మహిళలు, పిల్లలు, భయాందోళనలతో బ్రతుకుతున్నారని శ్రీ వెంకట్రామన్ తెలిపారు. తన మతానికి మద్దతునిస్తూ ప్రాణాలు త్యాగం చేయడానికి ముందుకొచ్చేవారు దానివల్ల వారి కుటుంబాలు ఎంత ఆవేదన చెందుతాయో తెల్సుకోవాలని, ఇలాంటి ఆలోచనలు కుటుంబాలను అతలాకుతలాం చేస్తాయని శ్రీ రామన్ అన్నారు.

హింసావాదం సాధించేది శూన్యమని, భారతీయులు శాంతికాముకులని, శాంతికోసం పోరాడుతారని, సర్వమత సహనంకోసం బుద్ధుడు, మహావీరుడు, ఆదిశంకరాచార్య, కబీర్, నానక్ లాంటి మహనీయులు తపించారని రాష్ట్రపతి అన్నారు. చమురు సంక్షోభం దేశ ఆర్థికపరిస్థితిని దిగజార్చుతుందని, ద్రవ్యోల్బణం వల్ల మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర అసౌకర్యాలకు గురవుతారని శ్రీ వెంకట్రామన్ తెలిపారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య నడతలో మార్పు జరుగుతున్నదని, గత సంవత్సరం పూర్తి అర్థతవున్న ఒక పాలకపార్టీ పోయి, ఇప్పుడు విభిన్న పార్టీల కలయికతో కేంద్రప్రభుత్వం నడుస్తున్నదని శ్రీ వెంకట్రామన్ తెలిపారు.



అత్యాధునిక అమెరికన్ యుద్ధ విమానం.

బహిరంగచర్చకు మండలి 'నో'

ఐక్యరాజ్యసమితి, జనవరి 25:

గల్ఫ్ యుద్ధంలో కాల్పుల విరమణ పాటించడంపై ఒక బహిరంగ చర్చ జరపాలంటూ అరబ్ దేశాలు చేసిన డిమాండ్‌ను భద్రతామండలి తిరస్కరించింది. దీనికి బదులు కువైట్ నుండి వైదొలగినవిందిగా ఇరాక్‌కు భద్రతామండలి అధ్యక్షుడు, జైరీ రాయబారి బేగ్‌బెన అదిటో జెండియా విజ్ఞప్తి చేశారు.

1990 ఆగస్ట్ 2న కువైట్‌పై ఇరాక్ జరిపిన ఆక్రమణ వెంటనే అంతం కావాలని ఆయన అన్నారు. తన ప్రకటనతో భద్రతామండలిలో అధిక శాతం సభ్యులు ఏకీభవిస్తారని ఆయన చెప్పారు. కువైట్‌నుండి ఇరాక్ తన దళాలను ఉపసంహరించుకుంటే తప్ప యుద్ధానికి సంబంధించి భద్రతామండలి ఏ తీర్మానం ఆమోదించదన్నదే తన అభిప్రాయమని బేగ్‌బెన పేర్కొన్నారు.

అవసరమైనదానికన్నా అధికంగా బల ప్రయోగం జరిగిందని రెండు దేశాలు ఈ సమావేశంలో చెప్పినట్లు బ్రిటిష్ దౌత్యవేత్త సర్ డేవిడ్ హేనీ చెప్పారు. ఈ దేశాలు ఏవని ఆయన చెప్పనప్పటికీ క్యూబా, ఎమన్‌లు ఈ ఆరోపణ చేసినట్లు తెలియచ్చింది.

గల్ఫ్ యుద్ధానికి సంబంధించి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ పంపిన నివేదికలను భద్రతా మండలి ఆలకించింది. కువైట్ నుండి సద్దాం వైదొలగితప్ప భద్రతా మండలి బహిరంగ సమావేశం ఏర్పాటు చేయడానికి ఈ దేశాలతోపాటు సోవియట్ యూనియన్ అంగీకరించడంలేదు. సౌదీ అరేబియా, కువైట్, క్యటార్, బహ్రైన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్లు బహిరంగచర్చకు వ్యతిరేకించాయి.

సద్దాం నుండి తమ తీర్మానాలకు అనుకూల ప్రతిస్పందనకోసం ఎదురుచూస్తున్నట్లు సోవియట్ రాయబారి వెలింటిన్ లోజెంస్కీ చెప్పారు. మండలి బహిరంగ సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా మొరాక్కో, లిబియా, ట్యునీషియా, అల్జీరియా, సూడాన్, యెమన్‌లు చేసిన అభ్యర్థనకు అవసరమైన మద్దతు లభించలేదు. దానికి కనీసం తొమ్మిది ఓట్లు అవసరముంది. ఐక్యరాజ్య సమితి కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల సద్దాం తన దళాలు ఉపసంహరించుకొంటాడని, దీనితో ఇరాకీలకు బదులు కువైట్‌లో శాంతి పరిరక్షక దళాన్ని ఉంచవచ్చని ఈ దేశాలు సూచించాయి.

కువైట్ దీవికి 'విముక్తి'

కువైట్, జనవరి 25:

ఇరాక్ ఆక్రమిత కువైట్ తీరప్రాంతంలోని ఒక చిన్నదీవి 'కురహ్'ను స్వాధీనం చేసుకున్నట్లు సంయుక్త అరబ్, బహుళ జాతి సేనలు పేర్కొన్నాయి.

సౌదా అరేబియా రాజధాని రియాద్‌లో అమెరికా సెంట్రల్ కమాండ్‌కు చెందిన ఒక సైనికాధికారి డి.పి.ఎ.తో టెలిఫోన్‌లో మాట్లాడుతూ గల్ఫ్ ఎగువప్రాంతంలో ఉన్న ఆ దీవికి విమోచన కల్పించినట్లు చెప్పారు. కువైట్‌కు 38 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ దీవికి చేరుకునే ముందు అరబ్ సంయుక్త సైనికదళాలు రెండు మినీ స్పీపర్లపై దాడి చేసి, వాటిని ముంచివేసినట్లు కువైట్ న్యూస్‌ఏజెన్సీ (కునా) పేర్కొంది.

ఇరాకీ సైలర్లను రక్షించేందుకు దీవిలో ఉన్న సైనికులు సంయుక్త అరబ్‌దళాలపై కాల్పులు జరిపారని, సంయుక్త దళాలు కూడా ఎదురుకాల్పులు జరిపి దీవిని పూర్తిగా స్వాధీనం చేసుకున్నాయని 'కునా' వివరించింది.

ఉగ్రవాదానికి ఇరాక్ అండ

ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదసంస్థలకు ఇరాక్ సహాయం అందిస్తోందని అమెరికా పునరుద్ఘాటించింది. ఈ ఆరోపణలకు తనవద్ద బలమైన సాక్ష్యాధారాలు ఉన్నట్లు విదేశాంగశాఖ పేర్కొంది.

ఇరాక్ బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి ఇతర ప్రభుత్వాలతో కలసి అమెరికా తీవ్రంగా కృషిచేస్తోంది. గల్ఫ్‌యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి పలుదేశాలలో అనేక ప్రదర్శనలు జరిగాయి. ప్రభుత్వ, పౌర, విద్యాసంస్థలు బాంబుప్రేలుళ్లకు గురయ్యాయి. అయితే ఇవన్నీ స్థానికుల ఆగ్రహావేశాలతోనే జరిగినట్లు రుజువైందని, వీటితో ఇరాక్‌కు ఎటువంటి సంబంధంలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి మార్గరెట్ టుట్‌విలర్ చెప్పారు.

ఇరాక్ ఉగ్రవాదానికి మద్దతునిస్తున్నట్లు తమవద్ద సాక్ష్యాధారాలు ఏమీ లేవని ఆమె వివరించలేదు. ఇరాక్ వ్యతిరేకపోరాటం జరుపుతున్న దేశాలపై విరుచుకుపడవలసిందిగా సద్దాం ఉగ్రబృందులకు పిలుపునిచ్చినట్లు ఆమె వెల్లడించారు. అమెరికా వీటిని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఆమె చెప్పారు.

ఇరాకీ ఆయుధాలు వినియోగించడంలో సోవియట్ సైనిక సలహాదారులు సహాయపడుతున్నట్లు వచ్చిన వార్తలను ధృవీకరించడానికి ఆమె నిరాకరించారు.

అయితే తన సలహాదారులు ఇరాక్‌లోనే ఉన్నట్లు సోవియట్‌యూనియన్ పేర్కొందని ఆమె వివరించారు.

సుదీర్ఘపోరాటానికి అమెరికా పిలుపు

వాషింగ్టన్, జనవరి 25:

సుదీర్ఘ పోరాటానికి సిద్ధం కావలసిందిగా బుష్ ప్రభుత్వం అమెరికన్లను కోరింది. "ఇరాక్‌పై అమెరికా ఆధ్వర్యంలోని బహుళజాతి సైనికులదాడి తొమ్మిదవ రోజుకు చేరుకుంది. అయితే ఇంతవరకు అది ఇరాక్‌పై ఎటువంటి ప్రభావాన్ని చూపలేదు. యుద్ధంలో ఎదురయ్యే ఆటుపోటులను ఎదుర్కొనేందుకు ధైర్యంగా మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు దూకాలి" అని వైట్ హౌస్ సెక్రటరీ మార్లిన్ ఫిట్జ్‌వాటర్ అన్నారు.

"యుద్ధసమయాలలో జయాపజయాలు సంభవించవచ్చు. ఎటువంటి పరిణామం సంభవించినా ఎదుర్కొనేందుకు సిద్ధంకావాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

ఈనెల 17న ప్రారంభమైన యుద్ధంలో మొదటి గెలుపు అమెరికా నాయకత్వంలోని బహుళజాతి దళాలకు లభించడంతో ఇరాక్‌ను కువైట్‌నుంచి కొద్ది రోజులలో వెళ్లగొట్టవచ్చని భావించి ఆయా దేశాల సైన్యాలు అప్రమత్తతతో వ్యవహరించకపోవచ్చునని అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్, రక్షణ మంత్రి రిచర్డ్ చెనీ అసమానం వ్యక్తం చేశారు. యుద్ధం దీర్ఘకాలం కొనసాగుతుందని, సైనికులు అప్రమత్తంగావ్యవహరించవలసిందని వారు హెచ్చరించారు.

ఇదిలా వుండగా గల్ఫ్‌కు మరిన్ని యుద్ధ విమానాలను, సైనికులను తరలిస్తున్నట్లు బ్రిటన్ ప్రకటించింది. బ్రిటన్ ఇప్పటివరకు 36,000 మంది సైనికులను గల్ఫ్‌కు పంపింది. అమెరికా తరువాత పెద్ద సైన్యాన్ని అక్కడకు పంపిన దేశం ఇదే. యుద్ధరంగంనుంచి శరణార్థులను తొలగించేందుకు సైనిక విమానాలను, మరో 9 బిలియన్ అమెరికా డాలర్లను సహాయంగా ఇస్తున్నట్లు కూడా బ్రిటన్ తెలిపింది.

సమాజంపునాదిలోనేలోపం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25:

గతంలోని మారణహోమాలు, విచ్ఛిన్నకర ధోరణులు పునరావృతం కాకుండా జాగృదావస్థలో వుండాలనీ, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో తీసుకొనిపోయేందుకు సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలనుద్దేశించి సందేశమిస్తూ శ్రీ జనార్దన్‌రెడ్డి సైదిధంగా పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాల కాలంలో దారిద్ర్య రేఖకు దిగువన వున్న ప్రజలను ఉద్ధరించటానికి ప్రభుత్వం కృషి సల్పుతూనే వున్నదనీ, సమృద్ధిగా పంటలు పండాయనీ, ఆశాజనకమైన రీతిలో పారిశ్రామికాభివృద్ధి జరిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

దురదృష్టకర వశాత్తు సెక్యులర్ భావాలకు విఘాతం చేకూరి మతోన్మాదం పెరిగితలు పేసిందనీ, శాంతిభద్రతలను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరిగినప్పుడు ప్రభుత్వం ప్రజలను జాగరూకులను చేసి ఆ శక్తుల్ని అణచివేసిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్షమంది యువకులకు ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలను కల్పించిందనీ, హైదరాబాద్‌లోని పాతబస్తీ యువకులకు కూడ సెల్ఫ్‌ఎంప్లాయ్‌మెంట్ ఉపాధి పథకాలను కల్పించిందని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

బలహీనవర్గాలవారికి ఇళ్ళు నిర్మించే పథకానికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యత కల్పించిందనీ, ఇప్పటివరకు పదిలక్షల గృహాలను ప్రభుత్వం నిర్మించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు.107 కోట్ల ఖర్చుతో బలహీనవర్గాలవారికోసం, తుఫాను బాధితులకోసం 1.27లక్షల గృహాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. సుమారు రు.51 కోట్ల ఖర్చుతో పట్టణ ప్రాంతాల్లో 40 వేల ఇళ్ళను బలహీనవర్గాలవారికి ఈఏడాది నిర్మిస్తామని కూడ ఆయన తెలిపారు.

గత కొన్నేళ్ళుగా కొన్ని కారణాలవల్ల రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి మందగించిందనీ, ఈ కారణంగా పరిశ్రమలు, వ్యవసాయరంగం ఇక్కట్లను ఎదుర్కొంటున్నాయనీ, ఈ కారణంగా విద్యుదుత్పత్తి పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య విధానాన్ని ధ్వంసం చేస్తున్న నక్సలైట్ల ఆగడాలని అరికట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

నక్సలిజం అణచివేతకు కృతనిశ్చయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25:

రాష్ట్రంలో తీవ్రవాదాన్ని కఠినాతికఠినంగా అణచివేయటానికి ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. నిన్న జరిగిన పోలీసు ఉన్నతాధికారుల సమావేశంలో తీవ్రవాద సమస్యను సమీక్షించిన తరువాత ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్న పీపుల్స్ వార్ గ్రూప్ నక్సలైట్లు ఎవరైనా ఎదురుతిరిగితే (ఒకవేళ కొండపల్లి సీతారామయ్య ఐనాసరే) వారిని కాల్చి పారవేయటానికి అనుమతించాల్సిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది.

ఇదిలా వుండగా ఈ సమావేశం సుమారు 470 మంది నక్సలైట్లను గుర్తించిందనీ, వీరిపై రు.88 లక్షల మేరకు బహుమతులు ప్రకటించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నక్సలైట్ల తొలివిడత జాబితాని పోలీస్ డైరెక్టర్ జనరల్ విడుదల చేశారు.

"యుద్ధసమయాలలో జయాపజయాలు"

శరద్ పవార్ కాబినెట్ విస్తరణ

బొంబాయి, జనవరి 25:

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్ పవార్ శుక్రవారం తన మంత్రివర్గాన్ని విస్తరించారు. అదనంగా 11 మందిని మంత్రివర్గంలోకి చేర్చుకున్నారు. వీరిలో నలుగురిని కాబినెట్ మంత్రులుగాను, ఏడుగురిని సహాయమంత్రులుగాను నియమించారు.

కొత్త మంత్రుల పేర్లను విలేకరులకు తెలుపుతూ శ్రీ పవార్ మార్చిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశానంతరం రెండవ విడతగా మరో ఆరుగురు మంత్రులను మంత్రివర్గంలోకి చేర్చుకుంటున్నట్లు తెలిపారు.

గోవా ముఖ్యమంత్రి రవినాయిక్

పానాజి, జనవరి 25:

మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎం.జి.పి) నాయకుడు శ్రీ రవినాయిక్ గోవా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన ఒక కార్యక్రమంలో గవర్నర్ శ్రీ ఖుర్షీద్ ఆలంఖాన్ శ్రీ నాయిక్‌చేత పదవీ స్వీకారం ప్రమాణం చేయించారు.

ఎన్‌కౌంటర్‌లో నలుగురిమృతి

కాకినాడ, జనవరి 25:

తూర్పుగోదావరి జిల్లా తెడుగు గ్రామంలో పోలీసులకు పీపుల్స్ వార్ గ్రూపు తీవ్రవాదులకు శుక్ర జరిగిన ఎదురుకాల్పులలో ఒక పోలీసు కానిస్టేబుల్, ముగ్గురు తీవ్రవాదులు చనిపోయారు. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగినట్లు సమాచారం అందింది.

పోలీసులు తీవ్రవాదుల కోసం గాలింపు చర్యలు జరుపుతుండగా ఒక్కసారిగా తీవ్రవాదులు వారిపై దాడి చేసి కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ఎ.పి. ఎస్.పి. జవాను చనిపోయినట్లు అధికారులు తెలిపారు.

బుధవారం రాత్రి వరంగల్ జిల్లా దిన్నకొండపాక గ్రామంలో చంద్రపుల్లారెడ్డి వర్గం తీవ్రవాదులు ఒక తెలుగుదేం కార్యకర్తను తీవ్రంగా కొట్టి గాయపరచడంతో అతను చనిపోయినట్లు తెలిసింది.

సద్దాంకవచం 'జిహాద్'!

నికోసియా, జనవరి 25:

'జిహాద్' సలహదలసిందిగా సద్దాం ఇచ్చిన పిలుపుకు మంచి ప్రతిస్పందనే లభించవచ్చని పలువురు భావిస్తున్నారు. ఇరాకీ స్కడ్ క్షిపణులు చేదించలేని పశ్చిమ దేశాల లక్ష్యాలను 'జిహాద్' ఉత్తేజంతో ముస్లిం మత మౌఢ్యులు విధ్వంసం చేయగలరని అంచనా వేస్తున్నారు. పాశ్చాత్య దేశాల నిపుణుల అంచనాలు ఈ విధంగా వుండగా మధ్యప్రాచ్యనిపుణుల, ఇస్లామిక్ ప్రముఖుల అభిప్రాయాలు భిన్నంగా వున్నాయి.

సద్దాం పిలుపుకు ఇస్లామిక్ ఉగ్రవాదం నుండి భయపడాల్సినంత స్థాయిలో ప్రతిస్పందన లభించదని వారు అంచనా వేస్తున్నారు. "సద్దాం పిలుపుకు మతమౌఢ్యులనుండి సామాన్య ముస్లింలవరకు అందరిదీ లభించిన ప్రతిస్పందన వీధులలో కనబడింది" అని పాకిస్తాన్‌లో అమెరికా మాజీ రాయబారి క్రిస్టఫర్ వాన్ హాలెన్ అన్నారు. అయితే పాశ్చాత్య దేశాలపట్ల వ్యతిరేకత తాత్కాలికమే కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

జోర్డాన్‌తోసహా పలుదేశాలు అనేక మంది అరబ్‌లను, ఇరాకీ దౌత్యవేత్తలను బహిష్కరించాయి. ఇరాక్‌తో చేతులు కలిపి యుద్ధం చేయనందుకు నిరసిస్తూ జోర్డాన్ రాజు హుస్సేన్ ప్రభుత్వాన్ని కూలద్రోయవలసిందిగా పిలుపునిచ్చిన ఒక నాయకుని జోర్డాన్ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసినప్పటికీ అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలకు వ్యతిరేకంగా బాంబులు బ్రద్దలవుతున్నాయి. ఫిలిప్పీన్స్, టర్కీ, లెబనాన్‌లలో ఇటీవల పలుచోట్ల బాంబులు పేలాయి. అయితే ఈ బాంబు ప్రేలుళ్లకు సద్దాం ఏజంట్లా, పాలస్తీనియన్లా లేక మతమౌఢ్య ముస్లింలా కారణమన్నది తెలియరాలేదు.

మతమౌఢ్య ముస్లింలు హత్యలు, కిడ్నాపింగ్‌లు, హైజాకింగ్‌లు, బాంబింగ్‌లు ఎంతగా చేస్తారో పాశ్చాత్య దేశాలు గతంలో అనుభవించి ఉన్నాయి. వీటిపై అటి ఎక్కువ ఆందోళన చెందుతున్నాయి. 12వ శతాబ్దంలో జరూసలేంను తిరిగి స్వాధీనం చేసుకుని ముస్లింలకు గర్వకారణంగా నిలిచిన 'సలాదిన్'తో తనను పోల్చి ముస్లింలతో ప్రతిష్ఠ పెంచుకోవడానికి సద్దాం ప్రయత్నించాడు. కువైట్ విషయాలలో గత్యంతరంలేని స్థితిలో సద్దాం చేసిన ఈ యత్నం పూర్తిగా విఫలమైంది.

ఇరాక్ అధికార అరబ్‌పాత్ సోషలిస్ట్ పార్టీ అనుసరించే విధానాలు తెలిసిన వారెవరూ సద్దాం మాటలు నమ్మలేదు.

1979లో అధికారం చేపట్టినప్పటి నుండి ముస్లిం మతమౌఢ్యులను ఎలా అణచివేసిందీ వారి స్మృతి పథాలనుండి ఇంకా చెరిగిపోలేదు. అయితే 'జిహాద్' కోసం వచ్చిన పిలుపు ముస్లింలను చేతులు కట్టుకుచూస్తోసీయదు. 'పవిత్ర యుద్ధం'లో మరణించడమంటే సహజసిద్ధ స్వర్గానికి పోవడమేనని వారు భావించడం దీనికి కారణం.

ఇస్లామిక్ దళాలు ఆత్మహత్యా సదృశమైనవేమీకావని వాషింగ్టన్ అంతర్జాతీయ వ్యూహ అధ్యయన కేంద్రానికి చెందిన షిరీన్ కంటర్ అభిప్రాయపడుతున్నారు. సద్దాం పిలుపుకోసం ఎవరూ తమ ప్రాణాలను దేశాల్ని బలిపెట్టడానికి సిద్ధంగాలేరని ఆమె అన్నారు.

అయితే బహుళపక్ష దళాలపై సద్దాం ఎంత విజయం సాధించినా పరిస్థితి మారుతుందని ఆమె వ్యాఖ్యానించారు. సద్దాంతో కలిసి పోరు సల్పడం 'జిహాద్' అవుతుందా కాదా అన్న విషయంలో కూడా ఇస్లాం ప్రముఖులలోనే భిన్నాభిప్రాయాలున్నాయి.

ఇస్లాం ప్రమాదంలో పడలేదని చాలా మంది అంగీకరిస్తున్నారు. అయితే తమ నమ్మకాలకు సవాళ్లు ఎదురవుతున్నాయని అంటున్నారు. ఇస్లామిక్ పవిత్ర స్థలాలు నెలకొన్న సౌదీ అరేబియాలో ముస్లిమేతర బలగాలపై 'జిహాద్' సల్పడాన్ని వారు సమర్థిస్తున్నారు.

జాతీయసమగ్రత ర్యాలీలో చార్మినార్ వద్ద ప్రసంగిస్తున్న శ్రీ రాజీవ్ అంతరంగికుడు, ఎం.పి. శ్రీ మణిశంకర్ అయ్యర్

వారం-వర్జ్యం

శనివారం 26-1-1991

సు. సికాదశి: రా. 11.48, ద్వాదశి: రా. 9.48, వ.వ: 2.28 మొదలు 3.56 వరకు, వ. రా. 2.53 మొదలు 4.20 వరకు.

ఓస్కర్ క్షణం...

ఆర్టీసీ బస్సులో నిలువు దోపిడీ జరిగిందట! పాపం!!

సెలవు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న మా కార్యాలయానికి సెలవు. కనుక 27వ తేదీ సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం 28న.

పెట్టు విద్యాభిక్ష
పట్టు అందుకు దీక్ష...

'చిత్కళ' ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 25:
'నీలా జంగయ్య' పద్యాలు ఊపిరి పీల్చుకొనేలా వ్రాశాడని సి.నారాయణరెడ్డి ప్రశంసించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో ఈ నెల 21న శ్రీ నీలా జంగయ్య రచించిన 'చిత్కళ'ను సాధన సాహితి స్రవంతి, చైతన్య ఆర్ట్ క్రియేటివ్స్ సంయుక్త ఆధ్వర్యంలో సి.నా.రె. ఆవిష్కరించారు. జంగయ్య తొలి అడుగులు వేస్తున్నప్పటి నుండి తనకు పరిచయమేనని ఆయన చెప్పారు. పద్యంలో ఏ వస్తువునైనా మెప్పించే గొప్ప కవి నీలా జంగయ్య అని అభినందిస్తూ జంగయ్య సరళంగా, మధురంగా పద్యాలు రచించాడని చెప్పారు. జంగయ్య తన కవితలు కలం బదులు ఆయుధాన్ని పట్టుకొని రాశాడని వర్ణించారు.

కవి నీలా జంగయ్య మాట్లాడుతూ చందస్సు లక్షణాలతో శబ్ద లక్షణాలతో కవితలు వ్రాశానని చెప్పారు. క్రిష్ణారెడ్డి అపూర్వమైన చైతన్యం గలవాడని ఆయనపై స్వీయకవితలు వినిపించారు.

కృతిస్వీకర్త మండడి, శ్రీ మాల కొండారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. సి.నా.రె. మండడికి దుశ్శాలువా కప్పి సత్కరించారు. (కల్చరల్ రిపోర్టర్)

ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షునిపర్యటన

హైదరాబాద్, జనవరి 25:
రాష్ట్రంలో ప్రజలలో మతసామరస్యం, దేశసమైక్యత, సమగ్రతలను పెంపొందించుటకు ఎన్.ఎస్.యు.ఐ. ఆధ్వర్యంలో ఈ నెల 29 నుండి జిల్లాలలో సదస్సులు ప్రారంభిస్తున్నారు. ఈ సదస్సులలో పాల్గొనుటకు రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడు మహేష్‌కుమార్ తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పర్యటిస్తారు.

వాణిజ్యపరిశ్రమల సమాఖ్య అధ్యక్షునిసూచన

హైదరాబాద్, జనవరి 25:
గల్ఫ్‌యుద్ధం మూలంగా ఏర్పడిన పరిణామాలదృష్ట్యా ఇంధనం పొదుపుగా వాడాలని ఎ.పి. వాణిజ్యపరిశ్రమల సమాఖ్య అధ్యక్షులు శ్రీ సోమావెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. వర్తకులు నిత్యావసర సరుకుల ధరలు నిలకడగా వుండేట్లు చూడాలని కోరారు. సరుకు దాచడం తగదని సూచించారు.

మైసూర్‌లో జనవరి 18న జగద్గురు శ్రీ శివరాత్రిశ్వర వైద్యకళాశాలను ప్రారంభించిన ప్రధాని శ్రీ చంద్రశేఖర్, ఉపప్రధాని శ్రీ దేవీలాల్, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ బంగారప్ప, గవర్నర్ శ్రీ ఖుర్షీద్ ఆలంఖాన్‌లను కూడా చిత్రంలో చూడవచ్చు.

హోటల్ కార్మికులహక్కులఅమలుపై కమిటీఏర్పాటుచేయాలి

హైదరాబాద్, జనవరి 25:
ఆంధ్రప్రదేశ్ దుకాణాలు వ్యాపార సంస్థల చట్టం క్రింద హోటల్ కార్మికులకు సంక్రమించిన హక్కులు సౌకర్యాలు సక్రమంగా అమలు జరుగుతున్నాయో లేదో పరిశీలించడానికి గాను రాష్ట్ర కార్మిక మంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఐ.ఎన్.టి.యు.సి అనుబంధంగల ఆంధ్రప్రదేశ్ హోటల్ కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీ జి.శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

హోటల్ కార్మికుల దయనీయ పరిస్థితులను వివరిస్తూ గత ఏడాది మార్చి 27వ తేదీన ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడంకూడా జరిగిందని ఆయన తెలిపారు.

మంగళవారంనాడు జరిగిన హోటల్ కార్మికుల సంఘం వార్షిక సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో హోటల్ కార్మికుల జీతభత్యాలు ఆశించిన స్థాయిలో మెరుగుపడలేదని ఆయన అన్నారు.

ఉద్యోగాలుక్రమబద్ధంచేయండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 25:
ఒక దశాబ్దంగా దినసరి వేతనం పైనే పనిచేస్తున్నా తమను క్రమబద్ధం చేయడంలేదని దీనికి నిరసనగా తాము ఫిబ్రవరి 2వ తేదీన ప్రభుత్వ పరీక్షల నిర్వహణ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల నిర్వహణ కమిషనర్ కార్యాలయం ఉద్యోగులు, కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ పి.విఠల్‌రావు తెలిపారు.

నేడిక్కడ ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

1980 సంవత్సరంలో రోజుకు ఎనిమిది రూపాయల వొప్పున చెల్లించే ప్రాతిపదికన ప్రభుత్వం 50 మంది ఉద్యోగులను చేర్చుకున్నదని వీరితో అయిదేండ్లు పని నుండి క్లర్కు పని వరకు అన్ని పనులు చేయించుకుంటూ వస్తోందని ఆయన వివరించారు.

ఒక సంవత్సరం తర్వాత 1981లో ఈ ఉద్యోగులను తొలగించడంతో ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారని, అటుపై న్యాయస్థానం వీరిని కొనసాగనీ వ్యవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసిందని శ్రీ విఠల్‌రావు వెల్లడించారు.

1982 సంవత్సరంలో ప్రభుత్వ పరీక్షల నిర్వహణశాఖ వీరిలో 15 మందిని దినసరి వేతనంపై పనిచేసే ఉద్యోగులను క్రమబద్ధం చేసి అపాయింట్లుగా నియమించిందని, 1987 లో కూడా మరో 8 మంది కార్మికులను ఇలాగే క్రమబద్ధం చేయడానికి నిర్ణయం తీసుకున్నారని ఆయన వివరించారు. అయితే మిగతా కార్మికులందరూ అలాగే ఉండిపోయారని, వీరంతా 1980 నుండి రోజుకు 8 రూపాయల దినసరి వేతనంపైనే పనిచేస్తున్నారని నెలలో సెలవు దినాలను మినహాయిస్తే వీరికి వచ్చేది కేవలం 150 రూపాయలు మాత్రమేనని ద్రవ్యోల్బణం, అధిక ధరలు పెరుగుతున్నకొద్దీ ఈ పరిస్థితుల్లో నెలకు 150 రూపాయల మొత్తంతో జీవనం గడపడం అసాధ్యమని శ్రీ విఠల్‌రావు వ్యాఖ్యానించారు.

వీరిలో అనేకమంది విద్యావంతులు పట్టభద్రులుకూడా వున్నారని, వెంటనే వీరందరినీ తగిన ఉద్యోగాలలో క్రమబద్ధం చేయాలని ఆయన కోరారు. అలాగే కనీస వేతన చట్టాన్ని అనుసరించి వీరి వేతనాన్ని 8 రూపాయల నుండి 20 రూపాయలకు పెంచాలని శ్రీ విఠల్ రావు డిమాండ్ చేశారు.

జహాంగీర్ ఆలీ విడుదలకు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 25:
ఎన్టీఆర్ నగర నివాసి జహాంగీర్ ఆలీని నరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసి హింసిస్తున్నారనీ, ఆయనను తక్షణం విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విప్రంభణ) ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.

జహాంగీర్ ఆలీని అరెస్ట్ చేయలేదని పోలీసులు బుకాయిస్తున్నారనీ స్టేషన్ సీ.ఐ నాయుడు ఆయనను అరెస్టు చేసినట్లు ఆలీ బంధువుల సమక్షంలో ఒప్పుకున్నాడని ఆ ప్రకటనలో పి.డి.ఎస్.యు ఉపాధ్యక్షులు శ్రీ టి.సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.ప్రభాకర్ తెలిపారు. కొన్ని కాగితాల మీద సంతకం పెట్టమని జహాంగీర్ ఆలీని వత్తిడి చేస్తున్నారనీ, సంతకాలు పెట్టకపోతే చంపేస్తామని సీ.ఐ నాయుడు బెదిరిస్తున్నాడని వారు ఆరోపించారు. జహాంగీర్ ఆలీని తక్షణం విడుదల చేయమని వారు డిమాండ్ చేశారు.

రోజువారీఉద్యోగుల సర్వీసులుక్రమబద్ధం

హైదరాబాద్, జనవరి 25:
రాష్ట్రనవాకార గ్రామీణనీటిపారుదల సంస్థలో రోజువారీ ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధం చేయాలని కోరుతూ స్టాఫ్-వర్కర్స్ యూనియన్ తరపున శ్రీ సి.హెచ్.వెంకట్రావు, శ్రీ సునీల్‌బాబు ప్రభృతులు ఒక మహజరును ముఖ్యమంత్రికి యీనెల 19న సమర్పించారు. పరిశీలించి తగు చర్య తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు.

కృష్ణమూర్తికి మంత్రిపదవి గౌడ్ ఉద్యోగులవినతి

హైదరాబాద్, జనవరి 25:
కాంగ్రెస్‌పార్టీని పటిష్టం చేయడానికి, 70 లక్షల గౌడకులస్థులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయడానికి ప్రభుత్వ విధానాల సక్రమ అమలుకు శ్రీ కె.ఇ. కృష్ణమూర్తికి మంత్రి పదవినివ్వాలని ఇసి ఐఎల్ గౌడ ఉద్యోగులసంక్షేమసంఘం ముఖ్యమంత్రిని కోరింది.

జానపదానికి జీవంపోసిన బంజారావాసులు

హైదరాబాద్, జనవరి 25:
రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఈ నెల 18న సాంప్రదాయ గిరిజన నృత్యకార్యక్రమం ఏర్పాటు చేశారు.

గిరిజన కళాకారులు ఎంతోనేర్పుతో, తమదైన ప్రతిభానైపుణ్యముతో నభికులందర్ని ఆనందంలో ముంచారు. చక్కటి జానపద బాణీలను పాడడం, నాట్యాలను ఎంతో నేర్పుగా చేశారు. ముఖ్యంగా "బంజారా ఓ..బంజారా" బృందగీతంతో అందరిని ఆకట్టుకున్నారు. శ్రీమతి నవీన లక్ష్మి ఏర్పాటు చేసిన నృత్యరూపకం ఆకట్టుకుంటూ సాగింది. ఈ నృత్యంలో పాల్గొన్న కళాకారులు బావుపనగర్‌లోని బంజారావాసులు. శ్రీ మోహన్ సంగీత సారధ్యంలో దేశభక్తి గీతాలుపాడారు.

కల్చరల్ రిపోర్టర్:

Nirdosh
FINANCE INVESTMENT & CHITFUND COMPANY PVT. LTD.,
(Regd. & H.O. NIRDOSH HOUSE, 21-3-46, HUSSAINI ALAM ROAD, NEAR CHOWK, CHARMINAR, HYDERABAD - 500 002. Phone: 521010



మేముదిగువవిధంగా సేవలందిస్తాం:
- మీ అవసరాలకు అనుగుణంగా చిట్స్
- గెలుపొందిన పాటదారులకు ఖచ్చితంగా సకాలంలో చెల్లింపులు
- పాటపాడని సభ్యులకు చెల్లించిన విలువపై రుణసౌకర్యం
- బంగారు ఆభరణాలు & ఇతర విలువయిన వాటిపై సరళమయిన వడ్డీపై రుణాలు
- పెట్టుబడిదారులనుండే వారి పెట్టుబడిపై మంచి ఆదాయం వచ్చే విధంగా ధరావత్తులు అంగీకరించబడతాయి.
- ప్రతితరగతి పెట్టుబడిదారుకు తగిన విధంగా గ్రూప్ సేవింగ్ స్కీమ్
- ప్రతివ్యక్తికి వ్యక్తిగత సేవ.

BRANCHES:
ABIDS. 4-1-974/1, 1st Floor, Opp.GODREJ, Abids, Hyd. Ph:234103
KHAIRTABAD. Ph: 211657 Nirdosh Bhavan, 6-2-1011, Opp: Institute of Engineers Hyd.
Nirdosh A TRUSTED NAME IN ALL FINANCIAL MATTERS.

రిజర్వాయర్లలోచేపలు పట్టడానికి లైసెన్సింగు పద్ధతి అమలుచేయాలి

హైదరాబాద్, జనవరి 25:
ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామికుల కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ కాపర్తికృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీ చాడ ఎల్లయ్య, కార్యదర్శి దీటి మల్లయ్య ఒక సంయుక్త ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కార్పొరేషన్ ఆధీనములోని శ్రీశైలం, సోమశిల, శ్రీరాంసాగర్, లోయర్‌మానేర్ డ్యామ్‌లలో చేపలు పట్టేందుకుగాను లైసెన్సింగు పద్ధతి అమలుచేయాలని కోరారు.

పై నాలుగు రిజర్వాయర్లలో నేటివరకు మత్స్యకారులు చేపలు పట్టుకుంటూ తమ తమ జీవనోపాధిని పొందుతున్నారు. ఈ రిజర్వాయర్లను "బహిరంగ పేలం" పెట్టినట్లయితే, పెట్టుబడిదారులు, మధ్యదళారులు పేలంలో పాల్గొని, పాటలో తీసుకుంటారు. కాని మత్స్యకారులు మాత్రము వారి చేతిక్రింద బానిస బ్రతుకులు బతకవలసివస్తుంది. సుమారు యీ రిజర్వాయర్లలలో 35 వేలకు పైగా మత్స్యకారులు చేపలపట్టి వృత్తిపై జీవించుచున్నారు.

కార్పొరేషన్ నష్టాలలో నడుచుచున్నందున, నష్టాన్ని పూరించి, కార్పొరేషన్‌ను లాభాలబాట పట్టించుటకుగాను తీసుకున్న ప్రభుత్వ నిర్ణయము మత్స్యకారుల పొట్టలు కొట్టడమే తప్ప వారికి ప్రయోజనకరముకాదని రాష్ట్ర సమితి ఆందోళన వ్యక్తం చేస్తున్నది.

ప్రభుత్వ ఉత్తర్వు నెం.776 ప్రకారం మిగిలిన రిజర్వాయర్లలో మత్స్యకారులకు చేపలుపట్టుకొనుటకుగాను "లైసెన్సింగ్ పద్ధతి"ని ప్రవేశపెట్టింది. ఇది చాలా హర్షనీయము. కాబట్టి ఈ నాలుగు రిజర్వాయర్లను కూడా కార్పొరేషన్ పరిధి నుండి తొలగించి, "లైసెన్సింగ్ పద్ధతి"ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

ఈ నెల 30న జరుపతలపెట్టిన "బహిరంగపేలం" ను తక్షణమే రద్దుపరచాలని, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డికి, మత్స్యశాఖామాత్యులు శ్రీ సంగీత వెంకటరెడ్డిని కోరుతున్నాము. లేనియెడల ఆ తేదీన "పేలం"లో ఎవరిని పాల్గొనివ్వకుండా అడ్డుపడుతామని మరియు ఆందోళన కార్యక్రమములు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అని వారు వివరించారు.

అందర్నీఆకట్టుకున్న 'జానపదనృత్యాలు'

హైదరాబాద్, జనవరి 25:
లలిత కళాతోరణంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాలశాఖ దక్షిణ ప్రాంత సాంస్కృతికకేంద్రాల (తంజావూరు) సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 20న జానపద గిరిజన కళోత్సవాలను ప్రారంభించారు.

ఎలుజిల్లాలనుండి ఎంతోమంది జానపదకళాకారులు ఎంతో నేర్పుతో తమదైన ప్రతిభాశైలితో, సాంప్రదాయ గిరిజన నృత్యాలు ప్రదర్శించి పలువురి మన్ననలు అందుకోవడమే కాకుండా అందరిచే మన్ననలు పొందారని చెప్పుకోడానికి వీరనాట్యం, బోనాలు, కోలాటం, కోయనృత్యం, చిందుభాగోతాన్ని గ్రామీణకళాకారులు చాలా చక్కగా ప్రదర్శించి ప్రేక్షకులచే కరతాళధ్వనుల్ని రప్పించడమే కాకుండా నయనానందాన్ని పంచిపెట్టడం చెప్పుకోదగ్గ విశేషం.

డప్పుల శబ్దం వేడ్యంతో వినపింపైన పాటలతో స్త్రీపురుషులు చూడముచ్చటగా ప్రదర్శించగా, బతుకమ్మ ఆటలతో అహూతులందర్నీ ఆనందంలో ముంచారు.

ఈ ప్రదర్శనలు దాదాపు 150 మంది కళాకారులు, ఖమ్మం, నిజామాబాద్, విశాఖపట్నం, నల్గొండ, కరీంనగర్, మెదక్, తూర్పుగోదావరి జిల్లాల నుంచి వచ్చి పాల్గొన్నారు.

ఐ(కల్చరల్ రిపోర్టర్)

నగర దర్శనం

రుణాలమాఫీపై ప్రభుత్వనిర్లక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 25:
పదివేల రూపాయలలోపు రైతు ఋణాలను మాఫీ చేసే విషయంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడాన్ని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డిజిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సుధాకరశర్మ ఒకపత్రికాప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

రాష్ట్రంలోని సహకారబ్యాంకులు రైతు ఋణాల మాఫీ పథకాన్ని జాప్యం చేయడంవల్ల రైతులు తీవ్రకష్టనష్టాలపాలవుతున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్ల రైతులు రబీ ఖరీఫ్‌సీజన్లలో ఋణసదుపాయాన్ని, 1986 నుండి 89 మధ్యకాలంలో ఋణ సహాయం పొందిన వారు తమ తమ మండలాల్లో ఒక పంటనష్టపోతేనే ఈ ఋణమాఫీ వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వం షరతు విధించడంతో అనేక లక్షల మంది రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయిందని శ్రీ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్రప్రభుత్వం రైతుల రుణాల మాఫీకి విధించిన అనవసర అనంబద్ధ షరతులను వెంటనే ఉపసంహరించుకుని రైతులందరికీ రుణమాఫీ సౌకర్యం వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నిరసన ప్రదర్శన

రైతాంగంపట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తోన్న సహకార నిరాకరణ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 24వ తేదీన మేడ్చల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన జరుపనున్నట్లు శ్రీ శర్మ తెలిపారు. ఈ ప్రదర్శనలో బి.జె.పి. రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ యం. వెంకయ్య నాయుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీ యం. సత్యనారాయణ పాల్గొననున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో రైతులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రేషన్‌దుకాణాలకు పామోలిన్‌నూనె సప్లయిచేయాలి

హైదరాబాదు, జనవరి 25:
రేషన్‌దుకాణాలకు పామోలిన్‌నూనె కోటా వెంటనే విడుదలచేయాలని, పసుపుపచ్చ కార్డులపై చవకధరలకు బియ్యం ఇవ్వాలని యువజనకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎం.నారాయణముదిరాజ్ ముఖ్యమంత్రిని కోరారు. ఇతర నిత్యావసర వస్తువులు కూడా చౌకధరల దుకాణాల ద్వారా అమ్మించాలని సూచించారు.

27న ఎం.బి.బి.ఎస్. ప్రాక్టికల్ పరీక్షలు

కర్నూలు వైద్యకళాశాల, మొదటి, రెండవవిడాది ఎం.బి.బి.ఎస్. కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు యీనెల 27న ప్రారంభమవుతాయి.

రైళ్లలో ఆకస్మిక తనిఖీద్వారా రు.31,234 వసూలు

సికింద్రాబాద్, జనవరి 25:
హైదరాబాద్-కాచిగూడా-బోలారం మధ్య రైళ్లలో రైల్వే అధికారులు 21న ఆకస్మిక తనిఖీలు జరిపి టికెట్‌లేని ప్రయాణీకులవద్ద నుంచి రు.31,234 వసూలు చేశారు. 98 మంది తనిఖీ సిబ్బంది, 11గురు రైల్వే రక్షకదళం 24గురు రైల్వే పోలీసులు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

30నుంచి మతసామరస్యప్రచారం

గాంధేయ అధ్యయనాల అకాడమీ యీనెల 30నుంచి ఫిబ్రవరి 20వరకు మతసామరస్య ప్రచారం సాగిస్తుంది. 31న విజయనగరకాలనీలో ఫిబ్రవరి 20న రాష్ట్రపతి రోడ్డు, ఎల్.ఐ.సి. కాలనీలో ప్రచారం నిర్వహిస్తారు.

అంబర్‌పేటశాంతి సంక్షేమసమితి

మతసామరస్య పరిరక్షణకు, శాంతిస్థాపనకు అంబర్‌పేట శాంతి సంక్షేమసమన్వయ కేంద్రసమితి ఏర్పాటయింది. సభలు సమావేశాల ద్వారా ప్రచారం చేయాలని సంకల్పించారు. ఈనెల 27న మున్సిపల్ కాలనీలో బహిరంగసభ జరుగుతుంది.

షేర్ ఇండియా లాటరీస్కీం

రంగారెడ్డిజిల్లా షామీర్‌పేట కొలను వద్ద అంతర్జాతీయ మెడికల్ సైన్స్‌సిటీ మెడిసిటి ప్రాజెక్టుకు తగిన నిధులకోసం, షేర్‌మెడికల్‌కేర్, నిర్వహించే లాటరీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వ హోం కార్యదర్శి శ్రీ రంగయ్యనాయుడు ప్రారంభం చేశారు. జీవన్‌మోతి తొలి 'డ్రా' ప్రారంభించారు.

ఈ ప్రాజెక్టు తలపెట్టిన ప్రవాసభారతీయుడు శ్రీ పి.సుధాకరరెడ్డి కృషిని ఆయన అభినందించారు. శ్రీ మాల కొండారెడ్డి ప్రాజెక్టు వివరాలు తెలిపారు. శ్రీ ఎం.వి.సుబ్బారావు స్వాగతం చెప్పారు. శ్రీ మానిక్ ఆర్కె ధన్యవాదాలు అర్పించారు.

విద్యార్థుల రోడ్డు మరమ్మతు కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 25:
మూసారాంబాగ్ మున్సిపల్ డివిజన్ పరిధిలోని మలక్‌పేట రేస్ కోర్సు రోడ్డు గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యవైఖరి వల్ల రోడ్డు కంకర తేలిపోయి గుంటలు పడటంతో అధ్వాన్నస్థితిలో ఉండటంవలన తెలుగువిద్యార్థి జంటనగరాల ప్రచారక మిటి కార్యదర్శి కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులు రోడ్డు మరమత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం కార్యకర్తలమద్దెశించి శ్రీ రాజశేఖర్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రజాసమస్యలపట్ల నగరపాలక సంస్థ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఈ ప్రాంతంలో రోడ్డు పరిస్థితి అధ్వాన్నస్థితిలో ఉన్నప్పటికి సంబంధిత కార్పొరేటర్ పట్టించుకోవటంలేదని తీవ్రంగా విమర్శించారు. పాతబస్తీలో మలక్‌పేట, సైదాబాద్, చంచల్‌గూడ, అక్బర్‌బాగ్ ప్రాంతాలలో రోడ్ల పరిస్థితి దారుణంగా వుందని ఇంతవరకు వీటి గురించి పట్టించుకునే నాథుడేలేడని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఇతర మంత్రులు కొత్త నగరంమీద మోజుతో వారు వుండే నివాసప్రాంతంలో యుద్ధప్రాతిపదికపై రోడ్ల నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతం మీద నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు.

మలక్‌పేట రేస్‌కోర్సు రోడ్డు మీగుగానే మున్సిపల్‌కాలనీ, పావయ్యబస్తీ, యాదవరెడ్డి లైనుప్రాంతాలకు కొన్నివందల వాహనాలు తిరుగుతాయని, వైగా ప్రభుత్వవ్యవసాయ మార్కెట్ వాణిజ్య సముదాయం కార్యాలయం ఉండటంతో ఈ ప్రాంతం నుంచి ఇరుకు రోడ్డు, గతుకు రోడ్డువల్ల ప్రమాదాలు జరుగకుండా, తెలుగువిద్యార్థి ఆధ్వర్యంలో రోడ్డు శ్రమదాన కార్యక్రమము నిర్వహించామని ఆయన తెలిపారు.

వారఫలాలు

27-1-1991 ఆదివారం మొదలు 2-2-1991 శనివారం వరకు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పా)
పత్రికా రంగాన క్రమించువారికి ఇక లాభదాయకాలు వచ్చాయనే. ఆశ, పంపిణీదారులకు; పాత్రికేయులకు సదవకాశాలు. వ్యాపారమందు అనుకూల సమయమే. 1,2 తా.లు యోగాధ్యములు.

వృషభం (కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర, 1, 2 పా)
ఆటపాటల్లో ప్రావీణ్యతగల వారికి సదవకాశాలు. అప్పులుంటే వసూలు కానున్నవి. విచిత్ర వస్తు సేకరణకు ఆస్కారం. రాజకీయంగా అనుకూలత గల సమయం. అత్త మిత్రులున్నారు. నత్కాలక్షేపం, అభివృద్ధి, 1,2 తా.లందు ధనలబ్ధి.

మిధునం (మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా)
ధనధాన్య వస్తు వాహన సేకరణకు చాలా మందికి చక్కని అవకాశాలు. గురుడు సర్వవిధాల అనుకూలుడు. వృత్తియందు పెంపు చెప్పవచ్చు. ఆరోగ్యవృద్ధి, అప్పులున్నాయా? సమాలు చేయండి, మేలే. 1,2 తా.లందు మిత్రసమాగమం.

కర్కాటకం (పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)
ధనలోపం లేదుగాని, అధిక వ్యయానికి కారణం ఒక రాగాన తెలియదు. సాహితీ రంగానవచ్చిన పదవకాశం మాయమవుతుంది. అంతా 'గుడు, లేదుగ్రహం' రాశి స్థితి. వ్యాపారం చేసే వారికి వారమంతా అనుకూలమని, లాభదాయకమని, ధనదాయకమని చెప్పవచ్చు. 27,28 తా.లందు ద్రవ్యాదాయం.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)
ఎవరు మనవారో, ఎవరు కారో, తెలిసికొనవలసిన యిబ్బంది పడుతారు. ఏది మేలో, కాని దేదో తెలియక యిబ్బంది. ప్రతారంగాన వృద్ధి, కార్యసిద్ధి, ఆదాయవృద్ధి, జాయింటు వ్యాపారమయితే వారాంతాన మేలున్నది. ఆదాయమున్నది. 28, 29 తా. లందు బంధుమిత్ర సమాగమం.

కన్య (ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)
ఆదాయమందు వృద్ధి, కళారంగాభివృద్ధి, వృత్తియందు పెంపు, రాజకీయరంగాన వృద్ధి, కాని పని ఏదో చేసే యిబ్బంది పడుతారు. దినాంతాన యిబ్బంది. కొందరకు 'వాహన' సేకరణకు అనుకూలం. చిత్తరంగాన అభివృద్ధికరమైన మార్పు రానున్నది. 28,29 తా. లందు ప్రయాణం చెప్పవచ్చు, సాగించుట మేలే.

తుల (చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా)
సమాజంలో పేరు తెచ్చుకొంటారు. వ్యాపారం బాగా జరుగుతుంది. ఆదాయమందు అనుకూలమార్పు. విద్యా విత్తం సహకరిస్తుంది. కొందరకు రాజకీయ ప్రసిద్ధి. 1,2 తా.లందు ధనవృద్ధి.

వృశ్చికం (విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ)
బహు దూరంగాని, విరళాలకు గాని మీకు పర్యటనయున్నది. సాగింపుట మేలే. బంధుమిత్ర సమాగమమున్నది. ధనార్జనాయున్నది. పేరు ప్రతిష్ఠలకు ఆస్కారం. 1,2 తా. లందు ద్రవ్యానుకూలం, వృత్తి పెంపు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పా)
వస్తు సేకరణకు, ప్రయాణానికి, అధిక లాభాన్వేషణకు, అమ్మకాలు లావాదేవీలందు కొంతమేలు, సంపాదనకు ఈవారం మేలు. ఒక విధంగా శుభదాయకమేగాని, అధిక శ్రమానంతరంగాని మేలు కలుగదు. 29,30 తా.లందు ఏదో స్వల్పమేమో.

-విద్వాన్ కోటసత్యనారాయణశాస్త్రి

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా)
ఎవరేమన్నా, 'ఏ గ్రహం ఎలాగున్నా' మీ కార్యక్రమానికి వెనుకంజవేయరాదు. మీ కర్తవ్యం తాము చేయక వదలరాదు. పోటీ గ్రహాలు లాభిని చేరి ఆరోగ్య భంగానికి, శత్రు రీత్యా యిబ్బందికి; అధిక వ్యయానికి కారకులవుతారు. గ్రహించాలి. 27,28 తా.లందు కొంతమేలు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పా, శతభిష, పూర్వాభాద్ర 2, 3పా)
'ఈ కార్యక్రమం సాగిపోతుందన్నది కాక పోవటం' జరుగదన్న వ్యవహారం జరగటం వారలక్షణం. గ్రహమనుకూలత లేదు. నష్టంతో ప్రసిద్ధికి మాత్రం లోటు రాదు. వ్యాపారం యథాతథం. 1,2 తా.లందు అభిమానుల సమాగమం.

మీనం (పూర్వాభాద్ర 4పా, ఉత్తరాభాద్ర, రేవతి)
గ్రహమండలి మార్పులు అనేకం, గురుని శక్తియుక్తులు ప్రదర్శితాలు. ఆరోగ్య వృద్ధి, బహు విధాల మేలు. శని' కూడా మీకు కూలుడే. మరేం కావాలి? వ్యాపార, వ్యవహార, భూసంబంధమైన మార్పులు రానున్నవి. సాహితీ రంగాన సుప్రసిద్ధులతో స్నేహం, ధనవృద్ధి, గ్రహించండి. 28,29 తా.లందు శత్రుతుల్యాదాయం నిశ్చయం, 29,30తా.లందు అభివృద్ధి.

ఎస్.టి, ఎస్.సి టీచర్ పోస్టుల అమ్మకం!

కర్నూలు, జనవరి 25: (నవవార్త)

కర్నూలు జిల్లాలో స్థానిక ప్రభుత్వ సంస్థల్లో టీచర్ పోస్టులు నిర్బయంగా బహిరంగంగా అమ్మబడినాయి. జిల్లాలో పెద్దఎత్తున దుమారం చెలరేగింది. చేర సారాలద్వారా ఇటీవల జరిగిన నియామకాల్లో టీచర్ పోస్టులు వేలంల ద్వారా, బేరసారాల ద్వారా కూడ గాయాలు మార్కెట్‌లో అమ్మినట్లు అమ్ముతుంటే కర్నూలు జిల్లా పాలన యంత్రాంగం, ఎంత కుళ్ళి పోయిందో స్పష్టమవుతుంది. కర్నూలు జిల్లా ప్రజాపరిషత్, కర్నూలు, మున్సిపాలిటీ, నంద్యాల మున్సిపాలిటీలో టీచర్ పోస్టులు ఒక్కొక్కటి నలభై వేల రూపాయలనుండి అరవై వేల రూపాయలకు అమ్మినట్లు నిరుద్యోగులు ప్రతిపక్షానికి ప్రజాప్రతినిధులు, పత్రికలు విమర్శలు గుప్పించాయి. ఇద్దరు ఎం.పిలు, 13 మంది శాసనసభ్యులు, 53 మంది మండలాధ్యక్షులు, నలుగురు మున్సిపల్ చైర్మన్లకు, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్‌కు తల వంచుకునే కర్నూలు జిల్లాలో ప్రాప్తించింది.

ఒకటికాదు. రెండుకాదు మూడు కాదు.....పదికాదు. మొత్తం 66 ఎస్.సి, ఎస్.టిల టీచర్ పోస్టులను ఓపెన్ కాంపిటీషన్‌లో అభ్యర్థులకు అమ్మివేసినట్లు సాక్ష్యవారాలతో రుజువైంది. 66 పోస్టులను ఎస్.సి, ఎస్.టిల నోళ్ళు దున్ను కొట్టడమేగాక ఓపెన్ కాంపిటీషన్‌లోని మెరిట్‌ను ఒక ఖాతరు చేయకుండా పెయిల్ అయిన అభ్యర్థులకు అమ్మినారు. ఇది కర్నూలు జిల్లా ప్రజాపరిషత్ అనీతికి తార్కాణం. నియమాలు, మెరిట్ అదికారులు గాలికి వదిలేసినారు. ఇటీవల జరిగిన కర్నూలు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎస్.అప్పారావు కూడా సమర్థించారు. ఒక్కొక్క పోస్టును నలభై వేల రూపాయలు చేతులు మారటంతో ఎస్.సి, ఎస్.టిల పోస్టులు అమ్మకం జరిగిందని నిరుద్యోగులు చేస్తున్న ఆరోపణలను దర్పణంపడుతుంది. 1989 ఏప్రిల్ మాసంలో వ్రాత పరీక్ష జరుగగా జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ మసాల రంగన్న టి.డి.పి ప్రభుత్వంపై కత్తికట్టి హైకోర్టును వెళ్ళి స్టే తీసుకరావడంతో 1990 జూన్‌లో రిక్రూట్‌మెంట్ అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ ఇవ్వనారు. ఒక జడ్.పి ఉద్యోగి ద్వారా పోస్టును ఇరువైవేల రూపాయలు తీసుకుంటున్నారని, నిరుద్యోగులను బాధించేందుకే కాలయాపన చేసేందుకే చైర్మన్ కోర్టుకు వెళ్ళి 'స్టే' తెచ్చినారని నిరుద్యోగులు విమర్శించారు. ఈ వ్యవహారంపై ఒక పత్రిక (ఆంధ్రపత్రిక కాదు) పుంఖానుపుంఖాలుగా జడ్.పి.పిపై వార్తలు కుమ్మరించింది. అధికారులు కుమ్మక్కై 66 ఎస్.సి, ఎస్.టి పోస్టులు అమ్ముకోవడంలో తమ పాత్ర ఎంతమాత్రం లేదని సాక్ష్యవారాలతో అధికారుల అనీతి రుజువు చేస్తామని కోయిలకుంట్ల ఎమ్మెల్యే శ్రీ కర్రా సుబ్బారెడ్డి అధ్యక్షతన చైర్మన్ మసాల రంగన్న అనీతి చెలరేగి తీసుకుందుకు కమిటీ వేశారు. 66 పోస్టులను ఓపెన్ కాంపిటీషన్ పైలైన అభ్యర్థులకు పోస్టులు భర్తీచేసినట్లుబట్టి మొత్తం రిక్రూట్‌మెంట్‌లోనే పూర్తి గోలుమాలు జరిగిందని సామాన్యుడికైనాతం అర్థమైపోతున్నది.

మున్సిపల్ చైర్మన్లు, జడ్.పి చైర్మన్ ఇంటర్వ్యూకు కేవలం పదిమార్కులుమే వున్నందున మెరిట్‌ను ఎంత మాత్రం ఎవరు నైతిక దెబ్బతీయలేనన్నవారున ఎంతమాత్రం నమ్ముశక్యంకాదు. ఇంటర్వ్యూలో కావలసిన అభ్యర్థులకు పది మార్కులను తొమ్మిదిన్నరవరకు చేస్తూ పలుకుబడి చేసినారికి ఒకటి నున్న చేసిన సంఘటనలున్నాయి. ఇందుకు ఉదాహరణ నంద్యాల మున్సిపాలిటీలో ఎం.ఎ, బి.ఇడి, ఎం.ఇడి అర్హతలు కలిగి ప్రైవేట్ బి.ఇడి కళాశాలలో ఐదు సంవత్సరాలు లెక్చరర్‌గా పనిచేసినా బోధనానుభవం కలిగిన లెక్చరర్ శ్రీ ఎం.రఘునాథ రెడ్డి అనే అభ్యర్థికి కేవలం ఒక్క మార్కు చేసినారు. ఆయన దగ్గర బి.ఇడి చేసిన ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులు కాకుండానే అరుగురు ఉపాధ్యాయులు ఓపెన్ కాంపిటీషన్‌లో పోస్టులు సంపాదించారు. నంద్యాల విశ్వవాణి బి.ఇడి కళాశాలలో పనిచేస్తున్న శ్రీ రఘునాథ రెడ్డి శిష్యులు అమ్మకాల ద్వారా పోస్టులు పొందినది ఆయన పొందలేకపోయారు. ఏమాపరమితి దాటిపోయింది. 90 మార్కుల రాతపరీక్షలో 48 మార్కులు దాటా ఇంటర్వ్యూలో ఒక్క మార్కు చేశారు. మెరిట్‌లిస్టు 54 మార్కులకు పరిమితమైపోయింది. యాభైశాతంకు పైగా రాతపరీక్షలో మార్కులు తెచ్చుకున్న ఈ అభ్యర్థి ఇంటర్వ్యూలో ప్రశ్నలన్నింటికి జవాబులిచ్చినా ఒక్కమార్కు చేసి ఇంటర్వ్యూ నిర్వాహకులు పుణ్యం కట్టుకున్నారు. ఈ మాసం నంద్యాల్లో మున్సిపాలిటీ నియామకాల్లోని సంఘటన ఇది.

నంద్యాల మున్సిపల్ చైర్మన్ ఇండ్ల వ్యాపార కేంద్రంగా మారిపోవటంతోనే ఈ తతంగం సాగినందున విచారణ జరిపించాలని ప్రతిపక్షానికి కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్హతలను, తెలివితేటలను, ప్రజ్ఞాపాటవాలను దృష్టిలో వుంచుకొని యోచిస్తే లెక్చరర్ శ్రీ రఘునాథరెడ్డి ఇంటర్వ్యూ చేసే అర్హతగాని, ఆయన మేదస్సు గుర్తించే శక్తిగాని ఇంటర్వ్యూ అభ్యర్థులకులేదని దుయ్యబట్టకతప్పదు.

గత నవంబర్ మాసంలో జరిగిన 73 టీచర్‌పోస్టులు నలభై వేల రూపాయల కొకటి అమ్మినారని కర్నూలు మున్సిపల్ చైర్మన్ అనీతిపై ధ్వజమెత్తుతూ సాక్షాత్తూ కాంగ్రెస్‌పార్టీకి చెందిన శ్రీ విరల్ ఎదురుదెబ్బ అమరణదీక్ష చేపట్టి రోజులు అమరణదీక్ష చేశారు. రాతపరీక్ష అయిపోయిన వెంటనే అభ్యర్థుల ఛాయిస్లను కౌన్సిలర్లు వెళ్ళి చేరాలు అడినట్లు విమర్శలు వచ్చాయి. కొంత మంది కౌన్సిలర్లను రెండు పోస్టులు, ఇతరులు కౌన్సిలర్లకొక్కరికి ఒక్క పోస్టు కేటాయించడంతో తాము అమ్ముకున్నామని కొందరు బహిరంగంగా ప్రచారిస్తున్నారు. తమ అభ్యర్థికి ఒక్కొక్కరికి కూడా ఇవ్వకపోవడంతోనే ఈ నిరాహారదీక్షను పూనుకున్నారు. శ్రీ విరల్ యిదాన్ని ఒప్పుకున్నారు. అనీతిలో అక్రమచేరాలోలు. ఇది కౌన్సిలందరికి తెలిసిన సత్యమే. ఒక్క సి.పి.ఎం కౌన్సిలర్ శ్రీ పుల్లారెడ్డి మాత్రం రెండు పోస్టులు ఇస్తారుని నిజాయితీగా తిరస్కరించారు. కర్నూలు మున్సిపాలిటీలో ప్రతిపక్షానికి టి.డి.పి కూడా ఈ అనీతితో ఐక్యమైపోయింది.

కర్నూలు జిల్లా ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా పాలనయంత్రాంగం సిగ్గులో తలవంచుకోవలసిన దుస్థితి ఏర్పడింది. కర్నూలు జిల్లాలోని జిల్లా శాఖలైన టి.డి.పి, బి.జె.పి, సి.పి.ఎంలు పార్టీలు ఈ అనీతిని నమ్ముతిన్నూ మౌనంగా వుండటంలో అర్థమేమిటో?

'అనంత' మహిళామండలిసభ్యులు

అనంతపురం, జనవరి 25: (నవవార్త)

అనంతపురం పట్టణంలో ఇటీవల మహిళామండలి సభ్యుల ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరిచ్చుద్రి సంస్థ అధ్యక్షులు శ్రీ బి.లింగమయ్య, కార్యదర్శి శ్రీ బి. రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శి శ్రీ వి. కమ్మన్న పాల్గొన్నారు.

ఇదే సమావేశంలో మహిళామండలి కార్యవర్గ సభ్యులుగా, గౌరవ అధ్యక్షులు శ్రీమతి అచ్చమ్మ, అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీదేవి, ఉపాధ్యక్షురాలు శ్రీమతి నాగలక్ష్మి, కార్యదర్శి బి. లింగమ్మ, సహకార్యదర్శి శ్రీమతి లక్ష్మీదేవి, కోశాధికారి శ్రీమతి మంజులవాణి ఎన్నికయ్యారు.

కళాశాలలో అక్రమాలు

రామగుండం, జనవరి 25:

గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోని హైస్కూలు విభాగంలో కొందరు ఉపాధ్యాయులు అనీతికి పాల్పడుతూ విద్యార్థులను వేధిస్తున్నారనే ఫిర్యాదులో ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎల్.రాజయ్య, ప్రిన్సిపాల్ శ్రీ రాంమోహన్ లు మాత్రమే బాధ్యులని, ఇతర ఉపాధ్యాయులకు ఇందులో ఎలాంటి బాధ్యతలేదని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కౌన్సిలర్ శ్రీ ఎ.మోహనశర్మ తెలియచేశారు.

పి.సి.సి.నేతనిర్ణయాలుఅభినందనీయం

(అలేరు, జనవరి 25: (నవవార్త)

ఎ.ఐ.సి.సి. అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇద్దరు మొదటిసారిగా తాము ఎన్నికైనవారికి మంత్రి పదవులు లేవని, అలాగే పార్టీని మార్చి తిరిగి కాంగ్రెసులో చేరిన వారికి మంత్రిపదవులు ఇవ్వబోవని మంచి నిర్ణయాలు తీసుకున్నారని, దాని ఫలితంగా ఇది వరకు లేని ఉత్సాహం కార్యకర్తలు, మాజీ యం.యల్.ఎలు,మాజీ యం.యల్.సి. లో వచ్చిందని కర్నూలుజిల్లా యువజన నూతన మాజీ శాసనసభ్యులు శ్రీ కె. ఆర్. పోనుగుంటరెడ్డి అన్నారు. శ్రీ శ్రీనివాసులురెడ్డి, శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి, శ్రీ ముద్రగడపద్మనాభం తదితరులు 7 సంవత్సరాలు తె.దే. లో ఉండి పార్టీని మార్చి మంత్రి పదవులను ఆశించడం తగదని, ఇది కాంగ్రెసు పార్టీని వెక్కిరించి తిస్తూందని ఆయన అన్నారు.

1946 నుంచి తాను కాంగ్రెసులో ఉంటున్నానని, ఈ రోజు వరకు ఏ పదవిని నేను అడుగలేదని '49 లో జడ్.పి.పి.కి, 54 లో సంఘాయతి సమితి పోటీ చేసి గెలిచానని, 1978 లో రెడ్డి కాంగ్రెసు టిక్కెట్టు నిరాకరించి కాంగ్రెసు (ఐ) అభ్యర్థిగా పోటీ చేసి 12 వేల మెజారిటీతో గెలిచానని ఆయన అన్నారు. 1983 ఉప ఎన్నికలలో ఇతరుల ద్రోహం వలన ఓడిపోయినట్లు ఆయన చెప్పారు.

జిల్లా అధ్యక్షులకు కర్నూలు [illegible] శ్రీ ముద్దయ్యను ఎంపికచేయడం పార్టీ [illegible], డి.సి.సి, పి.సి.సి. లో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి సముచిత స్థానం కల్పించాలని, పార్టీలో పార్టీగా లేని తీసుకోవాలని శ్రీ మాసుం [illegible] అన్నారు.

పార్టీలో సమస్యలను పరిష్కరించి, జడ్.పి. చైర్మన్ శ్రీ మసాల రంగన్న కర్నూలు మున్సిపల్ చైర్మన్ శ్రీ సుధాకరబాబు ఇద్దరూ రాజీనామా చేయాలని, వారి నిరుద్యోగిని ఎంత [illegible] పార్టీ నుంచి బహిష్కరిస్తే, పార్టీకు లని ఆయన అన్నారు.

స్పిన్నింగ్ మిల్లు కార్మికులకు న్యాయమైనబోనస్

ఎమ్మిగనూరు, జనవరి 25:

గత సంవత్సరం మిల్లుకు లాభాలు లేకపోయినప్పటికీ ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్లులో పనిచేసే కార్మికులకు బోనస్ 10.75శాతం ఇవ్వడం జరిగింది, ఈ సంవత్సరం మిల్లులో 34లక్షల 59వేల రూపాయలు లాభం ఉన్నందుకు గుర్తింపు యూనియన్ 20శాతం బోనసు, 8శాతం ఎక్స్‌గ్రేషియా బోనసు కార్మికులకు ఇవ్వాలని ఐ.ఎన్.టి.యు.సి. కార్యదర్శి శ్రీ ఎం.డి.హనీఫ్ డిమాండ్ చేశారు.

చిన్నరాంపల్లి క్రికెట్ క్రీడోత్సవాలలో షీల్డు గెలుచుకున్న ఫ్రెండ్స్ క్రికెట్‌క్లబ్ ఆలేరు.

ఫ్రెండ్స్‌క్లబ్ విజయం

ఆలేరు, జనవరి 25: ఈ నెల 10 నుండి 13 వరకు క్రికెట్ క్రీడోత్సవాలు నేతాజీ యూత్ చిన్నరాంపల్లి వారిచే నిర్వహించారు. ఇందులో వరంగల్ నల్గొండ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్స్‌లో ఫ్రెండ్స్ క్రికెట్‌క్లబ్ ఆలేరు వారు బచ్చన్నపేట జట్టుపై విజయం సాధించి ట్రోఫి గెల్చుకున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ జట్టు 146 పరుగులు చేయగా, బచ్చన్నపేట జట్టు 120 పరుగులకు అంతా అవుటయ్యారు. ఫ్రెండ్స్ జట్టులో కెప్టెన్ పి. నాగయ్య 56 పరుగులలో 10 ఫోర్లు 1 సిక్సర్‌కొట్టి, మూడు వికెట్లు తీసుకొని జట్టు విజయానికి కారకుడైనాడు.

ఏడుగ్రామాల మంచినీటికి కోటిఇరవై లక్షల ఖర్చు

నందికొట్కూరు, జనవరి 25:

కర్నూలు-కడప కాలువ నుండి 7గ్రామాలకు మంచినీరు అందించేందుకు కోటి 20 లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నట్లుగా నందికొట్కూరు మేజర్ పంచాయతి సర్పంచ్ శ్రీ లక్ష్మీనారాయణ శెట్టి తెలిపారు. మల్యాలవద్దగల ట్యాంకులోతు పెంచి దానికి సిమెంట్ కాంక్రీట్ వేస్తే అధికనీటిని నిలువచేసేందుకు వీలు కలుగుతుందని ఆయన తెలిపారు. దాని వలన మల్యాల, మద్దిమాను, అల్లూరు, బ్రాహ్మణకొట్కూరు, నందికొట్కూరు, శాతనకోట, కోళ్ళబావురం మొదలైన గ్రామాలకు నీటిని సరఫరా చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ పథకానికి సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత అధికారులకు పంపినట్లుగా ఆయన తెలిపారు.

దినఫలం

శనివారం

. 26-1-1991

గంటల పంచాంగము

శ్రీ ప్రమోద నామ సం. మాఘ మాసం, శు. ఏకాదశి : శనివారం

1991వ సంవత్సరము జనవరి 26, శనివారం, శని: శు. ఏకాదశి: రా. 11-48, రోహిణి: రా. 9-48, వర్జ్యం: ప. 2-28 మొదలు 3-56 వరకు. వర్జ్యం: రా. 2-53 మొదలు 4-20 వరకు.

1991వ సంవత్సరము జనవరి 27, ఆదివారం, ఆది: శు. ద్వాదశి. రా. 8-48, మృగ: సా. 7-32, వర్జ్యం: రా. 3-06 మొదలు 4-32 వరకు.

మేషం : రాజకీయంగా మేలైన అనుకూలత చేకూరగలదు. విద్యావేత్తల సహాయమున్నది. కళారంగాన ప్రసిద్ధి, సుఖ శాంతులు, ఆదాయం.

వృషభం : సాధు సజ్జన సాంగత్యమున్నది. అతిథి అభ్యాగతులను ఆదరించవలసిన కాలం. రాజకీయంగా మేలున్నది. కొందరకు వాహన సౌకర్యము అస్కారం. ఆప్తుల సహాయమున్నది, గ్రహించండి.

మిథునం : ధనలోపం లేదు. కార్యరంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది. రాజకీయంగా అనుకూలత చెప్పదగిన సమయం. వృత్తియందు పెంపు చెప్పవచ్చు.

కర్కాటకం : ధనలోపం లేదు. క్రమంగా సుఖము అనుకూలించనున్నాయి. విద్యా వ్యాపారమందు మేలున్నది. జాయింటు వ్యాపారానుకూలత చెప్పవచ్చు, గ్రహించాలి.

సింహం : ఉత్తమ ఫలదాయక దినం. వృత్తియందు పెంపు చేకూరగలదు. చుట్టుప్రక్కలవారితో సామరస్యంగా సంచరించుట మేలు. గ్రహించాలి.

కన్య : ప్రజారంగాన వృద్ధి. మీ సహాయం కోరిన మిత్రులుంటారు. అభివృద్ధి కార్యక్రమం సానుకూలం కాగలదు. అభిమానులున్నారు.

తుల : ప్రసిద్ధుల సహాయమున్నది. మాటకు అధిక గౌరవం. విశిష్ట వస్తు సేకరణకు అస్కారం. రాజకీయంగా మేలున్నది. సాహితీ రంగాన అనుకూలించు దినం.

వృశ్చికం : వ్యవహారరీత్యా మేలున్నది. ఉద్యోగమందు పెంపు చేకూరనున్నది. అయినవారి సంబంధం నిశ్చయం. సభా మర్యాద యున్నది. సుఖశాంతులున్నాయి.

ధనుస్సు : ఆదాయమున్నది. మాటకు అధిక గౌరవం. బంధుమిత్ర సహాయం. నల్లని వస్తు విక్రయంకు అనుకూలత యున్నది.

మకరం : గ్రహించండి. మేలైన దినమే. మర్యాద మన్నన గల దినం. కళా సాహితీరంగాన అనుకూలత యున్నది. సుఖశాంతులున్నాయి. శుభప్రదాయక దినమే.

కుంభం : ఆలోచన స్వరూపం, అంతా అనుకూలించుట గమనింపదగిన అంశం. కృషి లోపం లేకుంటే అన్ని రంగాలలో మీకు మేలు చేకూరనున్నది. సభా మర్యాదయున్నది. ఉత్తమ మిత్రులున్నారు.

మీనం : ఆదాయ లోపం లేదు. ఎక్కువకుంటు లాభం. కళారంగాన అభివృద్ధి, నూతన కార్యావకాశ. ఉత్తమ మిత్రులున్నారు. గ్రహించండి.

-విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

UPSC

Advt. No. 2

Applications on prescribed form are invited by the 14th February, 1991 (21st February, 1991 for applicants from abroad and to those posting applications from Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North Eastern region, Ladakh division of J&K State, Sikkim, Pangi sub division of Chamba, Lahaul & Spiti districts of Himachal Pradesh). Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post.

AGRICULTURE MINISTRY

1. One Chief Instructor (Seamanship & Navigation), Central Instt of Fisheries, Nautical & Engg Trg, Deptt of Agri & Coop. Rs. 3000-4500 (T.E. Rs. 4290). 45 yrs on **28-3-1991**. EQ : (i) Certificate of Competency as Mate (Foreign going). (ii) About two yrs exp of imparting instructions in Seamanship & Navigation. NOTE : Closing date for receipt of applications for this item is 28-3-1991.

2. One Agronomist, National Bio Fertiliser Dev Centre, Deptt of Agri & Coop. Rs. 3000-4500 (T.E. Rs. 4290). 40 yrs. EQ : (i) M.Sc. in Soil Sc/Agril Chemistry/Microbiology/ Chemistry/ Agronomy/ Agril extension or eqv. (ii) 5 yrs exp in designing, laying out of field experiments and interpretation of data in the field of fertiliser use/bio fertilisers/organic recycling.

COMMERCE MINISTRY

3. One Asstt Dir (Mechanical), National Test House, Deptt of Supply. *(Resvd for ST).* Rs. 2200-4000 (T.E. Rs. 3146). 40 yrs. EQ : (i) Deg in Mechanical Eng or Metallurgy or eqv. (ii) 3 yrs practical exp in Mechanical Testing of Engg materials of diverse types and acquaintance with modern method of Engg measurements.

DEFENCE MINISTRY

4. One Sr Scientific Offcr, Gr I (Explosives), Dte General Quality Assurance, Deptt of Def Prod. *(Resvd for ST).* Rs. 3000-4500 (T.E. Rs. 4290). 40 yrs. EQ : (i) Atleast 2nd Cl Master's deg in Science viz Chemistry or eqv. (ii) 4 yrs practical exp in prod/dev/quality assurance in the field of explosives.

HOME MINISTRY

5. Three Asstt Dirs, Gr III, Deptt of Official Language. Rs. 2000-3500 (T.E. Rs. 2860). 35 yrs. EQ : (i) Master's deg or eqv in Hindi with English as a subject at the deg level. OR Master's deg or eqv in English with Hindi as a subject at the deg level. OR Master's deg or eqv in any subject with Hindi and English as subjects at the deg level. OR Master's deg or eqv in any subject with Hindi medium & English as a subject at the deg level. OR Master's deg or eqv in any subject with English medium & Hindi as a subject at the deg level. (ii) 5 yrs exp of terminological work in Hindi and/or translation work from English to Hindi or vice versa preferably of technical or scientific literature. OR Five yrs exp of teaching, res, writing or journalism in Hindi.

HEALTH & F.W. MINISTRY

6. One Prof of Radio-Diagnosis, Deptt of Health. Rs. 4500-5700 plus NPA @ Rs. 950/- p.m. (T.E. Rs. 7175). 50 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post Grad deg qual in the speciality i.e. MD (Radio-Diagnosis), DMRD or eqv Dip of two yrs duration. (iii) 12 yrs standing in the profession out of which atleast 4 yrs exp shd be in speciality of Radio-Diagnosis as Associate Prof in a Medical College/Teaching Instn after the requisite Post Grad deg quals. (iv) Extensive practical and admin exp. NOTE : The persons who have done their MD in Radiology or Dip in Radiology before 1985 will also be eligible to apply for the posts of Radio-Diagnosis and Radio-Therapy.

7. One Dir, Food Res & Standardisation Lab, D.G.H.S. *(Resvd for SC)* Rs. 4500-5700 (T.E. Rs. 6005). 55 yrs. EQ : (i) Master's deg in Chemistry/Bio Chemistry/Chemistry of Foods & Drugs & Water/Food Technology/ Microbiology/Food & Drugs or eqv. (ii) 15 yrs exp in Food Processing/ Food Analysis/Food Standards or related areas out of which atleast 10 yrs shd be in a lab or Res Orgn in the analysis of Food & Knowledge of Food Standards and of problems connected with Food Adulteration. Out of 15 yrs exp as above, atleast 5 yrs exp shd be in a supervisory capacity. (iii) 8 yrs exp of conducting/guiding res on Food Composition (evidence to be furnished). ANY OTHER CONDITIONS : Private practice of any kind whatsoever is prohibited.

8. One Public Health Specialist, Deptt of Health. Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5355). 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post Grad deg/dip quals in the speciality i.e. MD (SPM), MD (Comm.Med.), Dr. PH or any other eqv deg recog by MCI, DPH/DIH/MPH/DTM/DTM&H. (iii) 3/5 yrs exp in the field of Public Health in the case of post grad deg/dip holders respectively.

INDUSTRY MINISTRY

9. Two Asstt Industrial Designers (i) Furniture & Wood Work including Metal Furniture, (ii) Leather Items, S.I.D.O. *(1 post resvd for SC).* Rs. 3000-4500 (T.E. Rs. 4290). 45 yrs. EQ : (i) Deg or eqv dip in Industrial Design or in Art (Industrial Design/ Sculpture) of a recog Univ/Instn or eqv. (ii) 5 yrs exp in Industrial Designing with particular reference to the application of artistic and aesthetic values to the designing of industrial products in Central/State Govt Deptts/Orgns or in a well established firm.

10. Fourteen Asstt Dirs, Gr I (Mechanical), S.I.D.O. *(2 posts resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 3146). 35 yrs. EQ : Deg in Mechanical Engg from a recog Univ/Instn or eqv.

LABOUR MINISTRY

11. Eleven Trg Offcrs (Business Services-5; Secretarial Practice-1; Electronics-2; Principles of Teaching-1; Dress Making-2) under Women's Occupational Trg, DGE&T. *(1 post each resvd for SC & ST).* Rs. 2000-3500 (T.E. Rs. 2860). 30 yrs. EQ : TRG OFFCRs,BUSINESS SERVICES-5 *(1 post resvd for SC)* : (i) Post Grad deg in Business Admn/Management. (ii) 2 yrs exp in Industry/teaching subsequent to acquiring the prescribed qual. TRG OFFCRs-SECRETARIAL PRACTICE-1: (i) Dip in Secretarial Practice (Eng) of a recog Board of Technical Education or eqv. (ii) 4 yrs exp in Industry/teaching subsequent to acquiring the prescribed qual. TRG OFFCRs-ELECTRONICS-2 *(1 post resvd for ST)* : (i) Deg in Electronics Engg/Technology or eqv. (ii) 2 yrs exp in Industry/teaching subsequent to acquiring the prescribed qual. TRG OFFCRs—PRINCIPLES OF TEACHING-1 : (i) Deg in Engg/Technology or eqv. OR Dip in any branch of Engg/Technology of a recog Board of Technical Education or eqv in field/disciplines where deg quals are not awarded. OR Post Grad deg or Post Grad dip (where post grad deg is not awarded) in Commerce or Psychology (Educational/Industrial/Vocational Guidance) or Computer Sc or Business Admn/ Management or Commercial Art or Home Sc. (ii) (a) 2 yrs exp in Industry/teaching in case of Engg/Technology deg holders and post grad deg holders subsequent to acquiring the prescribed qual. (b) 3 yrs exp in Industry/teaching in case of post grad dip holders subsequent to acquiring the prescribed qual. (c) 4 yrs exp in Industry/teaching in case of dip holder in Engg/ Technology subsequent to acquiring the prescribed quals. TRG OFFCRs-DRESS MAKING-2 : (i) Dip in Dress Making of a recog Board of Technical Education or eqv. (ii) 4 yrs exp in Industry/teaching subsequent to acquiring the prescribed qual.

PERSONNEL, PUBLIC GRIEVANCES & PENSION MINISTRY

12. Two Sr Public Prosecutors, C.B.I. Rs. 2200-4000 (T.E. Rs. 3146) 45 yrs. EQ : (i) Deg in Law or eqv. (ii) 8 yrs exp at the Bar in conducting Criminal Cases.

13. One Sr Scientific Offcr, Gr II (Documents), Central Forensic Sc Lab, C.B.I. Rs. 2200-4000 (T.E. Rs. 3146). 35 yrs. EQ : (i) M.Sc. in Chemistry or Physics or eqv. (ii) 3 yrs exp in Lab in identification of handwriting/typewriter prints/obliteration & analysis of inks.

URBAN DEV MINISTRY

14. One Asstt Dir (Horticulture), Dte General of Works (C.P.W.D.) *(Resvd for ST).* Rs. 2000-3500 (T.E. Rs. 2860). 35 yrs. EQ : (i) M.Sc. deg in Agri. with specialisation in Horticulture or M.Sc. deg in Horticulture (incl Floriculture, Olericulture etc) or M.Sc. deg in Botany with Horticulture as a subject or eqv. OR B.Sc. (Agri) or B.Sc. (Botany) or B.Sc. (Horticulture) with Post Grad dip in Landscape Architecture/Horticulture or eqv. (ii) 3 yrs exp in Horticulture incl Ornamental Gardening, ranging over various fields of Horticulture.

DELHI ADMN

15. One Asstt Prof in Mechanical Engg, Delhi College of Engg. *(Resvd for SC).* Rs. 3700-5700 (T.E. Rs. 5205). 50 ys. EQ : 1st Cl Master's deg/Doctorate deg in Mechanical Engg with minimum of 5 yrs exp in teaching/res in Instn of Univ standard. Specialised knowledge in the field of Thermal Engg/Mechanics/Design group with outstanding teaching/res exp and Doctorate deg or published work of equal standard would be preferred.

16. One Lecturer (Mathematics), Dte of Technical Education. Rs. 2200-4000 (T.E. Rs. 3146). 40 yrs. EQ : (i) Atleast 2nd Cl Master's deg in Mathematics or eqv. (ii) 3 yrs teaching exp in an educational Instn of atleast Hr Sec level.

17. Two Lady Lecturers (Electronics), Dte of Technical Education. *(1 post resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 3146). 35 yrs. EQ : (i) Deg in Telecommunication Engg or eqv. (ii) One yr's professional and/or teaching exp in Electronics.

18. One Emergency Relief Offcr, Dte General of Home Guards & Civil Defence. Rs. 2375-3500 (T.E. Rs. 3396). 45 yrs. EQ : (i) 2nd Cl deg or eqv. (ii) Shd have qualified at the Emergency Relief Offcrs course from the National Civil Defence College or eqv plus about three yrs exp as an Emergency Relief Offcr or Inspector in Emergency Relief OR About 4 yrs service in the Defence Service as a Commissioned Offcr.

CHANDIGARH ADMN

19. Two Profs in Electrical Engg, Punjab Engg College. *(1 post resvd for ST).* Rs. 4500-7300 (T.E. Rs. 6005). Preferably below 50 yrs. EQ : (i) Ph.D. deg (Preceded by atleast 2nd Cl Master's deg and 2nd Cl Bachelor's deg) in Electrical Engg or Technology or eqv. (ii) 10 yrs exp of teaching and/or res and dev in Electrical Engg. (iii) Exp of guiding res at doctoral level. NOTE : Specialisation in Electrical Power systems is required for one post.

20. One Prof in Electrical Engg, Punjab Engg College. Rs. 4500-7300 (T.E. Rs. 6005). Preferably below 50 yrs. EQ : (i) Ph.D. deg (Preceded by atleast 2nd Cl Master's deg & 2nd Cl Bachelor's deg) in the Electrical Engg or Technology or eqv. (ii) 10 yrs exp of teaching and/or res and dev in the relevant field. (iii) Exp of guiding res at doctoral level.

21. One Prof in Metallurgical Engg Deptt, Punjab Engg College. Rs. 4500-7300 (T.E. Rs. 6005). Preferably below 50 yrs. EQ : (i) Ph.D. deg (Preceded by atleast 2nd Cl Master's deg & 2nd Cl Bachelor's deg) in the Metallurgical Engg or Technology or eqv. (ii) 10 yrs exp of teaching and/or res & dev in the Metallurgical Engg. (iii) Exp of guiding res at doctoral level.

22. Four (2 Permanent + 2 Temporary) Profs in Civil Engg, Punjab Engg College. *(1 (Permanent) post resvd for ST).* Rs. 4500-7300 (T.E. Rs. 6005). Preferably below 50 yrs. EQ : (i) Ph.D. deg (Preceded by atleast 2nd Cl Master's deg & 2nd Cl Bachelor's deg) in Civil Engg or Technology or eqv. (ii) 10 yrs exp of teaching and/or res and dev in Civil Engg. (iii) Exp of guiding res at doctoral level. NOTE : (I) Specialisation in Structural Engg-one post-resvd for ST. (II) Specialisation in Irrigation and Hydraulics Engg-1 post. (III) Specialisation in Environmental Engg-1 post. (IV) General Civil Engg-1 post.

23. Three Profs in Mechanical Engg in Punjab Engg College. Rs. 4500-7300 (T.E. Rs. 6005). Preferably below 50 yrs. EQ : (i) Ph.D. deg (Preceded by atleast 2nd Cl Master's deg & 2nd Cl Bachelor's deg) in Mechanical Engg or Technology or eqv. (ii) 10 yrs exp of teaching and/or res and dev in Mechanical Engg. (iii) Exp of guiding res at doctoral level. NOTE : Specialisation in Rotodynamic Machines is required for one post.

24. Three Profs in Applied Sciences in the Punjab Engg College. *(1 post resvd for ST).* Rs. 4500-7300 (T.E. Rs. 6005). Preferably below 50 yrs. EQ : (i) Ph.D. deg (Preceded by atleast 2nd Cl Master's deg & 2nd Cl Bachelor's deg) in Applied Mathematics/ Applied Physics/ Applied Chemistry or eqv. (ii) 10 yrs exp of teaching and/or res & dev in Applied Mathematics/ Applied Physics/Applied Chemistry. (iii) Exp of guiding res at doctoral level.

25. One Prof in Computer Science & Engg, Punjab Engg College. Rs. 4500-7300 (T.E. Rs. 6005). Preferably below 50 yrs. EQ : (i) Ph.D. (Preceded by atleast 2nd Cl Master's deg & 2nd Cl Bachelor's deg) in Computer Science & Engg or Technology or eqv. (ii) 10 yrs exp of teaching and/or res & dev in Computer Science & Engg. (iii) Exp of guiding res at doctoral level.

26. One Asstt Prof in Aeronautical Engg, Punjab Engg College. Rs. 3700-5700 (T.E. Rs.

నవలానయాగరా

చెల్లాసుబ్రహ్మణ్యం

ఇచ్చిన అరుణారుణ అప్సరరూపం

యుగసంధి సృష్టించిన విభాతసంధ్యలో తెరుచుకున్న ఓ నిటలాక్షం!!!

లైవ్ సీరియల్

(33)

(గత సంచిక తరువాయి)

ఏదో చెప్పబోతున్న అతన్ని పక్కకు తీసికెళ్లాడు సర్కిల్- పది నిమిషాలు మాట్లాడుకున్న తర్వాత-ఇద్దరు బెడ్‌దగ్గర కొచ్చారు-

"అయితే తీసుకెళ్ళొచ్చుంటారా?" అడిగాడు సర్కిల్ అదుర్దాగా-

"తీసుకెళ్లొచ్చు నో ప్రాబ్లెం" నవ్వుతూ అన్నాడు డాక్టర్.

అక్కడున్న హెడ్‌నర్స్ డాక్టర్‌ని చూసింది-

అతని నవ్వులో అంతర్యం ఆమె కర్థమై బాధగా నవ్వుకుంది.

కనీసం ఓ వారం రోజులైనా అతనికి విశ్రాంతి కావాలి-ఈ స్టేట్‌లో అతను మానసికంగా టెన్షన్ ఫీలయినా-ఎక్కువ ఆలోచించినా-మతిస్థిమితం తప్పే ప్రమాదముంది-

ఇంకా మూడేళ్లలో రిటైర్ కాబోతున్న ఆ హెడ్ నర్స్ తన అనుభవంలో ఇలాంటి సన్నివేశాల్ని ఎన్నో ఎదుర్కొంది-

డాక్టర్‌కీ-సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కీ మధ్య పది నిమిషాల్లో ఏ ఒప్పందం జరిగిందో కూడా ఆమె ఊహించింది.

"థాంక్యూ డాక్టర్" హడావిడిగా అని-

ఆ రూం బయటనున్న టెలిఫోన్ దగ్గరకెళ్లి నెంబర్ డయల్ చేసి అన్నాడు.

"యస్సార్-నేనే-వరుణ్‌కి స్పృహొచ్చింది-అతన్ని తీసుకెళ్లొచ్చని డాక్టర్ చెప్పాడు-యస్ సర్-చాలా జాగ్రత్తగా చూస్తున్నాం-ఆరుగురు కానిస్టేబుల్స్ అతని బెడ్ చుట్టూ కాపలా కాస్తున్నారు-అంతేకాక హాస్పటల్ ఆవరణలో మరో ఆరుగురు కానిస్టేబుల్స్నారు-యస్ సర్-అలాగే సర్ ఇప్పుడే...తీసుకొస్తాసర్-అలాగే సర్...."

"ఎలా ఉంది బాబూ" హెడ్ నర్స్ అడిగింది.

బాధగా నవ్వాడు వరుణ్.

"అలాగే ఉంటుంది-వారం రోజులుగా స్పృహలోలేవు-ఇప్పుడే స్పృహ వచ్చిన నిన్నుఎక్కడికో తీసుకెళ్లబోతున్నారిప్పుడు-మేగాడ్ బ్లెస్ యు మై బోయ్."

హృదయం మీద క్రాస్‌మార్క్ వేసుకుని ఉన్న ఆమె బాధగా అంది-

వారం రోజులు స్పృహలో లేవు!!

ఉలిక్కిపడ్డాడు వరుణ్-

అంతే-అంతకుమించి ఆ విషయం గూర్చి ఒక్క క్షణం కూడా ఆలోచించే శక్తి అతని మెదడు కోల్పోయింది-

మెదడులో నరాలు చిట్లిపోతున్న ఫీలింగ్-

"వెల్డాం పద-రేయ్ ఇతన్ని జాగ్రత్తగా తీసుకురండి" అరిచాడు సి.ఐ. ఇద్దరు కానిస్టేబుల్స్ వినురుగా అతని చేయి పట్టుకుని లేపబోతుండగా "స్టాపిట్" ఆవేశంగా అరిచింది హెడ్‌నర్స్-

చప్పున వదిలేశారు కానిస్టేబుల్స్-

"అతన్ని తీసుకెళ్లే వర్తతి అదికాదు-" అంటూ స్ట్రెచర్‌ను తెప్పించి- వార్డ్‌బోయ్ సహాయంతో అతన్ని నెమ్మదిగా స్ట్రెచర్‌మీద కెక్కించి అతని తలమీదున్న బాండేజ్‌ని సరిచేస్తున్నట్టు అతని మీదకు వంగి అతనికే వినిపించేలా అందామె.

"డోంట్‌వర్రీ మై బోయ్-మే ద బ్లెస్సింగ్స్ ఆఫ్ ద లార్డ్ బి విత్ యూ మై చైల్డ్-గుడ్ బై-"

హాస్పటల్ ఆవరణలో ఆగున్న పోలీస్ వ్యాన్‌లో ఎక్కించారు వరుణ్‌ని-

క్షణాల్లో అది వేగంగా కదిలి రోడ్‌మీద దూసుకుపోసాగింది.

* * *

"యువరానర్"

పబ్లిక్ ప్రాసిక్యూటర్ హోదాలో లేచి నిలబడి గంభీరంగా అన్నాడు.

చక్రపాణి-

కోర్ట్ హాలంతా-విలేఖర్లతో జనంతో కిక్కిరిసిపోయి-కోర్ట్ ఆవరణలో కూడా జనం తండోపతండాలుగా నిల్చున్నారు-పోలీసులకు వారిని అదుపు చేయటం అసాధ్యమవుతోంది-

గత వారం రోజులుగా-

తులసి రేప్-హత్యల కేసును చిలువలు పలవలుగాచేసి రాశాయి పత్రికలు-కేవలం ఆ కేసును హైలైట్‌చేసి కొన్ని పత్రికలు తమ సర్క్యులేషన్ పెంచుకున్నాయి- రాష్ట్రం మొత్తం మీద తులసి కేసు విపరీతమైన సంచలనాన్ని రేపింది-

కోర్టు హాలంతా నిశ్శబ్దమైంది-

గొంతు సవరించుకున్నాడు చక్రపాణి-

"మన దేశంలోనే కాదు-ఏ దేశంలోనైనా అన్నా చెల్లెళ్ల సంబంధం అతి పవిత్రమైందని యూనత్ మానవాళి ముక్తకంఠంతో ఒప్పుకునే సత్యం-ఎంత నెత్తురు తాగే రాక్షసుడైనా చెల్లెలు కోసం ప్రాణాలు అర్పించటానికి సిద్ధపడే విశ్వ మానవ సాంప్రదాయం మానవజాతిది-అయితే-

ఆ సాంప్రదాయాన్ని కాలదన్ని-సర్వమానవాళితోపాటు యూనత్ సృష్టి, సిగ్గుతో తలదించుకునే అతి హేయమైన నీచమైన సంఘటన ఈ యుగంలో జరిగి- ఆ సంఘటనకు మనమంతా సమకాలికులంగా ఉన్నందుకు సిగ్గుపడుతున్నాను మిలార్డ్....

బాధ-ఆవేశంతో గంభీరంగా ఉన్న చక్రపాణి కంఠస్వరం ఆ కోర్ట్‌హాల్లో ప్రతిధ్వనించసాగింది-

అంతా ఉత్కంఠతతో వింటున్నారు-

"తన స్వంత చెల్లెలు కాకపోయినా రక్తం పంచుకు పుట్టకపోయినా ఆ అమాయకురాలు అతన్ని స్వంత అన్నయ్యలాగే భావించి-ఆత్మీయతను పంచిపెట్టి అనురాగంతో ఆదరించింది-మమత మమకారాలకు ప్రతిరూపంగా అతనితో ప్రవర్తిస్తే- అతను-ఆమెతో ఆత్మీయంగా ఉన్నట్టే నటిస్తూ-అవకాశం కోసం చూసి-చివరకు- సరిగ్గా వారంరోజుల క్రితం-ఆ అమాయకురాల్ని శ్మశానంలో అతి దారుణంగా- రాక్షసంగా బలాత్కరించినప్పుడు-ఆ ఆడకూతురు-మానవత్వం మంటగలిసిన ఆ క్షణాలు. తన జీవితంలో ఏర్పడినాయన్న సత్యాన్ని గ్రహించి-అవమానాన్ని భరించలేక- మత చీరతోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోవటానికి ఆమెను ప్రోత్సహించిన-ఆ నేరస్థుడు-"

క్షణమాగి అన్నాడు చక్రపాణి-

"వరుణ్‌ను కోర్టులో ప్రవేశ పెట్టవలసిందిగా కోరుతున్నాను."

మరుక్షణం కోర్టంతా హా హా కారాలు చెలరేగాయి-

వరుణ్‌ను చూడాలన్న తాపత్రయంతో తొక్కిసలాట ప్రారంభమైంది.

'ఆర్డర్ ఆర్డర్' జడ్జి మందలించాడు-

జడ్జి అనుమతితో-

ఇద్దరు కానిస్టేబుల్స్ హహోయంతో-నెమ్మదిగా వడుకుకుంటూ వచ్చి బోనులో నిల్చున్నాడు వరుణ్-

గ్యాలరీలో రెండవ వరుసలో కూర్చున్న సింధూరి కళ్ళలో నన్నని నీటి తెర!

"యువరానర్-నేరస్థుడు సామాన్యుడుకాడు-న్యాయం చట్టం క్షుణ్ణంగా తెలిసిన న్యాయవాది-అలాంటి మేధావులే-ఇలాంటి దారుణాలు...."

"మిస్టర్ చక్రపాణి-ఎనీవిట్నెస్?" అతని మాటల్ని కట్‌చేస్తూ అన్నాడు జడ్జి.

వరుణ్ నిస్తేజంగా చూస్తున్నాడు-



ఏం జరుగుతోందో అతనికి అర్థం కావటం లేదు-అసలేం జరిగిందో అంతకన్నా గుర్తురావటం లేదు-

మనస్సంతా నిశ్చలమైన కొలనులా ఉంది-

ఏ చిన్న ఆలోచనకైనా అతని మనస్సును కల్లోలంచేసి మెదడును చిత్రవధ చేస్తున్నాయి-

"యస్ యువరానర్-మొదటి సాక్షి-ఆరోజు నేరస్థుణ్ణి తులసినీ ఆటోలో తీసుకెళ్ళాడు-ఆ ఆటో డ్రైవర్‌ని మొదట పిలవాలని కోరుతున్నాను"

"అన్నాడు చక్రపాణి.

కొద్ది సేపట్లో-ఆటోడ్రైవర్ వచ్చి బోనులో నిల్చున్నాడు-

"నీ పేరు?" అడిగాడు చక్రపాణి-

"కేశవులు" చెప్పాడతను.

"ఈనెల పదమూడో తారీఖు రాత్రి ఏం జరిగిందో చెప్పగలవా?" అన్నాడు చక్రపాణి.

కేశవులు వినయంగా తలూపి చెప్పసాగాడు-

"ఆరోజు రాత్రి చిక్కడపల్లిలో సవారీదించి-గుల్షన్ కేఫ్‌లో టీ తాగి-ఆటో స్టార్ట్ చేయబోతున్న నాదగ్గరకు-ఓ అమ్మాయి అబ్బాయి వచ్చారు."

"అబ్బాయంటే-అదిగో అతనేనా?" బోన్‌లో నిల్చున్న వరుణ్‌ని చూపిస్తూ అడిగాడు చక్రపాణి.

"అవును-అతనే-" అన్నాడు ఓ క్షణం అతన్ని చూసి-

"వెల్-ఆ తర్వాత ఏం జరిగిందో చెప్పు?" అన్నాడు చక్రపాణి.

"పంజాగుట్ట వెళ్ళాలి అన్నాడతను-నేను కూర్చోమన్నాను-ఇద్దరూ కూర్చున్నారు- దారిలో వెంకటేశ థియేటర్ దగ్గరం ఆటోఆపి-అక్కడున్న కూల్ డ్రింక్ షాప్‌లోకి వెళ్ళారు-నేను సిగరెట్ వెలిగించుకుని చూస్తున్నాను వారిద్దర్ని. ఇద్దరూ చెరో కూల్‌డ్రింక్ తాగి-ఆటోలో కూర్చున్నారు-చాలా సేపటి వరకు వాళ్ళిద్దరూ మాటాడ్లాడుకోలేదు-ఆతర్వాత" ఇతను-"ఏ పదినిముషాల్లో వచ్చేద్దాం కంగారు పడకు" అన్నాడు. ఆటో పంజాగుట్ట సమీపిస్తుండగా-అతను "బంజారాహిల్స్ పోపి" అన్నాడు-

[ఇంకా వుంది]

ఈ సీరియల్‌ను సమర్పిస్తున్నవారు అమృతాంజన్ లిమిటెడ్ Sponsered By AMRUTANJAN LTD

సినిమా

నడుస్తున్న చరిత్ర చిత్రంలో రాజ్‌మోహన్, శాంతిలత, ప్రసన్నకుమార్

నడుస్తున్న చరిత్ర

పుట్టుకతోనే ఎవరూ రౌడీలుగా పుట్టరు. పెరిగిన వాతావరణం, పరిస్థితుల ప్రభావంవల్ల కొందరు రౌడీలుగా అవతరిస్తూ ఉంటారు. కొన్ని అదృశ్య హస్తాలు వారిని పోషిస్తూ, వారి పబ్బం గడుపుకుంటూ ఉంటారు. సమాజానికి పిడుగాతయారయింది ఈ రౌడీయిజం. ఎన్ని హత్యలు చేసిన రౌడీకయినా, చివరికి అదే గతి పడుతుంది. ఇది "నడుస్తున్న చరిత్ర"

ఈ చరిత్రనే ఆధారంగా తీసుకుని పంచావన ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న "నడుస్తున్న చరిత్ర" కంకిపాడు గొడవర్రు రోడ్డులో గల శ్రీ . అడుసుమిల్లి జుల్గావసాదు (కోలవెన్ను సర్పంచ్)గారి రైస్ మిల్లులో చివరి షెడ్యూలు పూర్తి చేసుకుంటోంది. ఈ నెల 23వ అక్కడికి వెళ్లి చూసినవారు మిల్లు ముందు అందంగా విద్యుత్ దీపాలతోరణాలతో అలంకరించిన కళ్యాణ మండపం కనిపించింది. పెళ్లి పనిచేశామేమో అనుకుని దగ్గరకి వెడితే, పెళ్లి పందిరికి బదులు మిల్లులోంచి కనిన పదశాలం వినిపిస్తోంది. తీరా లోనికి వెళ్లిచూస్తే- ముగ్గురు యువకులు మూలుగుతూ రక్తపు మడుగులో పడి ఉన్నారు. బాల్చి, పంచి, పైన కండువా ధరించి ఉన్న ఓ భూస్వామి మార్క్ వ్యక్తి ఓ యువకుని తలపై తన కాలు ఆనిచి, "మాదు చక్రీ మీ ఇద్దరిది అన్నదమ్ముల సంబంధం అనెకంటే గురు శిష్యుల సంబంధం, అమకంటే బాగుంటుంది. అంటాడు. శిష్యుడు అంకయ్యపై ఉండగా పార్థురు పాలాశగం గల్ల పైకెత్తి గొంతులో పోసిన తరువాత అంకయ్యపై విరిచారు. అలాగే నువ్వుకూడా ఆ గంగాతీర్థం తెచ్చి పిడిగొంతులో పోసి నీ రుణం తీర్చుకో" అని కఠినపదజాలంతో దూషించి వినురుగా వెళ్లిపోయాడు. అతడి పక్కనే ఉన్న మరో ముగ్గురు రౌడీలు కూడా అతడిని అనుసరించారు.

చిత్రదర్శకుడు కారుమూరి నూకవలిస్తుండగా నాటి మేటి చిత్రనిర్మాత, నేటి కర్తవ్యం విజయానికి కారుకుడయిన విలన్ పాత్రధారి పుందరీకాక్షయ్య భూస్వామి పాత్రలో చక్కని హావభావాలు ప్రదర్శిస్తూ పై డైలాగులు చెప్పి మెప్పించాడు. ఎం.ఎల్. స్వామి ఆ పనిని చేశాడని తన కెమెరాలోకి ఎక్కించి ఓ.కే. అన్నాడు.

సమాజాన్ని పట్టి పీడిస్తున్న రౌడీయిజాన్ని అంతం చెయ్యడానికి హత్యలు సమాధానం కాదని, దానిమూలం తెలుసుకుని సమూలంగా పెకలించివెయ్యాలని, అప్పుడే సమాజానికి శాంతి చేకూరుతుందని అదే ఈ చిత్ర సందేశమని దర్శకుడు చెప్పారు. కొత్తపాత్రలో కొత్తపంథాలో తయారవుతున్న ఈ "నడుస్తున్న చరిత్ర" కొత్త చరిత్ర సృష్టిస్తుందని శ్రీ పుందరీకాక్షయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు రాజ్‌మోహన్, ప్రసన్నకుమార్, రామోజీ, శాంతిలత, స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి కోకురత్నమాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. పాటలు కైసాని సుబ్బారావు, గురుచరణ్, సంగీతం బోమబాబు, నిర్వహణ రంగబాబు, సమర్పణ అడుసుమిల్లి బ్రదర్స్, నిర్మాతలు ఎ.ఎస్. రామారావు, రామోజీ. వికాస, విజయవాడ సరిసరాల్లో నిర్మితమైన ఈ చిత్రం ఉగాదికి నెంది తెరపైకి వస్తుంది.

-కామవరపు

సెంటినరి కాలనీలో సూపర్‌బజార్ బ్రాంచి

రామగుండం, జనవరి 25:

సింగరేణి సూపర్ బజార్ ఆధ్వర్యంలో సెంటినరికాలనీ (కమూన్‌పూర్) లో బ్రాంచి కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్‌ను సింగరేణి జనరల్ మేనేజరు శ్రీ టి. గోపాలరావు ప్రారంభించారు.

ఈ. కాలనీలో యుంటున్న కార్మికులు తమకు అవసరమైన వస్తువులను కొనుక్కోవడానికి గోదావరిఖని, పెద్దపెల్లి వెళ్ళాల్సివస్తుందని గమనించి ఇక్కడ సూపర్‌బజారును ఏర్పాటు చేసినట్లు శ్రీ గోపాల్‌రావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జి.యం.లు శ్రీ కె.ఆర్.సి.రెడ్డి, శ్రీ డి.పి. గర్గి, సూపర్‌బజార్ డివిజనల్ మేనేజరు శ్రీ మల్లయ్యనంతులుతోపాటు అనేక్త మంది అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

లేబర్ కాంట్రాక్ట్ సహకారసంఘ కార్యవర్గం

నాగర్‌కర్నూలు, జనవరి 25:(న.వా.)

లేబర్ కాంట్రాక్ట్ సహకారసంఘం ఎన్నికలు ఇటీవల నాగర్‌కర్నూలు డివిజనల్ కోఆపరేటివ్ జూనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ.ఆర్.ఖాన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగినట్లు ఆయన ప్రకటించారు. ఈ ఎన్నికలలో శ్రీ స్వామిదాస్ అధ్యక్షులుగా, శ్రీ జె.పుల్లయ్య, ఉపాధ్యక్షుడుగా, శ్రీ టి. చెన్నయ్య కార్యదర్శిగా, శ్రీ మల్లయ్య, శ్రీ బుడ్డయ్య, శ్రీ జె.కృష్ణయ్య, శ్రీ జి.రాములు కార్యవర్గసభ్యులుగా ఎన్నికఅయ్యారు.

లబ్ధిదారులకు ప్రభుత్వం లక్షరూపాయలు బకాయి

వనపర్తి, జనవరి 25:(నవవార్త)

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి మండలంలోని వివిధగ్రామాలలో బలహీనవర్గాల గృహనిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. నిర్మాణదశలోవున్న గృహాలకు ప్రభుత్వం లక్షరూపాయలపైన బాకీపడిన దృష్ట్యా లబ్ధిదారులు దిక్కుతోచనిస్థితిలో వున్నారు. ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మిమిక్రీ మ్యాజిక్‌లతో నిరక్షరాస్యత నిర్మూలన



కర్నూలు, జనవరి 25:(నవవార్త)

అచ్యుత శ్రీనివాస్ మెజీషియన్ మిమిక్రీ ఆర్టిస్టు.

కర్నూలుజిల్లా పాలనాయంత్రాంగం చేపడుతున్న అక్షరాస్యత ఉద్యమానికి చేయూత నిచ్చేందుకు మిమిక్రీ మ్యాజికల్ ముఖాభినయనం ద్వారా జిల్లాలోని పల్లెపల్లె తిరిగి 'అక్షరోద్యమం' కలిగించేందుకు ప్రముఖ మెజీషియన్ మిమిక్రీస్టు అచ్యుత శ్రీనివాస్ కంకణం కట్టుకున్నారు. కర్నూలు జూనియర్ జేసీస్ అనే కళాసంస్థ ఆధ్వర్యంలో ఈ యాత్ర కొనసాగిస్తానని శ్రీనివాస్ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

నిరక్షరాస్యులు మూడ నమ్మకాలకు బలి అవుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆరోగ్య సూత్రాలు తెలియక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మూడనమ్మకాల గొలుసును ఛేదించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇంద్రజాల ప్రదర్శన అక్షరాలను సృష్టించి నిరక్షరాస్యతను నిర్మూలించే అక్షరకాంతులను వెదజల్లుతానని శ్రీనివాస్ అన్నారు. మిమిక్రీలోని రకరకాల ధ్వనుల అనుకరణ, నటుల అనుకరణలతో తన స్వంతశైలిలో పమోజనులకు అర్థమయ్యే శైలిలో జనాకర్షణతో చదువు యొక్క ప్రాముఖ్యాన్ని వివరిస్తానని శ్రీనివాసు తెలిపారు.

గతంలో 'జనవిజ్ఞాన' వేదిక ద్వారా రాష్ట్రమంతట మూడనమ్మకాలపై ఇంద్రజాల ప్రదర్శనలుచేయటంతో అప్పటి రాష్ట్రమంత్రి శ్రీ హనుమంతరావు అవార్డు బహుకరించినట్లు తెలిపారు.

గ్రామ ప్రజలకు ఉపన్యాసాలు అర్థం కావు. సెమినారాలు, కలర్‌లైట్లు, కుర్చీలు, టేబుల్‌లు వేదికపై అమర్చి దండలు వేసుకొనే ఉపన్యాసాలకు డబ్బు ఖర్చుకావటం తప్ప ప్రయోజనం శూన్యమని అన్నారు. ఉపన్యాసాలకు చదువుకున్న వారు హాజరవుతున్నారు. కానీ నిరక్షరాస్యులు హాజరుకావటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీనివాస్ చెప్పారు. తమ విద్యద్వార అక్షరజ్యోతిని వెలిగించేందుకు కృషి నల్పుతానని శ్రీనివాస్ దృఢసంకల్పంతోవున్నారు.

జగిత్యాలలో మహిళల ర్యాలీ

జగిత్యాల, జనవరి 25: (నవవార్త)

జగిత్యాల పట్టణంలో సి.పి.ఐ(యం.యల్.) అనుబంధంగా ఉన్న మహిళా అర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవలి సుమారు నాలుగు వేల మంది మహిళలు మద్యపాన నిషేధానికి మద్దతుగా పెద్ద ఉరేగింపు నిర్వహించారు. సారా, బ్రాంది షాపులు మూసివేయాలని, మద్యపానాన్ని ప్రభుత్వము నిషేధించాలని, బీడికార్మికుల వేతనాలు పెంచాలని వారు నినాదాలు చేశారు.

అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగిన బహిరంగ సభలో మహిళా అర్గనైజింగ్ కమిటీ నాయకురాలు శ్రీమతి విజయ ఆం.ప్ర. బీడివర్కర్స్ యూనియన్ నాయకురాలు ఉమయూత్ అర్గనైజింగ్ కమిటీ నాయకుడు శ్రీ చిట్టి రాజేశ్వర్ తదితరులు సారా విషేధం గూర్చి, బీడి కార్మికుల వేతనాల గూర్చి ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం వారు మండల రెవిన్యూ అధికారికి ఒక మెమోరాండం సమర్పించారు.

ప్రభుత్వము నక్సలైట్ల కార్యకలాపాలను పెద్ద ఎత్తున అణచివేస్తున్నా భయపడక మహిళలలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాగా మెమోరాండం సమర్పించిన అనంతరం సి.పి.ఐ. (యు.యల్.) కార్యకర్తలు కొందరు పట్టణంలో సారా దుకాణాలు, బ్రాండ్‌షాపులు బలవంతంగా మూయించారు. కొన్ని షాపులలో సారా ప్యాకెట్లు ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన దృష్ట్యా జగిత్యాల టౌన్ పోలీసులు యం.యల్. కార్యకర్తలను అరెస్ట్ చేశారు. పోలీసులు తమను తీవ్ర పదజాలంతో దూషించారని అరెస్ట్ చేసిన కార్యకర్తలు ఆరోపించారు. (కం)

జరిమానా

ధర్మవరం, జనవరి 25:(నవవార్త)

ధర్మవరం సబ్ యిన్స్పెక్టరు శ్రీ కేశవన్ తన సిబ్బందితో అకస్మిక దాడిజరిపి, ధర్మవరం పరిసరాలలో కోడిపందెములు దుతున్న 10 మందిని అరెస్టుచేసి వారి నుండి 765 రూపాయలతో బాటు 4 కోళ్లను కోర్టుకు హాజరుపరచగా ధర్మవరం మెజిస్ట్రేట్ శ్రీ అబ్దుల్ ఖాదీర్ ఒక్కొక్కరికి మూడువందల వరంతున జరిమానా విధించారని పోలీసులు తెలిపారు.

నీటిపన్ను మాఫీ

ఆదోని, జనవరి 25:(నవవార్త)

ఆదోని మండలం డణాపురం యువజన సంఘం కార్యదర్శి శ్రీ ఎ.ఈరన్న, రైతులనుంచి వసూలు చేస్తున్న నీటిపన్నును మినహాయించాలని ఆం.ప్ర ఎ.సి.ఐ.డి.సి, కర్నూలు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఆదోని మండలం డణాపురం గ్రామం నందు ఐ.డి.సి అధ్వర్యంలో గొట్టపు బావుల పథకం క్రింద రైతులకు నీటి సౌకర్యం కలిగించుటకుగాని ఒక్కొక్క గొట్టపుబావిక్రింద 25 ఎకరాలకు నీటి సరఫరా అవుతుండేది. అయితే అధికారులు అక్రమాలకు పాల్పడి 35-40 ఎకరాలవరకు అనుమతినిచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని ఆయన ఆరోపించారు.

అధికారులు అధికంగా అనుమతి ఇచ్చినందున నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, తత్ఫలితంగా 1986-87 పంటలు ఎండిపోయాయని, కరెంట్‌కోత వలన సక్రమ నీటి సరఫరా జరుగక కనీసం 15 రోజులకొకసారి నీరు రాలేదని ఆయన ఆరోపించారు.

గొట్టపు బావులరిపేరిలన్నీ రైతుల నుండి వసూలు చేశారని, నీరు సక్రమంగా అందక 1990లో పొలాలన్ని నీడుగా మారాయని, ఇన్ని సమస్యలతో రైతులు సతమతమవుతున్నా, సమస్యలను అధికారులు పరిష్కరించక నీటిపన్ను మాత్రం ఎకరంకు రు.75, వడ్డీ రు.20 వసూలు చేయడం జరిగిందని, నీడపురుగులు, సక్రమనీటి సరఫరా లోటుపాటులవలన పంటలు నష్టమైనందున రైతులు శిస్తులు చెల్లించలేనిస్థితిలో ఉన్నారని నీటిపన్ను మాఫీ చేయాలని డణాపురం గ్రామం నేతాజీ యువజన సంఘం కార్యదర్శి శ్రీ ఎ.ఈరన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నీటి పారుదల అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, జిల్లా కలెక్టర్, ఆం.ప్ర. ఎ.సి.ఎన్.ఐ.డి.సి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు విజ్ఞప్తి చేశారు. (కం)

ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల సంస్కృతి జీవన విధానంపై టెలిడాక్యుమెంటరీ చిత్రంలో ఒక వాస్తవిక దృశ్యం. కేస్లాపూర్ జాతరలో గిరిజన మహిళ

గిరిజనులపై టెలిడాక్యుమెంటరీ

నిర్మల్, జనవరి 25: (నవవార్త)

ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజనుల జీవన విధానాన్ని సంస్కృతిని దృశ్యరూపకంగా చిత్రీకరించడానికి టెలిడాక్యుమెంటరీ చిత్రాన్ని కేవలవ్యూహ్‌లో తీస్తున్నారు. ఈ చిత్రానికి గిరిజన శాఖా మంత్రి కాట్నాక్ భీంరావ్ కెమరా స్విచ్ ఆన్ చేశారు. ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి మన్‌మోహన్‌సింగ్ తొలిషాటుకు క్లాప్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సబ్ కలెక్టర్ దానరి శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు. గతంలో 'ది ఆదిలాబాద్' వీడియో డాక్యుమెంటరీ చిత్రానికి దర్శకత్వం వహించిన చక్రవర్తుల సింహాచారి దీనికి కూడా దర్శకత్వం వహిస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజనుల 'సంస్కృతి జీవనవిధానం'పై కేస్లాపూర్‌లో టెలి డాక్యుమెంటరీ చిత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ కె.భీంరావు, పోటోలో చిత్ర దర్శకులు శ్రీ చక్రవర్తుల సింహాచారి,ఐ.టి.డి.ఎప్రాజెక్టు అధికారి శ్రీ మన్‌మోహన్‌సింగ్, ఆర్డీవో సబ్. కలెక్టర్ శ్రీ దానరి శ్రీనివాసులు తదితరులు వున్నారు.

ఒరుసేయవి యొనరించిన నరవర యుద్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి పేరుకునికి పరాయణము సతము ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

తమిళ సభ తంతు!

తమిళనాడు శాసనసభలో బుధవారంనాడు సంభవించిన సన్నివేశాలు మన పార్లమెంటరీ వ్యవస్థ మానమర్యాదలను మరోసారి మంటగలిపాయి. మన చట్ట సభలు ప్రజాస్వామికమైన వాదవేదికల స్థాయిని ఏనాడో కోల్పోయాయి. వాగ్యుద్ధాలు ముదిరి సభ్యులు పరస్పర ముష్టి ఘాతాలతో సత్కరించుకున్న 'పరమోత్కృష్ట' సన్నివేశాలు ఇంతకు ముందే సంభవించాయి. గౌరవనీయ సభ్యురాలి కొంగు పట్టుకొని లాగిన సిగ్గుమాలిన సన్నివేశం కూడా ఇదే తమిళ సభలో గతంలో సంభవించింది.

సభ్యులు పరస్పరం కలహించుకొని కండబలం చూపించుకోవడం నిన్నటి నైపుణ్యం. సాక్షాత్తూ సభాపతులనేనవాలుచేసి అవమానపరచడం నేటి నిస్సిగ్గుధోరణి. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామిక సంస్థ అయిన పార్లమెంటు చరిత్రలోనే మొదటిసారిగా స్పీకర్‌ను మంత్రిమాన్యుడు బెదిరించిన చరిత్రాత్మక సంఘటన ఇటీవల జరిగింది. ఇప్పుడు తమిళ సభలో స్పీకర్ అంగవస్త్రం ఊడలాగుకొని అతడి చేతిని గట్టిగా మెలిపెట్టి బాధపెట్టిన దుర్ఘటన ఘనంగా జరిగిపోయింది. మన శాసన వ్యవస్థలో, ప్రజాప్రాతినిధ్యపర్వంలో, ప్రజాస్వామిక ఆలయ గర్భగుడులలో ఇటువంటి మహత్తర సన్నివేశాలు ఒక దానికి మించి ఒకటి జరిగిపోతూ ఉండడం నిజంగా, నిస్సందేహంగా మన ప్రజాతంత్ర 'పరిణతి'నే చాటుతున్నది! ఇందుకు మన ప్రతినిధులను, వారి పార్టీలను, వాటి నాయకాగ్రేసరులను గండపెండేరాలు తొడిగి సత్కరించనవసరం లేదా!

రానురానూ సభావతులు క్రియాశీలురౌతున్న వైనం కూడా దృగ్గోచరమౌతున్నది. పూర్వం స్పీకర్‌లు అజాతశత్రువులుగా వ్యవహరించేవారు. అలుగుటయే ఎరుంగని వారుగా మెలిగేవారు. ఇప్పుడు చీటికి మాటికి స్పీకర్‌లు అస్త్ర సంధానం చేస్తున్నారు. కొందొకచో తమ పరిధులను దాటి వ్యవహరిస్తున్నారు. తమ నిర్ణయాలను తామే తరచుగా మార్చుకొంటున్నారు. ఈ రకమైన స్పీకర్ల క్రియాశీలత సభాపర్వంలో యుద్ధపర్వాలకు తెరలేపుతున్నది.

తమిళనాడులో డి.ఎమ్.కె.-అన్నాడి.ఎమ్.కె.ల మధ్య నచ్చుగడ్డి భగ్గుమనక పోతే విడ్డూరం. డి.ఎమ్.కె. ప్రభుత్వానికి వీలైనంత తొందరలో తలకొరివి పెట్టించాలనే ప్రయత్నం తెరవెనుక, తెరమీద కూడ అన్నా డి.ఎమ్.కె. సాగిస్తూ ఉన్నది. తనకు వీలు, వాలు ఉన్న చోట డి.ఎమ్.కె. ఇందుకు ప్రతిఘటనాస్త్రాలు ప్రయోగిస్తున్నది. అసెంబ్లీలో దానికి స్థానబలమున్నది. అందుచేత ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె.ను, దాని నాయకురాలు జయలలితను ఎన్ని విధాలుగా ఏడిపించడానికి వీలైతే అన్ని విధాలుగా ఏడిపించడానికే అది చూస్తుంది. ఇప్పుడు స్పీకర్ మహాశయుడు పన్నిన వ్యూహం అందులో భాగమే కావచ్చు. అయితే పార్టీ మంచి బహిష్కృతులైన ముగ్గురు ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె. సభ్యులను ముందు ఏ పార్టీకి చెందనివారుగా ప్రకటించి పిదప ఆ ముగ్గురినే రెండవ ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె.గా గుర్తించడం స్పీకర్‌ను 'బోను'లో నిలబెడుతున్నది. ఇది లోక్‌సభ స్పీకర్ రబీరే పెట్టిన సంప్రదాయమే కావచ్చు. కాని రబీరే వ్యవహరించిన తీరుకు తమిళ సభ స్పీకర్ నడుచుకున్న పద్ధతికి పాస్తిమశకాంతరమున్నది. కేవలం ముగ్గురు సభ్యులతో ఒక పార్టీని స్పీకర్ స్వయంగా సృష్టించడమే ఆశ్చర్యం గొల్పుతున్నది. వారొక పార్టీ పెట్టుకొంటే దానిని గుర్తించడం, గుర్తించకపోవడం వేరు. వారికి స్పీకర్ స్వయంగా పార్టీ లేబుల్‌ను తగిలించడం వేరు. ఎన్నికల సంఘం చేసే పనిని స్పీకర్ చేయడం ఏంతగానే ఉన్నది.

ఫిరాయింపుల నిరోధ చట్ట పరిధిని, ఆ చట్టం ప్రకారం స్పీకర్‌కు ఉండదగు అధికారాలను తాజా పరిణామాల దృష్టితో తిరిగి స్పష్టం చేయవలసిన అవసరం తలెత్తుతున్నది. తమిళనాడులో స్పీకర్ చర్యలోని ఉచితానుచితాలు ఏమైనప్పటికీ సభలో స్పీకర్ పైపంచెనులాగి చేయి మెలిపెట్టి అవమానపరచడం ఎల్లరూ ఖండించదగిన అప్రజాస్వామిక ముష్కరత్వమే. ఇందుకు ఆగ్రహించిన స్పీకర్ అప్పటికి సభలో ఉన్న ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె. సభ్యులందరినీ ప్రస్తుత సమావేశాలకేగాక, వచ్చే బడ్జెట్ సమావేశాలకు కూడా బహిష్కృతులను చేయడం ఒకింత తీవ్రమైనదిగా కనిపించినప్పటికీ సమర్థించదగిన చర్యే. అయితే స్పీకర్‌లు నియతి తప్పకుండా నడుచుకున్నప్పుడే సభలు నవ్యంగా సాగుతాయి. స్పీకర్ ప్రవర్తన సభాపాగరానికి చెలియలి కట్ట కావాలి.

మంచిమాట

అన్ని మంచి పుస్తకాలూ శతాబ్దాల సర్వశ్రేష్ఠులయిన వ్యక్తుల అనుభవాలను మనకు అందించేవే.

- డెకార్టె

మధ్యం(ధ్యాం)తరం

'మరో ఛాన్లెస్' దేశంలో ఏపాటి సెక్యులరిజం రాజ్యమేలిందో స్వతంత్ర్యం, వచ్చినది ఆదిగా... మైనార్టీ వర్గాల పరిస్థితి ఏమిటో.. నిజంగా మైనార్టీ వర్గాలకు ఏమన్నా చేద్దామనేనరికి కాంగ్రెస్‌కు ఎందుకు ఉలుకువచ్చి షవ్ర రాజకీయ నాటకీయం ఆడిందో యావత్ భారతం అనలేం ఎందుకంటే మనకు నాచుపట్టిన నిలువనీరు ఇష్టం స్వచ్ఛంగా ప్రవహించే సెలయేళ్ళు అవసరం లేదు. వాటిని బురద నీటిలో కలుషితం చేసే మురికి గుంటలే ఇష్టం... అందుచేత ఉత్తర భారతం అంతా విస్తుపోయి వీక్షించింది. అమెరికా- రష్యా గల్ఫ్ దేశాలు విస్తుపోయి వీక్షించాయి. వి.పి. సింగ్‌కు మొరల్ సపోర్ట్ నిచ్చాయి.. ఇది మధ్యాంతరం.. విలన్ బండారం బయటపడింది. కథానాయకుడు, కష్టాల్లో ముందుకు పోయాడు. విలన్ వ్యూహంలో చిక్కుకుపోయాడు. ఇది మధ్యాంతరం వరకు జరిగిన కథ. మధ్యంతరం ఎన్నికలలో కథ సుఖాంతమౌతుంది.. మెజార్టీ ప్రజలు ఛాందసమైనప్పటికి బి.జె.పి.కి అధికారం కట్టబెట్టడమైనా సబబేమొ కాని.. కాంగ్రెస్‌ను ఎట్టి పరిస్థితులలో అంగీకరించరు... చరమాంకంలోకి వచ్చింది కాంగ్రెస్... మార్చుకి రండి ఆంధ్రులారా- చైతన్యంతో మీ ఓటుకి చాటండి. అందరూ ఎడ్డెం అంటే మనం తెడ్డెం అనడం ఎందుకు? చులకన కావడం ఎందుకు?... నవ భారత నిర్మాణంలో నవ్యమ్యుహాంతి కదలండి... మధ్యంతరం క్లైమాక్స్ గ్రూప్‌ఫొటోలో మనమూ ఉందాం.

'మరో ఛాన్లెస్'
కాళేశ్వరరావురోడ్, విజయవాడ-2

సినిమా అభినందనలు ఎలా వుండాలి?

"ఈ నెల 22వ తేదీ గాంధీనగర్ రోటరీ ఆడిటోరియంలో జరిగిన 'సీతారామయ్యగారి మనవరాలు' అభినందన సభ చాలా ఘనంగా జరిగింది. నక్షత్రంలా ముఖ్యపాత్రధారి నాగేశ్వరరావుగారిని, హీరోయిన్ మీనాను, క్రాంతి కుమార్‌ను, నిర్మాత ఘనంగా అభినందించారు. ఇంకా మాటల రచయితను గణేష్‌పాత్రోను గూడా ఘనంగా అభినందించారు. కాని, అసలు కథనానిన "మానవ"గారి గురించి మాట్లాడిన వారు లేరు. అలాగే చక్కటి సంగీతాన్ని కూర్చిన యువకుడు "కీరవాణి"ని గూర్చి, అత్యద్భుతమైన పాటలు రచించిన "వేటూరి"ని గూర్చి మాట్లాడినవారు, కనీసం వారి పేరు ఉచ్చరించినవారు లేరు. అసలు చిత్ర విజయంలో వారు ఎంతటి ముఖ్యపాత్ర పోషించారో వారు గ్రహించలేదో, లేక వారిక్కడి లేరుగ దాని వారి పేరు ఎత్త లేదో తెలియదు. కాని ఇక్కడ లేని వారిని చాలా మందిని, క్రాంతి కుమార్‌ని అభినందించారు. అసలు మాట్లాడిన వారెవ్వరూ (నాగేశ్వరరావుగారు తప్ప) చిత్రం గురించి స్టడీ చేసి మాట్లాడలేదు. అన్నలు క్రాంతికుమార్ దర్శకత్వంలోని గొప్పతనాన్ని ఒక్కరు గూడా వెలికి తీసుకురాలేదు. అసలు క్రాంతికుమార్ పూర్తి తెలుగు తనం మీదే ఈ సినిమా తీశారు. సుగిసిపోతున్న పల్లెటూళ్ళు "తొక్కుడూబిళ్ళ" ఆటనుంచి గోదావరి వరకూ అంతా తెలుగుతనమే! ఈ మధ్య కాలంలో ఇంత చక్కటి సినిమారాలేదని బల్లగుద్ది చెప్పవచ్చు. అలాగే భార్య చనిపోతే చాలా మనో నిబ్బరంతో, గంభీరంగా ఉన్న సీతారామయ్యగారు కుమారుడు చనిపోయాడని చదవగానే ఆ పుస్తకం క్రింద పడేసి "వాసూ!" అని పెద్దగా అరవడం కొంచెం ఎబ్బెట్టుగా ఉంది. అనలైన మాతృసంగీతాన్ని అందించిన కీరవాణి అభినందనీయుడు. కొంచెం తని కెళ్ళ భరణి, పాప పాత్రలు ఎడిట్ చేస్తే ఇంకా బాగుండేది, ఇది విశ్వనాథ్ సినిమాకు దీటైన సినిమా అయి ఉండేది. ఇలాంటి పొరపాట్లు మరల ఎప్పుడూ జరగకుండా చూడవలసినదిగా నిర్వాహకులకు నవినయ మనవి."

అగ్నిహోత్రం వెంకట ఆచార్య,
విజయవాడ.

బి.యిడి విద్యార్థుల ఫీజు

ప్రభుత్వ సాహాయ్యమును పొందని బి.యిడి కళాశాలలో చదువు విద్యార్థి నుండి ట్యూషను ఫీజుగా నాలుగువేల రూపాయలు వసూలు చేయుటకు తత్కళాశాల నిర్వాహకులకు ప్రభుత్వము అనుమతినిచ్చినదనియు కాని విద్యార్థులీ అన్యాయపు ప్రభుత్వ నిర్ణయమును ప్రతిఘటించుచున్నారనియు రెడియో వార్త వచ్చినది. బి.యిడి విద్యార్థి నుండి మొదట 1600 రూపాయలు వసూలు చేసెడివారు. తర్వాత దానిని 2000 రూపాయలకు పెంచిరి. ఇప్పుడు 4000 రూపాయలకు పెంచనున్నారు. ధన బలములేని విద్యార్థులు నాలుగువేలు ఫీజుగా ఎట్లు చెల్లింపగలరు. ఆంధ్రదేశములో అన్ని విధములైన విద్యకు చాలధనము ఖర్చుపెట్టి కలిగినవారే అభ్యసించదగినదిగానున్నది. సంపన్నులకే అందుబాటులో విద్య ఉండిన బోధన హీనులేమగుదురు. సామాన్యుని విద్యాభివృద్ధిని కోరుచుంటిమని ప్రకటించుకొనుచున్న ప్రభుత్వము చేయవలసిన పనిగాదు ఇది.

దేశములో నేడు విద్య, ఉద్యోగము అధిక ధనమూలములగుచున్నవి. ఇట్టి పరిస్థితి నుండి విద్యార్థులు తమ్ము తాము రక్షించుకొనుటకు ప్రయత్నింపక అనవసర విషయములపై మనసును కేంద్రీకరించి ప్రభుత్వమును వత్తిడి చేయుదురు. విద్యార్థులకు సరియైన మార్గదర్శకులు లేనట్లున్నది.

కాని గౌరవనీయులైన శ్రీ జనార్దనరెడ్డిగారు విద్యార్థులనుండి అలాడి తీవ్ర ప్రతిఘటన రాకముందే బి.యిడి విద్యార్థి చెల్లింపవలసిన ఫీజును నాలుగువేలనుండి రెండువేలకు తగ్గించవలెనని కోరుచున్నాను. అది బి.యిడి విద్యార్థి తండ్రి అల్పాదాయము మీద పడనున్న భారమును తగ్గించుటచే అతనికి సంతోషము కలుగును. పారెంట్సు సంఘములు గూడా ఈ విషయముపై ప్రభుత్వమునభ్యర్థించవలెను.

ప్రభుత్వ సాహాయ్యమును పొందని బి.యిడి కళాశాలకు ప్రభుత్వమే సాహాయ్యమునందించవలెనుగాని విద్యార్థి, విద్యార్థి తండ్రిపైనను మోయలేని ఫీజు రూపమైన పన్నును విధింపరాదు. ప్రతిరోజు ఆయా పనులకు కోట్లు ఖర్చుపెట్టుచున్నామని చెప్పుకొనుచున్న ప్రభుత్వమునకు బి.యిడి విద్యార్థుల చదువుకై కోట్లలోగాక లక్షలలో నగు సహాయ్యక గ్రాంటును బి.యిడి కళాశాల నిర్వహణ సంఘటనులవారికిచ్చుట బరువుగాదు. అందుచే బి.యిడి విద్యార్థులకెదురగుచున్న ఈ ఆర్థిక సమస్యను ప్రభుత్వము సానుభూతితో పరిశీలించి వెంచిన ఫీజును తగ్గింతురని నమ్ముచున్నాను.

విన్నకోట సుబ్బారాయుడు
15/70 ఈడేపల్లి, మచిలీపట్నము

సగం సినిమా వద్దు

దూరదర్శన్ ఆదివారం సాయంత్రం ప్రసారం చేస్తున్న తెలుగు చలనచిత్రాన్ని పూర్తిగా ప్రసారం చేయటంలేదు. సెన్సారుపేరుతో సుమారు రెండున్నర గంటల సినిమాను గంటా నలభై నిముషాలకే కుదించివేస్తున్నారు. వీక్షకులు ఎన్నిసార్లు దూరదర్శన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఫలితం లేకపోయింది. ఇటీవల ప్రసారం చేసిన 'అడవిలో అభిమన్యుడు'లో పాటలన్నీ తొలగించారు. దాని తరువాత ప్రసారం చేసిన 'శ్రీమతి ఒక బహుమతి', 'ఇల్లాలి కోరికలు' చిత్రములలో చాలా సన్నివేశాలు కట్ చేశారు. కనీసము ఇకముందైనా సెన్సారు లేకుండా పూర్తి చలనచిత్రాన్ని ప్రసారం చేయాలని మనవి.

వై. రామారావు
మార్కాపురం, ప్రకాశంజిల్లా

జనఘోష

యూరప్ పత్రికల్లో శ్రీ స్థానం

యూరోపియన్ దేశాల ప్రసార మాధ్యమాలలో శ్రీలం ప్రతిపత్తి ఈ మధ్య ఒక ప్రత్యేక ఘనత పంచి అనలు జరిపినట్లారు. యూరోపియన్ కమ్యూనిటీ దేశాలలోని పత్రికలు ఈ పాత్రికేయ సిబ్బందిలో 30.2 శాతం నుంచి శ్రీలం ఉన్నారు. అయితే నిరాకరిత పరిజ్ఞానం గల ఇతర పాత్రికేయ సంబంధ ఉద్యోగాలలో ఒక్క శాతమూ, పాటలు సంబంధమయిన ఉన్నతోద్యోగాలలో 2 శాతమూ మాత్రమే ఉన్నారు. కాగా రేడియో, టెలివిజన్ రెండింటిలోనూ కలిపి 10 శాతం మంది శ్రీ ఉద్యోగులు ఉండగా, రేడియో కంపెనీలలో 1% ఒక్క దానిలోనే ఒక మహిళ డైరెక్టర్‌గా ఉన్నారు.

అంతరిక్షంలో జర్నలిస్టు

అంతరిక్షంలోకి వెళ్ళిన మొట్ట మొదటి జర్నలిస్టుగా మానవాళి మహా ప్రస్థానంలో నమోదయ్యే భాగ్యశాలి బహుశః 48 ఏళ్ళ 'టోయోహిరో అకియామా' అని చెప్పవచ్చు. ఈ 'టోక్యో బ్రాడ్‌కాస్టింగ్ సిస్టమ్' జపాన్ టెలి విజన్‌లో పనిచేస్తుండే 'అకియామా' డిసెంబరు 2న మరి ఇద్దరు రష్యన్ వ్యోమగాములతో 'సోయూజ్'లో అంతరిక్షానికి వెళ్ళి 10వ తేదీ వరకు విహరించివచ్చారు.

ఈ సాహస విన్యాసం జరిపి వచ్చినందుకు ఆ టెలివిజన్ కంపెనీ అకియామాకు 1 కోటి డాలర్లు (రమారమి రు. 20 కోట్లు) పారితోషికం బహుకరించింది.

పుణ్యక్షేత్రంలో పారిశుధ్యం పూజ్యం

తిరుపతి పట్టణం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి పట్టణంకు ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్యం ఉంది. మూడు విశ్వ విద్యాలయాల కేంద్రంగా విరాజిల్లుతున్న తిరుపతి పట్టణంను విద్యారంగ కూడలిగా పేర్కొనవచ్చు. ప్రతి నిత్యం దేవం నలుమూలలనుంచి రమారమి 40 వేల మంది యాత్రికులు తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుటకు వచ్చిపోతున్నారు. అంతే కాదు భారత రాష్ట్రపతి మొదలుకొని, కేంద్రమంత్రులు, రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రాష్ట్ర మంత్రుల వరకు ప్రతినిత్యం ఎవరో ఒకరు తిరుపతి-తిరుమలలో ఉన్న శ్రీనివాసుని సన్నిధిని దర్శించుటకు తిరుపతి పట్టణానికి వస్తూ ఉన్నారు. అలాగే, ఇతర దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులు, వివిధ శ్రేణులలోని ఉన్నతాధికారులు కూడా అడపా తడపా తిరుపతి పట్టణానికి విచ్చేస్తున్నారు. తిరుపతి-తిరమలలో జరిగే శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కైంకర్యాలను వర్యవేక్షిస్తూ, ప్రతినిత్యం తిరుపతికి వచ్చిపోయే యాత్రికులకు సకల సౌకర్యాలను కల్పించడానికి శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ ఆధ్వర్యంలో తిరుమల-తిరుపతి దేవస్థానం అనే సంస్థ నెలకొల్పబడింది. తిరుమల సన్నిధిలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్వహణను నిర్వహించుటలో తిరుమల-తిరుపతి దేవస్థానముల సంస్థ ఎనలేని సేవలను చేసి, విదేశీయుల ప్రశంసలను పైతం సంపాదించిందనుటలో ఎంత మాత్రం సందేహంలేదు. అయితే, తిరుపతి పట్టణంలో నానాటికి అందోళనను కల్గిస్తున్న పారిశుద్ధ్యం సమస్యకు ఎవరు బాధ్యులు? అన్న ప్రశ్న తిరుపతి పట్టణంలోని ప్రతి పౌరుని మెదడులో కదలాడుతున్నదనుటలో అతిశయోక్తి కాదేమో. తిరుపతి పట్టణ ప్రజలే కాకుండా, వివిధ రాష్ట్రాలనుంచి తిరుపతికి విచ్చేస్తున్న వేలాది మంది యాత్రికులకుకూడా ఈనాడు తిరుపతి పట్టణంలో పారిశుద్ధ్యం ఒక ముఖ్య సమస్యగా వెన్నాడుతున్నది. తిరుపతి పురపాలక సంఘం తిరుమల-తిరుపతి దేవస్థానం వంటి ఉన్నత సంస్థలు ఉన్న తిరుపతిలో, పారిశుద్ధ్యంకు శాశ్వత పరిష్కార మార్గం లభించకపోవడం శోచనీయం. ప్రపంచంలోనే సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న తిరుపతి పుణ్యక్షేత్రంలో పారిశుద్ధ్యం సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుగొని, అమలు చేయవలసిన బాధ్యత తిరుపతి పురపాలక సంఘం, తిరుమల-తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖ, టూరిజం శాఖ వంటి వాటిపైనే కాకుండా, స్వచ్ఛంద సేవా సంస్థలపైన కూడా ఉంది.

దిన దిన ప్రవర్ధమానమవుతున్న తిరుపతి పట్టణంలో ఈనాడు జనాభా దాదాపు 2 లక్షలున్నారు. తిరుపతి పట్టణంలోని ప్రధాన వీధుల కూడలిలో పేరుకుపోయిన చెత్తా చెదారం వలన అనేక అంటురోగాలు వస్తున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ప్రధాన రోడ్లయందు, హోటల్ వెనుక భాగాలయందు, ఇతర జనసామర్థ్యంగల ప్రదేశాలలో చెత్తాచెదారం పోగు కావడంవలన పరిసర ప్రాంతాలలోని నివాసులు దుర్గంధంతో బాధపడుతున్నారు. ఈ చెత్తా చెదారం బాగా క్రుళ్ళి పోవడంవలన, దానిపై ఈగలు ముసరడం, అటు తర్వాత అవే ఈగలు తినుబండారాలపై వ్రాలడంవల్ల తిరుపతి పట్టణ నివాసులకు మలేరియా, విరేచనాలు వంటి వ్యాధులు సోకుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి రోడ్ల కిరువైపుల వుండే ఫుట్‌పాత్‌లపైన, హోటల్ పరిసర ప్రాంతాలలోనూ, జన సమ్మర్దత ఉన్న కూడలిలోనూ బ్లీచింగ్ పౌడరును స్ప్రే చేయాలి. అయితే, తిరుపతి పట్టణానికి వచ్చిపోయే ఉన్నతాధికారుల దృష్టిని ఆకర్షించడానికే అన్నట్లు, ఏనాడో కొనుగోలు చేసి ఉంచిన బ్లీచింగ్ పౌడరును వాడటం మూలకంగా, ఆరోగ్యరీత్యా ఆశించినంత ఫలితాలను అందించలేక పోతున్నది. ఈ పరిస్థితి మారాలి.

ఇక, తిరుపతి పట్టణ వాసులు ఎదుర్కొంటున్న మరొక సమస్య విదంగేత్రాగు నీటి సమస్య. తిరుపతి పట్టణ నీటి అవసరాలను తీర్చడానికి చంద్రగిరి సమీపంలో "కళ్యాణీ డ్యాం"ను నిర్మించారు. ఈ కళ్యాణీ రిజర్వాయరునుంచి ప్రతినిత్యం పైపులైనుల ద్వారా తిరుపతి పట్టణానికి నీరు సరఫరా అవుతూ ఉంటుంది. అయితే, కళ్యాణీ రిజర్వాయరులో నిలవ ఉన్న నీరు, తగినంతగా శుద్ధి కాకుండానే తిరుపతి పట్టణానికి సరఫరా అవుతూ ఉంటుంది. దీనికి కారణం అచ్చటి నీటినంతటిని శుద్ధిచేసే సంపదానికి తగినంత Water filter bed system లేకపోవడమేని చెప్పాలి. దీని కితోడు, విహారయాత్ర కొరకు కళ్యాణీ డ్యాంరకు వెళ్లే బండిరిక్షాలు ప్రమాదవశాత్తు ఈ రిజర్వాయర్‌లో పడి మరణించినవూ, ఆత్మహత్య చేసుకోవాలనుకొని ఈ రిజర్వాయర్‌లో దూకి మరణించే ప్రజలూ, ఈ నీటిలో కలిసి బాగా క్రిళ్లిపోయిననూ, వాటిని పేరుచేసే నడుపాయాలు లేకపోవడం వలననూ, ఇలాంటి నీటిని సేవించే తిరుపతి పట్టణ వాసులకు తరచూ వచ్చకామెర్లు లాంటి రోగాలు వస్తున్నాయి. అంతేకాకుండా, కళ్యాణి రిజర్వాయరు నుంచి వచ్చే నీటి పైపులైన్లను దారి మధ్యలో కొందరు దురుద్దేశ్యంతో పగుల కొట్టడం మూలకంగా, బహిరంగ ప్రదేశాలలోని మలమూత్రాలు, చెత్తా చెదారం వంటి పదార్థాలు నీటితోకలసి పోవడం వలన తిరుపతి నివాసులకు అప్పుడప్పుడు కలరా, మశూచి, హెర్పిస్, టైఫాయిడ్ వంటి రోగాలు సంక్రమిస్తున్నాయి. మూడవదు నిత్యం పాడి త్రాగునీటిలో ఇలాంటి చెడు పదార్థాలు కలిస్తే ఇక అతని ఆరోగ్యం ఎంత వరకు మనగలదో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితినుంచి బయట పడాలంటే, కళ్యాణీ రిజర్వాయరు నుంచి వచ్చే నీటి సరఫరాను తిరుపతి పట్టణం సమీపంలో కేంద్రీకరించి, నీటిని చివరిపారిగా మళ్లీ శుభ్రపరచి, పట్టణ వాసులకు అందేటట్లు చేసినప్పుడే అంటువ్యాధులను నిరోధించడానికి ఆస్కారం లభిస్తుంది. ఇందుకై, అవసరమయ్యే యంత్ర సామగ్రి కొనుగోలు తిరుపతి పురపాలక సంఘంతోపాటు, తిరుమల-తిరుపతి దేవస్థానములు, స్వచ్ఛంద సేవా సంస్థలు, తిరుపతి నివాసులు హారవ తీసుకొని, శాశ్వత ప్రాతిపదికమీద నీటిని శుభ్రపరచే విధానానికి కారకులు కావాలి.

పోతే, తిరుపతి పట్టణంలో పెరుగుతున్న జనాభాకు సరిపడే డ్రైనేజి కాలువలు లేకపోవడం వలన, తిరుపతి పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ, మురుగు కాల్వలనుంచి మురుగునీరు రోడ్లపైకి పొంగి పారలుతూ ఉండటం ప్రతినిత్యం మనకు కనపడే దృశ్యం. ముఖ్యంగా, ఇటీవలి కాలంలో, అంటే పురపాలక పారిశుద్ధ్య కార్మికులు తమ డిమాండ్ల సాధనకై సమ్మెను చేపట్టిన సమయంలో తిరుపతి పట్టణంలో రాజ్యమేలిన దుర్గంధం ప్రతి తిరుపతి నివాసుని మస్తిష్కంలో ఇంకనూ కదలాడుతూ ఉన్నది. తిరుపతి పట్టణంలో భూగర్భ డ్రైనేజీ విధానాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం కానివ్వండి, పురపాలక సంఘం కానివ్వండి పథకాలను చేపట్టబోతున్నట్లు ప్రకటించటమేకాని, అవి నిర్దుష్టమైన ఆచరణలోనికి రాక పోవడం దురదృష్టకరం. కనీసం తిరుమల ఆలయానికి ప్రతినిత్యం వస్తున్న యాత్రికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొనైనా, తిరుమల-తిరుపతి దేవస్థానం వారు, తిరుపతి పట్టణంలో భూగర్భ డ్రైనేజీ పద్ధతికి శ్రీకారం చుట్టి, అమలు చేయవలసిన కనీస బాధ్యతగా గుర్తించాలి. ఏడుకొండల సన్నిధికి ఎన్నో లక్షల రూపాయలను తమ తమ కానుకలుగా సమర్పించుకొంటున్న యాత్రికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, తిరుపతి పట్టణాభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాల్సిన సమయం ఆసన్నమైంది. భారతదేశపు వాటికన్ సిటీగా పేరుగాంచిన తిరుపతి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా రూపుదిద్ది, తిరుపతి పట్టణానికి మరింత శోభను చేకూర్చాల్సిన అవశ్యకత, తిరుమల-తిరుపతి దేవస్థానంపై ఉంది. ముందుగా, తిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి పాద పద్మముల చెంత ఉన్న తిరుపతి పట్టణాన్ని మరింత అభివృద్ధి పరచిన తర్వాతనే, తిరుపతి-తిరుమలకు పవిత్రత చేకూరగలదు. అంతేగాని, తిరుపతి పట్టణం అభివృద్ధిపైకినుక వహించి, దేశంలోని మారుమూల ప్రాంతాలలో కళ్యాణ మండపాలను, ఆలయాలను నిర్మించడంవలన తిరుమల-తిరుపతి దేవస్థానములకు ఖ్యాతి లభించవచ్చునేమోగాని, తిరుపతి పుణ్యక్షేత్రానికి పరిపూర్ణత లభించడం దుర్లభం. తిరుపతి పట్టణంలో పారిశుద్ధ్యం సమస్యకు శాశ్వత పరిష్కార మార్గాన్ని కనుగొని, పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినప్పుడే, దేశంలోని మారుమూల ప్రాంతాలనుంచి స్వైతం యాత్రికుల రాకపోకలు గణనీయంగా వృద్ధికాగలదు. తత్ఫలితంగా తిరుమల-తిరుపతి దేవస్థానం వారికి హెచ్చు రాబడులు లభించడానికి అవకాశం ఏర్పడుతుంది.



పై గుర్తింపు పట్టణంలో యాత్రికులకు సమస్య, 8శాతంగా మరో ముఖ్య సమస్య భిక్షాటనం. తిరుపతి పట్టణానికి వచ్చే యాత్రికులనుంచి చిల్లరను రాబట్టడానికి భిక్షాటనచేసేవారి ప్రయత్నాలు ఒక్కొక్క పర్యాయం శ్రుతిమించిపోతూ వుంటుంది. ముఖ్యంగా కుష్ఠు రోగులైన భిక్షకులైతే డబ్బుదానం చేయమని పైపైనే పడుతూ ఉంటారు. ఇలాంటి చేష్టలవలన, మన తిరుపతి పట్టణ ఔన్నత్యం కొంతవరకు దెబ్బతింటున్నది. అసలు, తిరుపతి పట్టణంలో భిక్షాటన చేయడాన్ని నిర్మూలిస్తూ ఒక చట్టాన్ని తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కుష్ఠు రోగులైన భిక్షకులకు అక్కారాం పల్లెలో వున్న కుష్ఠురోగుల సేవా సదనంలో ఆశ్రయం కల్పించాలి. అలాగే, సాధారణ భిక్షాటకులకుకూడా ఏదైనా ఉపాధిని కల్పించి, వారిని భిక్షాటన వృత్తి నుంచి ధ్యాసను మరల్చాలి.

ఇక, తిరుపతి పట్టణంలోవున్న ప్రముఖ హోటళ్ళ వెనుక భాగమందు విసిరివేయబడే క్రుళ్లిన కూరగాయలు, ఎంగిలి ఆకులు వంటి వాటి వాటి వలన పందులువంటి జంతువులు సంచరించడం ద్వారా మెదడు వ్యాపు వ్యాధి సోకే ప్రమాదం ఎంతైనాడుంది. అయితే, తిరుపతి పట్టణంలోని హోటళ్ల పరిసరప్రాంతాలలో ప్రతినిత్యం సంచరించే పందులు మొదలైన జంతువుల సాహస కృత్యాలను పురపాలక సంఘంవారు అరికట్టలేక పోవడంవలన మెదడు వ్యాపు వ్యాధి అనే మహమ్మారి ఇదివరకే పట్టణంలో రెండు, మూడు పర్యాయాలు విలయ తాండవం చేసింది.

తిరుపతి పట్టణానికి మహమ్మారిలా తయారైన పారిశుద్ధ్యం సమస్యను పారద్రోలి, పట్టణానికి, పట్టణంలోని ప్రజలకు, పట్టణానికి ప్రతినిత్యం వచ్చే వేలాది భక్తులకు, విముక్తి కల్గించి, ఆధునిక యుగపు మేలుకొలుపుగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపైన, తిరుపతి పురపాలక సంఘంపైన, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థపైన, తిరుమల-తిరుపతి దేవస్థానములపైనేకాకుండా, స్వచ్ఛంద సేవాసంస్థలపైన, తిరుపతి పట్టణ పౌరులమీద కూడా ఉంది. తిరుపతి పట్టణాన్ని పారిశుద్ధ్యరహిత పట్టణంగా తీర్చిదిద్దినప్పుడే తిరుపతి పట్టణానికున్న "భారతదేశపు వాటికన్ పట్టణం" అన్న పేరు సార్థకం కాగలదు. భవిష్యత్తులోనైనా తిరుపతి పట్టణం శోభాయమానంగా రూపు దిద్దుకొని, పారిశుద్ధ్యం సమస్యనుండి విముక్తి కావాలని ఆశిద్దాం.

-డాక్టర్ అగరాల-ఈశ్వరరెడ్డి
(ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్,

రెవిన్యూశాఖ పటిష్టం కావాలంటే.

మండలాల ఏర్పాటువల్ల అభివృద్ధి కేంద్రాలు, పాలనా కేంద్రాలు నాలుగు పేపులా విరజిమ్ముకు వ్యాపించాయి. తాలూకా

దక్షిణమధ్యరైల్వే

ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్

గుంతకల్ డివిజన్

టెండరునోటీసు నం.888 తేది:7-1-91

ఈ క్రింది పనులకొరకై లంప్‌సం/పర్సెంటేజి రేటు పద్ధతిపైన సీలువేసిన టెండర్లు క్రింది సంతకందారునికే 27-2-91నాడు మ.3-00 గం.ల వరకు కోరబడుచున్నవి.

వ. నం.	పనివివరణ	అంచనా విలువ రూ	ధరావత్తు సొమ్ము రూ.	పూర్తికి కాలం
1.	Guntakal Division:PWI/ Dronachellam Section(MG) proposed Independent Deep Screening from Km.297/0 to Km.307/0=10Kms between Edduladoddi to Maliyala stations.	1,000/-	20,000/-	Six months
2.	Guntakal Division:PWI/ Nandyal(P) Section(MG)- proposed Independent Deep Screenin[illegible]m Km 327/0 to Km[illegible] Kms between Dr[illegible] and Malkapuram s[illegible]	6,66,000/-	13,400/-	Six months
3.	Guntakal Division:PWI/ Nandyal(P) Section(MG)- proposed Independent Deep Screening from Km 335/0 to Km.342/0=7Kms between Dronachellam and Rangapuram stations.	5,92,000/-	11,900/-	Six months
4.	Guntakal Division:PWI/ Kadiri Section(MG)- proposed Independent Deep Screening of loop lines at Various Station Yards viz., Chineekuntapalle,Malka vemala Kalasamudram, Kadiri and Mulakalacheruvu.	1,37,000/-	3,500/-	Two months
5.	Guntakal Division:PWI/ Madanapalli Section(MG)- proposed Independent Deep Screening of loop lines at Various Station Yards viz., Tanakallu, Mulakalacheurvu, Battulapuram Thummanamugunta, Kurabalakota,Madana- palle, Vayalpadu.	1,50,000/-	3,800/-	Two months
6.	Guntakal Division:PWI/ Kalikiri Section(MG)- proposed Independent Deep Screening of loop lines at Various Station Yards viz., Chintaparti, Kalikiri, Piler, Pulicherla Managalampet and Damalacheruvu.	1,26,000/-	3,200/-	Two months
	Guntakal Division:PWI/ Chittoor Section(MG)-proposed Independent Deep Screening of loop lines at Various Station Yards viz., Putalapattu, Chittoor, Siddampalli, and Ramapuram.	70,0 0/-	1,800/-	Two months
8.	Guntakal Division:PWI/ Pakala Section(MG)-proposed Independent Deep Screening of loop lines at Various Station Yards viz., Pakala, and Chandragiri.	22,000/-	600/-	One months
9.	Gooty-Improvements to substandards Qrs 15-Units (Balance work)	1,34,000/-	3,350/-	Three months
10.	GuntakalDivision-Proposed Conversion of Dry type latrines into sanitised ones i.e., DEN/North portion 75-Units. (Total items Ten only)	4,96,000/-	12,400/-	Six months

ఒక టెండరుపారం ఒక్కింటికి రు.106-05 (రూపాయలు ఒక వంద ఆరు మరియు పైసలు అయిదు మాత్రమే)లను డివిజనల్ క్యాషియర్(పే)/దక్షిణమధ్యరైల్వే/ గుంతకల్ లేదా దక్షిణమధ్యరైల్వేకి చెందిన ఏ స్టేషన్ మాస్టర్‌కైనా చెల్లించి ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందిన నిర్ణీతఫారములందే వుండవలెను. మరియు ఆమీదట పొందిన రసీదును టెండరుపారం సరఫరాకై పంపు అభ్యర్థనతో జతచేయవలెను.

ఒకవేళ టెండరుపారం ఒక్కింటిని రిజిష్టర్డుపోస్టు ద్వారా పొందగోరు పక్షంలో రిజిస్ట్రేషన్‌పోస్టేతర అక్నాలెడ్జిమెంట్ ఛార్జీల క్రింద అదనంగా రు.25/- (రూపాయలు ఇరవై అయిదు)లు మాత్రమేలను అదనంగా చెల్లించవలసి యుండును. ఎటువంటి పరిస్థితులలోను టెండరుఫారం ఖరీదు తిరిగి యివ్వబడదు.

టెండరుఫారాలు 25-2-91 మ. 12-00 గం.ల తరువాత జారీచేయబడవు. ధరావత్తుసొమ్ము చెల్లింపుకు ఆఖరుతేది 25-2-91 మ.3-00 గం.కు ధరావత్తుసొమ్ము జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును. టెండరుఫారాలు బదిలీచేయబడవు. శాశ్వతధరావత్తుసొమ్ము కలిగియున్న వారు చెల్లుబాటువత్రం జిరాక్స్ కాపీని నిదర్శనంగా జతచేయవలెను. ఇఎండి/ఎస్ఇఎంపి/ఐటిసిసి/అనుభవం/సాల్వెన్సీ సర్టిఫికేట్ దొరకనిపక్షంలో టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.

టెండర్లు క్రింది సంతకందారుని కార్యాలయంలో 27-2-91 మ.3-30 గం.లకు తెరువబడును. టెండర్లు తెరుచునుసమయంలో ఎవరైనా టెండరుదారులు హాజరుకాగోరినచో హాజరుకావచ్చును.

ఒకవేళ ఏదేని ఇతర కారణాలవల్ల 27-2-91 సెలవుదినమైన పక్షంలో టెండర్లు మరునటిపనిదినమున అదే వేళలకు తెరువబడును.

గమనిక:

ఐటంలు 1, 2, 3,లకు

1)(4) మరియు 1.9 స్పెసిఫికేషన్ల కనుగుణంగా రాతికంకర నమూనాలు జతపరచని టెండర్లు పూర్తిగా తిరస్కరింపబడును.

2) టెండర్లు తెరుచుటకు నిర్ణయించబడిన తేదీ మరియు సమయం తరువాత పంపబడిన రాతికంకర నమూనాలు అంగీకరించబడవు.

3) పై గమనిక 1 క్రింద రాతికంకరను దాఖలుచేయు టెండరుదారులు గమనించవలెను. ఇంతకుమునుపటి సందర్భాలలో టెండర్లు అగ్రిమెంటు విషయంలో దాఖలు చేయబడిన రిఫరెన్సులు పరిగణించబడవు.

4) రాతికంకర నమూనాలు శ్రేణిని నిర్ణయించుటకని సైజులకొరకు కాదని టెండరుదార్లుగ మన్నించవలెను.

5) సాధారణంగా నమూనాలు సంబంధిత క్వారీ యొక్క రాతిశ్రేణిని తెలుపవలెను. ఒకవేళ ఒక క్వారీలో ఒక రాతిశ్రేణి కంటే ఎక్కువ టెండరుదార్లు వాటిని ఒకే సీసాలో కలిపేకంటే వివిధ శ్రేణుల రాతి వివరాలను విడిగా దాఖలుపరచి టెండరు ప్రకటన యొక్క ఐటంలు 1, 2 మరియులకు గమనించవలెను.

6) టెండరుదార్లు రాతికంకర నమూనాలను ఒక్కొక్క రకాన్ని పనులకు అవసరమైన రాతికంకరను సుమారు 0.0035 సె.మీ.(1/8/cft)లను మూడు వెడల్పాటి మూతులుకలిగిన సీలువేసిన గాజుసీసాలలో టెండరుదార్లు విరు నామా మరియు టెండరు నోటీసునం. రిఫరెన్సులు మరియు తేదీ సెక్షన్ రాతికంకర నమూనాలు తెలుపు దాఖలు చేయవలెను. రాతికంకర నమూనాల జతచేయని టెండర్లు అంగీకరించబడవు.

డివిజనల్ రైల్వేమేనేజర్, పర్స్
ఎస్‌సిరైల్వే/గుంతకల్

PUB 678/90-91.

దేశాన్ని ముందుకు నడిపేది సంపూర్ణ అక్షరాస్యత

నంద్యాల, జనవరి 25:(నవవార్త)

తీవ్రవాదం, మతోన్మాదాల నుండి దేశాన్ని గట్టెక్కించడానికి నిరక్షరాస్యతను సంపూర్ణంగా రూపుమాపి అక్షరాస్యతను సాధించడమొక్కటే మార్గమని భారత జనవిజ్ఞానసమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జి.సి. అక్కిరెడ్డి అన్నారు.

కర్నూలుజిల్లా అక్షరాస్యత సమితివారు ఇటీవల స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో శ్రీ అక్కిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోని దాదాపు 2వందల దేశాలలో ఉన్న మొత్తం నిరక్షరాస్యులలో 50శాతం మంది నిరక్షరాస్యులు ఒక్క మనదేశంలోనే ఉన్నారని, మనదేశంలో కేవలం 36శాతం మంది మాత్రమే అక్షరాస్యులు ఉన్నారని, కాని మనరాష్ట్రంలోని అక్షరాస్యతసంఖ్య 29శాతం మాత్రమేనని అందులోను మనరాష్ట్రంలోని మహిళలలో కేవలం 19శాతం మాత్రమే అక్షరాస్యులు ఉన్నారని ఆయన అన్నారు.

విద్యతో ప్రతి అంశానికి ముడిపడి వుందని అక్షరాస్యులు ఎక్కువగా ఉన్నా దేశం జాతీయ ఆదాయం ఎక్కువగా ఉంటుందని, ప్రజాస్వామ్యం మనగా లన్నా, ఉత్పాదకత పెరగాలన్నా విద్యావంతులు అభివృద్ధి చెందాలని మానవవనరులను ఉపయోగించలేని దేశంకు మనుగడ వుండదని ఆయన అన్నారు.

ఇరాక్‌నుండి మిగతా రష్యన్ల తరలింపు

మాస్కో, జనవరి 25:

ఇరాక్‌లో మిగిలివున్న 100 మంది కిపైగా రష్యన్లను అక్కడినుండి తరలించేందుకు సోవియట్ అధ్యక్షుడు శ్రీ గోర్బచేవ్ ఉత్తర్వు చేశారు.

ఇస్రాయల్‌తోసహా పశ్చిమాసియా,గల్ఫ్ దేశాలనుండి సోవియట్ పౌరులను ఖాళీ చేయించి తీసుకవస్తున్నట్లు సోవియట్ విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ విటాలిదుర్కిన్ చెప్పారు.

సినీనిర్మాత మృతి

కోజికోడ్, జనవరి 25:

ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాత- దర్శకుడు శ్రీ పద్మరాజన్ గుండెపోటుతో 24న చనిపోయారు. ఆయన వయస్సు 52ఏండ్లు. ఆయన తాజాచిత్రం 'అన్ జాన్‌గంధర్వన్' నగరంలోని థియేటర్లలో ప్రదర్శిస్తున్నారు.

"లాట్వియాలో రక్తపాతం జరగవచ్చు"

స్టాక్‌హోమ్, జనవరి 25:

లాట్వియాలో ఆదివారం సోవియట్ సైనికదళాలు జరిపిన కాల్పులు గురించి ప్రస్తావిస్తూ లాట్వియన్ విదేశాంగమంత్రి జనిస్ జర్‌కన్స్ అర్ధరాత్రికి దిగాలో రక్తపాతం జరగవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు.

స్వీడన్ పర్యటనలో ఉన్న జర్‌కన్స్ ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు. లాట్వియన్‌లో నియంతృత్వాన్ని పునరుద్ధరించడానికే ఇట్లా ఈ చర్య తీసుకుందని ఆయన విమర్శించారు.

రష్యా దాడిలో అయిదుగురు మరణించడంపట్ల స్వీడన్ ప్రధాని ఇంగవార్ కార్ల్‌సన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. మానవ జీవితంపై రష్యా బహిరంగంగా, క్రూరంగా దాడిచేసిందని ఆయన ఆరోపించారు. ముందు జరగబోయే పరిణామాలకు రష్యాయే బాధ్యతవహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

EDUCATIONAL

కరస్పాండెన్స్ ద్వారా డాక్టర్లుకండి. వివిధ మెడికల్ కోర్సులు ఆర్. ఎం.పి./ఫార్మాసిస్ట్, డిగ్రీలు, డిప్లమోలు. వివరములకు Principal, J.E.H. Medical College & Hospital, Yaurpur, Patna-1 (Bihar)కి వ్రాయండి.

దక్షిణ మధ్య రైల్వే

ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్

గుంతకల్ డివిజన్

టెండరునోటీసు

నెం.887 తేది:7-1-91

ఈ క్రింది పనులకుగాను లంప్సం/పర్సంటేజ్ రేటు పద్ధతి పైన సీలు వేసిన టెండర్లు క్రింది సంతకందారునికే 20-2-91 మ.3-00 గం.ల వరకు కోరబడుచున్నవి.

వ. నం. (1)	పనివివరణ (2)	అంచనా విలువ రూ. (3)	ధరావత్తు సొమ్ము రూ. (4)	పూర్తికి కాలం (5)
1)	Pakala Sub-Division - Provision of 113mm. dia bore wells on platforms - one at each Stations at Damalacheruvu, Pulicherla Kalikiri, Vayalpadu, Bathulapuram, Tanakallu, Kadiri, Kalasamudram, Mal-Kavemala, Muktapuram, Chinnekuntapalli, Bommasamudram, Ramapuram, Peyanapalli, Chittoor, Panapakam, Chandragiri and 6 Nos. at Pakala i.e., total 23 Nos.	4,14,000/-	10,400/-	6 Months
2)	Nandyal sub - Division - Provision of 113mm. dia bore wells on Platforms one at each Station at Maddikera, Tuggali, Pendekallu, Malkapuram, Betamcherla, Krishnmmakona, Chalama, Krishtamsettipalli,and Dronachelam = 3 Nos., Rangapuram = 2 Nos. and Nandyal = 4 Nos. i.e., Total 17 Nos.	3,05,100/-	7,700/-	5 Months
3)	PWI/Kadiri Section (MG) Carrying out ancillary works like re-aligning the rails, levelling, packing, lifting etc., in connection with welding of Rail Joints in Cess/In situ by SKV/Alumino Thermic Process between Dharmavaram and Mudigubba Stations from Km. 0/12 to 23/10	1,67,000/-	4,200/-	12 Months
4)	PWI/Kaligiri Section (MG) Carrying out ancillary works re-aligning the rails, levelling, packing, lifting etc., in connection with welding of Rail Joints in Cess/In situ by SKV/Alumino Thermic Process between Chintaparti and Pulicherla Stations from Km. 166/6 to 186/6	1,48,000/-	3,700/-	12 Months
5)	PWI/Pakala Section (MG) - Carrying out ancillary work like realigning the Rails levelling, packing, lifting etc., in connection with welding of Rail joints in Cess/In situ by SKV/Alumina Thermic process between Pakala and Chandragiri Stations from Km. 02/11 to Km. 89/11 (Total five only)	2,16,000/-	5,400/-	12 Months

టెండరుఫారం ఒక్కింటికి రు.106.05 (రూపాయలు ఒక వంద మరియు ఆరు మరియు పైసలు అయిదు మాత్రమే)లను డివిజనల్ క్యాషియర్(పే)/దక్షిణ మధ్య రైల్వే/గుంతకల్ లేదా దక్షిణ మధ్య రైల్వేకి చెందిన ఏ స్టేషన్ మాస్టర్‌కైనా చెల్లించి ఈ క్రింది సంతకందారుని నుండి పొందిన నిర్ణీత ఫారములందే ఉండవలెను. మరియు ఆ మీదట పొందిన నగదు రసీదును టెండరు ఫారం అభ్యర్థనకు జతచేసి పంపవలెను.

ఒకవేళ టెండరు ఫారం రిజిష్టర్డ్ పోస్టు ద్వారా పొందగోరు పక్షంలో రిజిస్టర్డ్ పోస్ట్ విత్ అక్నాలెడ్జిమెంట్ ఛార్జీల క్రింద అదనంగా రు. 25/- (రూపాయలు ఇరవై అయిదు మాత్రమే)లను చెల్లించవలసి యుండును. ఏ పరిస్థితులలోను టెండరు ఫారం ఖరీదు తిరిగి యివ్వబడదు.

టెండరు ఫారాల 18-2-91 నాడు మ.12 గం.ల తరువాత జారీ చేయబడవు. ధరావత్తుసొమ్ము చెల్లింపుకు 18-2-91 మ.3-00 గంటలకు ఆఖరు తేది ధరావత్తు సొమ్ము జతచేయని టెండరు పూర్తిగా తిరస్కరించబడును. టెండరు ఫారములు బదిలీ చేయబడవు. శాశ్వత ధరావత్తు కలిగిన టెండరుదారుల విషయంలో వారి చెల్లుబాటు పత్రం జిరాక్స్ కాపీను నిదర్శనంగా దాఖలు చేయవలెను. ఇ.ఎం.డి./ఎస్.ఇ.ఎం.డి/ఐ.టి.సి.సి/అనుభవం/సాల్వెన్సీ సర్టిఫికెట్ లేనిపక్షంలో టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.

టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో 20-2-91 మ.3-30 గంటలకు తెరువబడును. టెండర్లు తెరుచు సమయంలో ఏ ఒక్క టెండరుదారుని టెండర్లు తెరుచు సమయంలో హాజరుకాగోరినచో హాజరుకావచ్చును. ఏ కారణముల చేతనైనా ఒకవేళ 20-2-91 సెలవుదినమైనపక్షంలో టెండర్లు మరునటి పనిదినమున అదే వేళలలో తెరువబడును.

(సం)డివిజనల్ రైల్వే మేనేజర్(పర్స్),
దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్.

PUB 680/90-91.

కర్నూలుతాలూకా ఎ.పి.ఎస్టీవోల సంఘం నిర్వహించిన 'జిమ్‌కాన్‌గేము ఇవెంట్' ఆటలో ద్వితీయబహుమతి పొందిన కర్నూలుజిల్లా జాయింట్‌కలెక్టర్ శ్రీ సి.పునేటాకు బహుమతిప్రధానం చేస్తున్న రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు శ్రీ టి.జి.వెంకటేష్.

ఎస్టీవోలకు క్రీడాపోటీలు ముఖ్యం

కర్నూలు, జనవరి 25::(నవవార్త)

పోలీసు స్పోర్ట్సు మీటు మోస్తరుగా ప్రతినంవత్సరం చివరిమాసంలో కర్నూలుజిల్లా స్థాయిలో ఎస్టీవోల మధ్య క్రీడలు నిర్వహించాలని కర్నూలుజిల్లా ఎస్.పి. శ్రీ పి.చంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ టి.జి. వెంకటేష్, జాయింట్ కలెక్టర్ శ్రీ పునేటాలు ఎ.పి. ఎస్టీవోల కర్నూలుతాలూకా సంఘం నిర్వహించిన క్రీడలు, ఆటల ముగింపు సమావేశంలో సూచించారు. ఉద్యోగులు ఒకరి కష్టసుఖాలు ఒకరు తెలుసుకొనేందుకేగాక వారిమధ్య సంఘీభావం, సమైక్యతలను పెంపొదిస్తాయన్నారు. కర్నూలు తాలూకాస్థాయి నుండి జిల్లాస్థాయికి విస్తరింపచేస్తే తమ పూర్తి సహాయసహకారాలు అందిస్తామన్నారు. సమావేశానికి జాయింట్‌కలెక్టర్ శ్రీ పునేటా అధ్యక్షతవహించారు. ముఖ్యఅతిథిగా ఎస్.పి. శ్రీ పి. చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు. క్రీడలు ఆటల విజేతలకు శ్రీ వెంకటేష్ బహుమతులు అందచేశారు.

మారుమూల గ్రామాల్లోని బలహీన వర్గాల సంక్షేమానికి కృషిచేయాలని జాయింట్‌కలెక్టర్ శ్రీ పునేటా కోరారు. ప్రభుత్వం అన్నిశాఖల్లోని ఉద్యోగులు ప్రజల సంతృప్తికొరకై పాటుపడాలన్నారు. తాలూకాస్థాయి ఎస్టీవోలక్రీడల్లో 400మంది పురుషులు, 60మంది స్త్రీలు పాల్గొనడంపట్ల హర్షం వెలిబుచ్చారు. జిల్లాలోని అన్నిస్థాయిల్లో ఈ క్రీడలు అవసరమన్నారు.

కుల, మత, వర్గ, ప్రాంత, భాషా, హోదా విభేదాలు లేకుండా ముందుకు పయనించేందుకు మిగతా కార్యక్రమాల కంటే క్రీడలు, ఆటలు దోహదపడతాయని రాష్ట్ర ఫుట్‌బాల్‌సంఘం అధ్యక్షుడు శ్రీ టి.జి.వెంకటేష్ అన్నారు.

యుద్ధంపై వాషింగ్టన్‌లోనిరసన

వాషింగ్టన్, జనవరి 25::

గల్ఫ్‌లో జరుగుతున్న భీకర పోరుపట్ల అమెరికా ఇరాక్‌తో యుద్ధానికి తలపడడంపట్ల, వాషింగ్టన్ ప్రజలలో ఎక్కువమంది నిరసన వ్యక్తం చేస్తున్నారు. వాషింగ్టన్‌లో జరిపిన సర్వేలో 44 శాతం మంది మాత్రమే గల్ఫ్‌యుద్ధానికి మొగ్గుచూపారు. అమెరికా వ్యాప్తంగా వాషింగ్టన్ పోస్ట్ జరిపిన ఓటింగ్‌లో 75 శాతం ప్రజలు యుద్ధాన్ని నిరసించినట్లు తేలింది. నల్లజాతీయులు ఈ యుద్ధంలో అమెరికాకు అనలు మద్దతు ఇవ్వడంలేదు.

వాషింగ్టన్‌లో నల్లజాతీయులు 60 శాతం మంది యుద్ధాన్ని నిరసించారు. 61 శాతం మంది తెల్లవారు యుద్ధానికి మద్దతునిచ్చారు.

అమెరికా ప్రజలలో ఎక్కువమంది యుద్ధాన్ని విరమించి, అమెరికా ప్రభుత్వం నడ్డాం హౌస్సెస్‌తో చర్చలు జరపాలని కోరారు. మరోప్రక్క వైట్‌హౌస్ ముందు అనేకమంది ప్రజలు యుద్ధానికి నిరసన ప్రదర్శన కొనసాగిస్తూనే వున్నారు.

కోట్లవిలువైనవెండి బంగారంస్వాధీనం

న్యూఢిల్లీ, జనవరి 25:

ఈనెల ప్రారంభదశలో కస్టమ్స్ అధికారులు 10.54 కోట్ల రూపాయల విలువైన 14.39 టన్నుల వెండిని, 4.25 కోట్ల విలువైన 119 కి.గ్రా.ల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే స్మగ్లింగ్ నిరోధకశాఖలవారు 6.95 కోట్ల రూపాయలవిలువైన వివిధరకాల వస్తువులను స్వాధీన పరుచుకున్నారు.

'గల్ఫ్'యుద్ధం హాలివుడ్ ఇతివృత్తంగా సినిమాలు

న్యూయార్క్, జనవరి 25:

గల్ఫ్‌యుద్ధం మూలంగా ప్రయోజనాలు పొందాలని హాలివుడ్ సినీనిర్మాతలు తంటాలుపడుతున్నారు. ఇరాకీలను విలన్లుగా చూపే సినిమాలు తీయదలిచారు. ఇప్పటికే నిర్మాణంలోవున్న సినిమాలకు 'గల్ఫ్' రూపం యిస్తున్నారు. 'షీల్డ్ ఆఫ్ ఆనర్' చిత్రం పేరును ఏడారి తుఫానుగా మార్చేశారు. 'సీత' చిత్రం పేరు 'డిసర్ట్‌షీల్డ్' అని మార్చారు.

ఇంకా పెక్కుచిత్రాలలో అరబ్‌లను దురాక్రమణదారులుగా చూపుతున్నారు.

బందీలుగా పైలట్లు?

బాగ్దాద్, జనవరి 26::

శత్రుదేశాలకు చెందిన మరో 13 వైమానికఇంజ్రాలను ఛేదించినట్లు ఇరాక్ సైనికాధికారి ఒకరు తెలిపారు. వేర్వేరు శత్రుదేశాలకు చెందిన అనేకమంది పైలట్లను బందీలుగా పట్టుకున్నట్లు ఆ అధికారిని ఉటంకిస్తూ ఇరాకీ వార్తాసంస్థ పేర్కొంది.

కువైట్‌పై వైమానికదాడి చేసినప్పుడు ఒక పౌరుడు మరణించగా, ఒకమహిళ, ఒకపసికందుతోసహా 11మంది గాయపడినట్లు వార్తాసంస్థ తెలిపింది. ఇరాక్‌వద్ద వందలాది క్షిపణులు ఉన్నాయని తూర్పు సౌదీఅరేబియా, రియాద్‌లపై క్షిపణులను ప్రయోగించిన లాంచర్లు తిరిగి వాటి స్థావరాలకు క్షేమంగా చేరుకున్నాయని ఆ అధికారి వివరించారు.

పద్మభూషణ్ అవార్డు తిరస్కృతి

న్యూఢిల్లీ, జనవరి 25::

పద్మభూషణ్ అవార్డ్‌ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చివేయాలని పౌరహక్కుల నాయకుడు ఇంద్రమోహన్ నిర్ణయించుకున్నారు. గత ఏడాది శ్రీ ఇంద్రమోహన్‌ని ప్రభుత్వం పద్మభూషణ బిరుదు ఇచ్చి సత్కరించింది.

దేశ వ్యాప్తంగా మానవహక్కుల అణచివేత ఎక్కువవుతోందనీ, పేదలు, బలహీనవర్గాల ప్రజానీకం అణచివేతకు గురవుతున్నారనీ అందువలన ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఎల్.టి.టి.ఇ.చేతిలో 25మందిహతం

కొలంబో, జనవరి 25:

తమిళ తిరుగుబాటుదారులు బుధవారం ఒక సింహళ గ్రామంపై దాడిచేసి 25 మందిని చంపివేశారు. మరణించినవారిలో 13 మంది పిల్లలు కాగా, ఏడుగురు మహిళలు ఉన్నారు.

కువైట్ చమురుబావులుధ్వంసం

వాషింగ్టన్, జనవరి 25:

ఇరాక్ కువైట్‌ని ఆక్రమించుకున్న తరువాత అల్‌వాఫ్రా ప్రాంతంలో అయిల్‌బావులు ధ్వంసం చేసిందని అమెరికా సైనికాధికారి తెలిపారు.

ఆప్రాంతంలో బాంబులువేసి అంధకారం చేయాలని ఇరాకీదళాలు ప్రయత్నిస్తున్నాయని రియాద్‌లో అమెరికా సైనికాధికారి మేజర్‌మాక్‌బాలోడ్ తెలిపారు.

చమురుబావుల నుంచి వల్లటిపొగలు వస్తున్న ఫోటోలను ఫోటోగ్రాఫర్లు చూపిస్తారని బాలోడ్ తెలిపారు. ఇరాకీదళాలు నాశనంచేసిన చమురు బావులు, వాటినిల్చిన ఫోటోలు తాము చూసినట్లు ఆయన తెలిపారు.

పంజాబ్‌లో ఏడుగురిహతం

చండీఘర్, జనవరి 25.

పంజాబ్‌లో బుధవారంరాత్రి నుంచి వేరువేరు సంఘటనలలో ఒక ఉగ్రవాది తోసహా ఏడుగురు మరణించారు.

లూధియానాజిల్లాలో ఉగ్రవాదులు తమ సహచరుడైన ఒకవ్యక్తిని కాల్చిచంపారు. రోపార్‌జిల్లాలో ఉగ్రవాదులు గురుచరణ్ సింగ్, గురుబచన్‌సింగ్ అనే ఇద్దరు వ్యక్తులను కాల్చిచంపారు.

మరో సంఘటనలో ఉగ్రవాదులు బటాలా జిల్లాలోని బహదూర్‌పురా గ్రామం నుంచి ఒకవ్యక్తిని కిడ్నాప్‌చేసి అనంతరం భుల్లార్ గ్రామంవద్ద అతనిని చంపివేశారు.

లూధియానాజిల్లాలో పంచాయతీస భ్యుడు హరిసింగ్ మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. ఆయనను ఉగ్రవాదులు రెండురోజుల క్రితం కిడ్నాప్ చేశారు.

ఇదిలా ఉండగా అమృత్‌సర్-జలంధర్ రైల్వేలైనుపైగల తంగ్రా, బుటారి రైల్వేస్టేషన్ మధ్య శక్తివంతమైన బాంబుపేలుడు సంభవించి కొంతమేరకు రైల్వేట్రాక్ ధ్వంసమైంది.

10రోజుల్లో కీలక ఆయుధాల తగ్గింపు ఒప్పందం

వాషింగ్టన్, జనవరి 25:

కీలక ఆయుధాల తగ్గింపుపై అగ్రరాజ్యాల ఒప్పందం 10రోజుల్లో ఖరారు అవుతుందని సోవియట్ ప్రతినిధి శ్రీ అలెక్సీ ఒబుకొవ్ చెప్పారు.

అమెరికా ప్రతినిధివర్గంతో సంప్రతింపులు జరిపేందుకు ఆయన నిన్న యిక్కడకు వచ్చారు. ఒప్పందం[illegible] కునే విషయంలో రెండుదేశాలు చాలా సన్నిహితమయ్యాయని శ్రీ ఒబుకొవ్ అన్నారు.

మాస్కోలో ఫిబ్రవరి 11-13 తేదీలలో జరిగే అధినేతల సమావేశంలో శ్రీ బుష్, శ్రీ గోర్బచేవ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేస్తారని తెలుస్తోంది.

రవీంద్రభారతిలో కూచిపూడి ప్రదర్శిస్తున్న బేబి "రాగసుధ"

బేబి "రాగసుధ" నాట్యం

కూచిపూడి నాట్యంతో, తిల్లానాతో నృత్య రసజ్ఞులందరినీ మైమరపించి ప్రముఖులచే మన్ననలు పొందిన బేబి "రాగసుధ" శ్రీ భాగవతుల సీతారామ నాట్యాచార్యుల శిష్యురాలు. గత నాల్గు సంవత్సరాల నుండి ఇప్పటి వరకూ ముప్పైకిపైగా విజయవాడ, హైదరాబాద్ వంటి ప్రాంతాలలో నృత్య ప్రదర్శనలివ్వడమే కాకుండా టి.వి.లో ప్రదర్శనలిచ్చి గుర్తింపు పొందిన బేబి రాగసుధ రవీంద్రభారతిలో చేసిన నాట్యం ఆనందభరితం. శ్రీ రాజీకుమార్ ఆనందభైరవిరాగంలో, ఆదితాళంతో కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించారు. బాలగోపాల రాగం, మోహన్‌రాగంలో తన నృత్యాన్ని ప్రేక్షకులకు కన్నుల పండుగ చేశారు.

1986లో బంగారు పతకాన్ని అందుకున్న నృత్యమాదామణి కుమారి సీ.హెచ్ విజయలక్ష్మి కూచిపూడిరీతిలో నర్తించి నభికులందరినీ ఆకట్టుకొన్నది. మొదటి అంశంగా "కొలువైవున్నాడే దేవదేవుడు" అనే నృత్య ప్రదర్శనలో ప్రేక్షకులకు కన్నుల పండుగ చేసింది. ఈ కళాకారిణి టి.వి.లో ఏ. గ్రేడ్ ఆర్టిస్టు. తదుపరి అంశంగా కృష్ణజననశబ్దం, మోహనరాగం, ఆదితాళం ప్రదర్శించింది.

కల్చరల్ రిపోర్టర్

IN THE COURT OF THE ADDITIONAL CHIEF JUDGE-CUM-I ADDITIONAL SPECIAL JUDGE IN SPE & ACB CASES: CITY CIVIL COURT AT HYDERABAD

O.P. No. 1274/90

Between:

Smt. Ganti Bhanumathi W/o. Late G.Narayana Murthy, Aged about 38 years, Occ:Private Service presently residing at 280-B, Pocket 2, Trilokpuri, Mayur Vihar, NEW DELHI –Petitioner

(Mother and natural guardian of Kum. G.Subhangini and Master G.Munish Narayan

AND

All Concerned –Respondents

To Whomsoever concerned

NOTICE

The General Public are hereby informed that the petitioner has filed a petition under sec.8(2) of Hindu Minority and Guardianship Act, 1956 R/W Sec. 31(2) to Sec. 31(4) of Guardians and Wards Act, 1890 for permission to alienate the undevided shares of minors Kumari subhagini and Master Munish Narayan i.e. 1/15 share each (24.2 sq. yds each) in premises bearing No. 1-10-135, Ashoknagar Colony, Hyderabad.

The above matter stands posted to 22.2.1991 at 10.30 AM for objections, if any, by the public.

(BYORDEROFTHECOURT)

Vijaya Kumar Herur,
Counsel for Petitioner,
3-4-249/1,First Floor,
Lane Adjacent to
Venkataramana Theatre,
Kachiguda,
Hyderabad-500027



శుక్రవారం ప్రార్థనల అనంతరం మక్కామసీదు వద్ద గల్ఫ్‌యుద్ధానికి వ్యతిరేకంగా ముస్లిం సోదరుల నిరసన ప్రదర్శన

శవాలగుట్టలు తేలినఇరాకీనగరం

అమ్మాన్, జనవరి 25:

అమెరికా, బహుళపక్ష సైన్యాలు ఇరాక్‌ను చుట్టుముట్టి బాంబుల వర్షం కురిపిస్తున్న ఈ తరుణంలో కువైట్ ఇదూక్ ప్రాంతాలలో అనేకమంది పౌరులు ముఖ్యంగా పిల్లలు చనిపోయినట్లు, యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న అనేకమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డజన్ల కొద్ది పౌరులు చనిపోయి గుట్టలుగా పడివున్నారని, కొంతమంది కాళ్లు, చేతులు తెగిపోయి అతి నిస్సహాయ స్థితిలో వున్నారని, రక్తపు మడుగులు ప్రవహిస్తున్నాయని ఒక ఆఫ్రికా విద్యార్థి శుక్రవారంనాడు అమ్మాన్‌కి చేరుకుని తను చూసిన సంఘటనలు వివరించాడు. ఇరాక్ ఉత్తరప్రాంతంలోవున్న కిర్కుక్ నగరంలో గత శనివారం, ఆదివారం బాంబుల వర్షం కురిసిందని, ఆ ప్రాంతంలోనే అతిపెద్ద చమురు కేంద్రం వుందని ఆ విద్యార్థి తెలిపాడు. అమ్మాన్‌కు చేరిన మరో శరణార్థుల బృందం తమ చేదు అనుభవాలను వివరిస్తూ, బాంబుల దెబ్బకు ఎక్కువ సంఖ్యలో పౌరుల నివాసభవనాలు, ఆహార తయారీశాలలు పూర్తిగా కూలిపోయాయని, ఎక్కువమంది పిల్లలు చనిపోయారని బృందం సభ్యులు వివరించారు.

కిర్కుక్ నగరం పూర్తిగా దెబ్బతినిపోయిందని అనేకమంది తెలిపారు. బాంబులు పడుతున్న తరుణంలో తాము నేలమాళిగలో తలదాచుకుని వున్నామని, అమ్మాన్‌కు చేరుకున్న కొంతమంది విద్యార్థినులు తెలిపారు,

కటకటాల వెనక 'చోరీబాబు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25:

ఘరానాదొంగ చోరీబాబు(25)ను బేగంపేట పోలీసులు శుక్రవారం సాయంత్రం అరెస్టు చేసి అతని వద్దనుంచి రివాల్వర్‌ను స్వాధీనపర్చుకున్నారు.

బేగంపేట పోలీసు ఇన్‌స్పెక్టర్ కరుణవీర్‌సన్నా కథనం ప్రకారం చోరీబాబు అనేక దొంగతనాల కేసులతో సంబంధం వుంది. సాధారణంగా కారు దోపిడీ రికార్డులను దొంగిలిస్తూ వుంటాడు. అయితే గతంలో ఒక మాజీశాసనసభ్యుని ఇంట్లో రివాల్వర్ దొంగిలించినట్లు నిందితుడు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. నిందితుడు బేగంపేట రసూల్‌పురాలో ఉన్నట్లు సమాచారం అందడంతో బేగంపేట డిటెక్టివ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ సంతోష్‌కుమార్ పర్యవేక్షణలో కానిస్టేబుళ్ళు శ్రీ నర్సింహం, శ్రీ రమణారెడ్డిలు ప్రాణాలకుకూడా తెగించి నిందితుని స్థావరంపై దాడి చేసి రివాల్వర్‌తోనే అతనిని అదుపులోకి తీసుకున్నారు.

ఇరాక్‌చేతిలో 14విమానాలుపతనం

బాగ్దాద్, జనవరి 25:

ఇరాక్ 14 విమానాలను కూల్చి వేసినట్లు శుక్రవారం ప్రకటించింది. వీటిలో యుద్ధవిమానాలు, కొన్ని బహుళపక్షాలు ప్రయోగించిన మిసైళ్లుకూడా వున్నాయి.

ఈ విమానాలను పతనం చేయడానికి మాకు దైవ సహకారం, దేశభక్తితో మెలుగుతున్న సైనికవీరులే కారణమని ఇరాక్ మిలటరీ అధికారి తెలిపారు.

యుద్ధకాలుష్యంభయానకం!

వాషింగ్టన్, జనవరి 25:

గల్ఫ్‌యుద్ధం మూలంగా కువైట్ చమురుప్రాంతాలు అదుపుచేయడానికి వీలుకానివిధంగా అత్యంత భయానకదృశ్యంగా మారవచ్చని, పైగా ఆ ప్రాంతం పరిశ్రమలకు, వాతావరణానికి చాలా హాని కలిగించవచ్చని శాస్త్రవేత్తలు, చమురు విషయాల ప్రవీణులు భావిస్తున్నారు. ఇటీవల ఎల్-వఫ్రా చమురుక్షేత్రాలపై జరిగిన బాంబుదాడులు అమెరికన్ ప్రజీణులకు చాలా ఆందోళన కలిగించింది. సింధుశాఖలో మంటలు రేగినా చమురు పైకి చిమ్ముతున్నా వినాశకర ఫలితాలు సంభవమని సూచించారు. ఆ ప్రాంతపు ఆర్థికవ్యవస్థకే ప్రమాదం తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని అభిప్రాయపడుతున్నారు.

చమురునిల్వలు పారించుకుపోతాయని, చేపలపరిశ్రమ, వ్యవసాయపరిశ్రమలు నాశనం కాగలవని, త్రాగునీరు పరిశుభ్రపరచే కర్మాగారాలపై హానికరమైన పరిణామాలు కలుగవచ్చని హెచ్చరించారు.

కార్నెల్ విశ్వవిద్యాలయ ఆచార్యులు శ్రీ కారల్ శాసన్ ఉష్ణోగ్రత బాగా పడిపోయి ఆ ప్రాంతంపైనే గాక మొత్తం ప్రపంచంపైనే ప్రభావం చూపవచ్చన్నారు.

చమురు కాలిపోతుంటే లేచే పొగలు సూర్యకిరణాలనే అడ్డుకోగలవని, ఉష్ణోగ్రత 20 డి. సెల్సియస్‌కి పడిపోవచ్చని శ్రీ శాసన్ శ్రీ రిచర్డ్‌టర్కో సూచించారు. ఇండోనేషియాలో 1915లో టంబోర్ అగ్నిపర్వతం ప్రేలినప్పుడు చలి గాడ్పులు వీచి ఐరోపాలో అమెరికాలో పంటలు నష్టపోయిన సందర్భం శ్రీ టర్కో ఉదహరించారు. కువైట్‌లో 300 చమురుబావులలో మందుగుండు పేర్చివుందని, 3వేల బారెల్స్ చమురు మండిపోతుందని, ఫలితంగా పొగ చాలా దట్టంగా అలుముకుంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. సూర్యుని హానికరమైన అల్ట్రావయొలెట్ కిరణాల తాకిడి నుంచి భూమిని కాపాడే "పొర" దెబ్బతింటే ప్రపంచంలో చేడిమి హెచ్చుతుందని భావిస్తున్నారు.

అయితే అమెరికన్ ఆయిల్ ఇన్‌స్టిట్యూట్ ప్రవీణుడు శ్రీ సేన్ కన్నాటన్ మాత్రం వూహించినంతగా నష్టం వుండకపోవచ్చన్నారు. చమురు నౌకలను గల్ఫ్ జలాలకు చాలాదూరంలో వుంచడం యిందుకు ఆధారంగా పేర్కొన్నారు. ఇరాన్-ఇరాక్ యుద్ధంలో ఏడు చమురుక్షేత్రాలు రెండేండ్లపాటు మండిపోయిన సందర్భాన్ని వారు ప్రస్తావించారు. వాషింగ్టన్‌లోని పర్యావరణ ప్రవీణులబృందం అప్పటి భీభత్సం మూలంగా సముద్రగర్భ సంపద, జలచరాలు నాశనమైపోయాయని తెలిపింది.

చమురుకోసం తంటాలుపడితే పేలాది అమెరికన్, ఇరాకీ తదితర పౌరులు ప్రాణాలు గోల్పోకతప్పదని "గ్రీన్‌పీస్" ప్రతినిధి శ్రీ పీటర్ డిక్సెల్లా స్పష్టం చేశారు.

ఇరాక్‌కుమద్దతుగా ఈజిప్ట్ ప్రజానీకం

న్యూయార్క్, జనవరి 25:

ఈజిప్ట్‌లో ఒక వర్గం ప్రజానీకం ఇరాక్‌కు మద్దతు పలుకుతున్నట్లు న్యూయార్క్ టైమ్స్ తెలిపింది.

ఇరాక్‌కి వ్యతిరేకంగా ఈజిప్ట్ అధ్యక్షుడు ప్రచారం చేయడంవల్ల ఈజిప్ట్‌లో ఒక వర్గం ప్రజానీకం నిరసించడంలోనే వారి ఇరాక్ మద్దతు తెలుస్తున్నట్లు టైమ్స్ పేర్కొంది.

ఈజిప్ట్‌లో ప్రజలు, ఇరాక్‌కి మద్దతు నిస్తూ ప్రదర్శనలు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తారేమోనని, ప్రభుత్వం, విద్యా సంస్థలకు సెలవులు పొడిగించిందని అయినా అనేక విద్యార్థి బృందాలు, ఇతర ప్రజానీకం ఆందోళనలకు పూనుకోవచ్చని తెలుస్తోంది.

గల్ఫ్‌యుద్ధగిరాకీ పెంచుకున్నస్వీడన్ ఆయుధకంపెనీలు

స్టాక్‌హోమ్, జనవరి 25:

గల్ఫ్ యుద్ధం కారణంగా స్వీడన్‌లో ఆయుధాలు తయారు చేసే కంపెనీలకు కుప్పతెప్పలుగా ఆర్డర్లు వచ్చిపడి వారి కంపెనీలకు గిరాకీ పెరిగిపోయింది. అమెరికా బహుళపక్ష సైనిక సభ్యులందరూ ఈ కంపెనీల ఖాతాదార్లుగా వున్నారు.

ఈ తరుణంలో బోఫోర్స్ ఫిరంగులకు ఎంతో గిరాకీ వుంది. నిజానికి స్వీడన్ ఎగుమతుల విధానాల ప్రకారం ప్రస్తుతం వున్న బోఫోర్స్ కేసు వ్యవహారదృష్ట్యా, ఏ పార్టీకి ఆయుధాలు సరఫరా చేయకూడదన్నప్పటికీ, అమెరికా ఆశీస్సులతో బోఫోర్స్, ఇతర ఆయుధాలను సరఫరా చేస్తున్నారు.

బహుళ పక్షసైనిక చర్యలో స్వీడన్ కూడా భాగం వంచుకున్నందున స్వీడన్ పార్లమెంట్ ఆయుధాల కంపెనీలకు అనుమతి ఇచ్చి వుండవచ్చని తెలుస్తోంది.

ఇజ్రాయల్ కుగోర్బిబుజ్జగింపు

మాస్కో, జనవరి 25:

గల్ఫ్‌లో జరుగుతున్న సాయుధ సంఘర్షణలో సంయమనం పాటించాలిస్సిందిగా ఇజ్రాయెల్‌ను సోవియట్‌యూనియన్ విజ్ఞప్తిచేసింది. తమపై రెండు పేరారి ఇరాక్ క్షిపణిదాడులు జరిగాక తిరుగుదెబ్బ తీయాలన్న భావం ఇజ్రాయెలీ నాయకులలో బలపడడం సహజం. అయితే తొలిదాడి జరిగాక ఏవిధంగా సంయమనం పాటించారో మలిదాడి జరిగాక కూడా ఇరాక్ రెచ్చగొట్టే చర్యల వలలో పడకుండా సంయమనాన్ని కొనసాగించడం వివేకవంతమైన విధానమవుతుందని సోవియట్ ఉపవిదేశాంగమంత్రి అలక్సాండర్ బెలోనగోవ్ చెప్పారు.

'గల్ఫ్‌ప్రాంతంలో యుద్ధం నాటకీయంగా విస్తరిస్తోంది. ఇది యితరదేశాలకు విస్తరించే ప్రమాదం నిజంగా ఉంది. సైనికచర్యలు విస్తరించకుండా, యితర ప్రాంతాలకు యుద్ధం వ్యాపించకుండా నిరోధించేందుకై సోవియట్‌యూనియన్ యత్నిస్తున్నది. సోవియట్ నాయకత్వం యీ లక్ష్యసాధనకై చురుగ్గా కృషిచేస్తున్నది. ఇరాక్ రసాయన ఆయుధాల ప్రయోగానికి పాల్పడబోదని ఆశిస్తున్నాం. అయితే యీ యుద్ధం ఆరంభం కాకముందే తాము రసాయనిక ఆయుధాల వాడకానికి సైతం వెనుదీయబోమని సద్దాంహుస్సేన్ బహిరంగంగా ప్రకటించి ఉన్న విషయాన్ని కూడా మనం మరువరాదు. ఇరాక్‌వద్ద రసాయనికాయుధాలు గణనీయంగా ఉన్నాయన్నది వాస్తవం. అయినా ఇరాకీ నాయకత్వం రసాయనిక, సూక్ష్మక్రియ ఆయుధాల ప్రయోగానికి పాల్పడబోదనే మేము ఆశిస్తున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలు ముఖ్యంగా 1925 జెనీవా ఒప్పందం రసాయన, సూక్ష్మక్రిమి ఆయుధాల ప్రయోగాన్ని నిర్ద్వంద్వంగా నిషేధిస్తున్నది. ఈ ఒప్పందాలను అందరూ బేషరతుగా పాటించాలని ప్రపంచదేశాలన్నీ కోరుతున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సైతం అనేకదేశాల భద్రతవ్యమే డోలాయమానంగా ఉన్నప్పుడు కూడా రసాయనిక ఆయుధాలు వాడలేదు. గల్ఫ్‌యుద్ధంలో కూడా వాటిని ప్రయోగించరనే మేము ఆశిస్తున్నాం.

సోవియట్ విదేశాంగశాఖ యీ సమస్యపై ఒక ప్రత్యేక ప్రకటనను జారీచేస్తుంద'ని కూడా బెలోనగోవ్ చెప్పారు.

రాష్ట్రపతిపాలన గోవాలో రద్దు

పానాజి, జనవరి 25:

గోవాలో రాష్ట్రపతి పాలనను రద్దు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటనపై రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకట్రామన్ శుక్రవారం ఉదయం సంతకం చేసినట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. డిసెంబర్ 14న అక్కడ రాష్ట్రపతిపాలన విధించారు.

డిసెంబర్ 2వ తేదిన డాక్టర్ లూయీస్ ప్రోటో బార్బోసా నాయకత్వంలోని గోవా ప్రభుత్వాన్ని మహారాష్ట్ర గోమంతక్ పార్టీ మద్దతును ఉపసంహరించుకొనడంతో శ్రీ బార్బోసా ప్రభుత్వం మైనారిటీలో పడింది.

శాస్త్ర,సాంకేతాభివృద్ధికినిధులివ్వాలి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25:

ప్రణాళికా రంగంలో కేవలం శాస్త్ర విజ్ఞానాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించే కన్నా, ప్రతీరంగంలోనూ శాస్త్ర సాంకేతిక విజ్ఞానాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తే సముచితంగా వుంటుందని రాష్ట్ర ప్రణాళికా బోర్డు చైర్మన్ శ్రీ బి.పి.ఆర్. విఠల్ అభిప్రాయపడ్డారు.

సచివాలయంలో ఇవాళ 'యోజన' ప్రత్యేక సంచికను విడుదల చేస్తూ శ్రీ విఠల్ పై విధంగా పేర్కొన్నారు. ప్రణాళికా రంగంలో శాస్త్రవిజ్ఞానం అంతర్భాగంకావాలని శ్రీ విఠల్ పేర్కొంటూ ప్రతీరంగంలో అవసరమైన శాస్త్ర సాంకేతిక విజ్ఞానం కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తే దేశం ప్రగతిపథంలో పయనిస్తుందని చెప్పారు. మన దేశంలో శాస్త్రవేత్తల సంఖ్య అధికమని గర్వంగా చెప్పుకొని ప్రయోజనంలేదనీ, అధిక జనాభాలో శాస్త్రవేత్తల సంఖ్య అధికమవటంలో గొప్ప సంగతేమీకాదని శ్రీ విఠల్ అభిప్రాయపడ్డారు. శాస్త్రవేత్తల్లో శాస్త్రీయ ప్రమాణాలు పెరగాల్సిన అవసరం వుందని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

విద్యాబోధన ఏ భాషలో కొనసాగాలనే విషయాన్ని ముందుగా పరిష్కరించాలనీ, స్వాతంత్ర్య మొచ్చి నాలుగు దశాబ్దాలు గడిచినా భాషా సమస్య ఒక కొలిక్కి రాకపోవటం విచారకరమని ఆయన అన్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే భవిష్యత్తునేదే వుండదని ఆయన పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతికరంగాల్లో దేశం వెనుకబడివుండటానికి పాక కోణంలో తల్లితండ్రులే కారణమని శ్రీ విఠల్ అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ పి.కె. దొరైస్వామి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో శాస్త్రసాంకేతిక బోధనకోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్ని చెప్పారు.

సామాజిక ఆర్థికపరమైన మార్పులను సమాజంలో తీసికొని రావాలంటే క్రియాత్మకంగా ప్రణాళికను రూపొందించాలనీ, క్రియారహితంగా కూర్చుంటే ఫలితం కనిపించదని శ్రీ దొరైస్వామి అన్నారు. ప్రణాళిక ద్వారా ఇలాంటి మార్పు తీసికొనిరావాలంటే ప్రణాళిక శాస్త్రీయపరమైన విజ్ఞానం యొక్క చేయూత కావాలని ఆయన చెప్పారు. సమావేశంలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. విజిలెన్స్ డైరెక్టర్ శ్రీ కె.సదాశివరావు ప్రసంగించారు. తొలుత యోజన సంపాదకుడు శ్రీ సి.జి.కె.మూర్తి స్వాగతం పలుకగా పిదప సహసంపాదకుడు శ్రీ బుచ్చిరాజు వందన సమర్పణ చేశారు.

మారణహోమానికి విరుగుడుజాగృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25:

దేశంలో నేడు ప్రజాస్వామ్యం సెక్యులరిజం, ఐక్యమత్యం ప్రమాదంలో పడ్డాయని ఇలాంటి పరిస్థితి ముందెన్నడూ ఎదురుకాలేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి అన్నారు. నేడిక్కడ భాస్కర ఆడిటోరియంలో జంటనగరాల రోటరీసంస్థ ఏర్పాటు చేసిన గణతంత్రదినోత్సవం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

మనపునాది సవ్యంగా లేని కారణంగా సమాజంలో ఇంకా ఇప్పటికీ ఆకలి, దారిద్ర్యం నిక్షణ్ణాస్యత కొనసాగుతూనే వున్నాయని అయితే అభివృద్ధికై ప్రభుత్వాలుచేసిన్నట్టే పథకాలు సామాన్యప్రజలకు చేరేమార్గంలో అడ్డంకులు వుంటూ వున్నాయని శ్రీ జనార్దనరెడ్డి అన్నారు.

విభిన్న భాషలూ, మతాలూ భావాలు వున్నమనదేశం పూలదండతో పోల్చి చెబుతామని అయితే మన ఆదర్శాలు, ఆశయాలూ లౌకికత్వం ప్రజాస్వామ్యం వంటి వ్యవస్థలకు ప్రమాదం వాటిల్లడం మాస్తేమన పూలదండలోని దారం బలంగాలేదోమోనన్న అనుమానం కలుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

సమాజంలో వున్న అంధ విశ్వాసాలు, ఇబ్బందులు నివారించడానికి రోటరీ వంటి సేవాసంస్థలు ముందుకురావాలని ఆయన కోరారు. ఇలాంటి స్వచ్ఛందసేవాసంస్థలకు ప్రభుత్వ తోడ్పాటు లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజలకు అందించే తోడ్పాటును లబ్ధిదారులకు అందించడంలో స్వచ్ఛంద సేవాసంస్థలు సహకరించాలని శ్రీ జనార్దనరెడ్డి కోరారు. ప్రభుత్వం ప్రజలకు నూరుసైసల మేరకు సహకారం అందించదలుచుకుంటే అది ప్రజలను చేరే సరికి 70 పైసలకే పరిమితం అవుతున్నదని ఈ 'లీకేజీ'ని అరికట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు.

విశ్వవిద్యాలయం చదువులతో విద్యార్థులు కాలాన్ని వృధాచేస్తున్నారని యూనివర్సిటీ ఎడ్యుకేషన్ స్టేటస్ సింబల్‌గా మారిపోయిందని ఇలాంటి విద్యపై ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఇలాగాక యువత ఔత్సాహిక పెట్టుబడులు పారిశ్రామికమార్గంలో అనుక్తిచూపాలని ఆయన కోరారు.

మనలోవున్న 'హిప్పోక్రసీ'ని తొలగించుకుని అభివృద్ధిపథంలో అడుగువేయాలని స్వాతంత్ర్యానికి పూర్వం ఒకటి తప్ప గడచిన నాలుగు దశాబ్దాలలోనూ 'సైన్సురంగం'లో మనదేశానికి సాటి బహుమతులేరాలేదని మనకు సరైన ప్రణాళికేలేదని శ్రీ జనార్దనరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ పరిస్థితి మారాలని మనలోని సామాజిక దురాచారాలను తొలగించుకుని ప్రగతిసాధనలో ముందడుగు వేయాలని ఆయన కోరారు.

ఓల్‌అవీవ్‌పై ఇరాకీ స్కడ్ జరిపిన క్షిపణిదాడిలో ధ్వంసమైన ఇంటిలోని వస్తువులను వెతుక్కుంటున్న ఇంటి యజమానురాలు.

సీమ, తెలంగాణాలపై ఫిబ్రవరిలో పి.సి.సి.చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 25:

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఫిబ్రవరి చివరి వారంలో సమావేశమైనప్పుడు రాయలసీమ, తెలంగాణా సమస్యలు గురించి చర్చించగలదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి.హనుమంతరావు శుక్రవారం ఇక్కడ గాంధీ భవన్‌లో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

రాయలసీమ సమస్యల గురించి ఆందోళన జరపనున్నట్లు కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ ఎం.వి.మైసూరారెడ్డి తెలంగాణా సమస్యల పరిష్కారానికి శాసనసభ్యుల ఫోరం ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి చేసిన ప్రకటనలు గురించి ఒక విలేకరి శ్రీ హనుమంతరావు దృష్టికి తేగా, సమస్యలు ప్రాంతాలకు సంబంధించినవి కాబట్టి వాటిని పి.సి.సి స్థాయిలో చర్చించడం జరుగుతుందని అన్నారు. అలాగాక ఎవరైనా పొరపాటు చూపితే అవి వ్యక్తిగతం కాగలదని ఆయన అన్నారు. అన్ని సమస్యలు పి.సి.సి స్థాయిలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు.

మార్చి 5, 6 తేదీల్లో గుంటూరులో రోశ్‌గార్ యోజనపై జరిగే రెండు రోజుల సమావేశాన్ని ప్రారంభించవలసిందిగా ఎ.ఐ.సి.సి అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీని అహ్వానించినట్లు శ్రీ హనుమంతరావు తెలిపారు. ప్రారంభ సమావేశంలోగాని, ముగింపు సమావేశంలోగాని పాల్గొనవలసిందని కోరడం జరిగిందని శ్రీ రాజీవ్‌గాంధీ ఇంకా అమోదం తెలుపలేదని శ్రీ హనుమంతరావు అన్నారు. గుంటూరు సమావేశాలు ఏర్పాటు బాధ్యతను 20 సూత్రాల కార్యక్రమాల అమలు సంఘం అధ్యక్షుడు, పి.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ రాయపాటి సాంబశివరావుకు అప్పగించినట్లు శ్రీ హనుమంతరావు తెలిపారు.

హౌలీరోజు సమావేశంలో పూర్తిగా సర్పంచులు తమ సమస్యలను చర్చిస్తారని పి.సి.సి అధ్యక్షుడు చెప్పారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహణ గురించి ఈనెల 27, 28 తేదీల్లో ఢిల్లీలో జరిగే సమావేశాలకు పి.సి.సి అధ్యక్షుడు శ్రీ కె.ఆర్. అమోన్ హాజరు కాగలరని శ్రీ హనుమంతరావు చెప్పారు.

నారాయణఖేడ్ పోస్టల్ సంఘటనలపై నిజానిజాలు తెలుసుకోవడానికి పి.సి.సి నియమించిన బృందం ఇవాళ అక్కడకు వెళ్లిందని, వారు 27న తమకు నివేదిక ఇస్తారని, ఆ నివేదికను తాము ముఖ్యమంత్రికి సమర్పించగలమని శ్రీ హనుమంతరావు తెలిపారు. ఈ బృందంలో సర్వశ్రీ కె.ఆర్.ఆమోన్, నంది ఎల్లయ్య, పి.ఆర్.దామోదర్, ఎన్.సి, ఎన్.టి కన్వీనర్ శ్రీ ఆశీర్వాదం; పి.సి.సి సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఆర్.రాజ్యలక్ష్మి వున్నారు.

తూర్పు గోదావరి, ప్రకాశం, విజయవాడసిటీ, వరంగల్, నల్గొండ జిల్లాలు, తిరుపతి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం నాలుగు రోజుల్లో జరగగలదని శ్రీ హనుమంతరావు చెప్పారు.

డాక్టర్ అంబేద్కర్ శత జయంతి నిర్వహణకు ఏర్పాటు చేసిన సంఘంలోకి మరికొందరు ప్రముఖులను అన్ని వర్గాలవారిని చేర్చుకోవడం జరుగుతుందని ఏప్రిల్ 14లోగా బలహీనవర్గాలపై అత్యాచారాలు, నివేశన స్థలాలు, భూముల సంపీణి గురించి సదస్సులు నిర్వహించనున్నట్లు శ్రీ హనుమంతరావు తెలిపారు.

నేదురుమల్లి 'కీలుబొమ్మ'

హైదరాబాద్, జనవరి 25:

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి సంఘ విద్రోహశక్తిగా కొందరు శాసనసభ్యుల చేతుల్లో 'కీలుబొమ్మ'గా మారాడని

తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి, శాసనసభ్యుడు శ్రీ నారాచంద్రబాబునాయుడు ప్రకటించారు.

స్వంత నిర్ణయాలు తీసుకోలేని ఈ ముఖ్యమంత్రిని తాము 'ముఖ్యమంత్రి'గానే గుర్తించడం లేదని

తెలుగుదేశంపార్టీ శాసనసభాపక్షం కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని 'బ్లాక్‌మెయిల్' చేస్తున్నారని వారి బెదిరింపులకు ఆయన లొంగిపోతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన 'నారాయణఖేడ్' అత్యాచార ఉదంతాన్ని ఉదహరించారు.

నారాయణఖేడ్ సంఘటనలపై మొదట్లో అనుకూలంగానే ప్రతిస్పందించిన ముఖ్యమంత్రి ఆ తర్వాత మాటమార్చి న్యాయవిచారణ జరిపించాలన్న తమ డిమాండ్‌ను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని శ్రీ బాబు విమర్శించారు. ఈ సంఘటనలో నేరస్తులైన కాంగ్రెస్ ఎమ్మెల్యే, మండలాధ్యక్షుల ఒత్తిడికి ముఖ్యమంత్రి లొంగిపోయి ఈ రీతిగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు.

అయితే ఇదెంతోకాలం కొనసాగదని ప్రజలే తిరగబడేరోజు వస్తుందని శ్రీ బాబు హెచ్చరించారు. తాము గతంలో డా.చెన్నారెడ్డి ప్రభుత్వం పాల్పడిన అవినీతి, అక్రమాలపై సమర్పించిన సాక్ష్యాధారాలను గురించి ముఖ్యమంత్రి మలకనగా మాట్లాడడంపట్ల శ్రీ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము సమర్పించిన సాక్ష్యాధారాలను ముఖ్యమంత్రి 'చెత్తకాగితాలుగా' పేర్కొనడంతో శ్రీ జనార్దన్‌రెడ్డి వైఖరి ఏమిటో అర్థమైపోయిందని గతంలో అసమ్మతివాదులైన శ్రీ రాజశేఖరరెడ్డి, శ్రీ శ్రీనివాసులు రెడ్డి తదితరులు కూడా ఈ ఆరోపణలే చేశారని మరి వారి ఆరోపణలు కూడా చెత్తేనని అంగీకరించాల్సి వుంటుందని శ్రీ బాబు అన్నారు.

డా.చెన్నారెడ్డి హయాంలో జరిగిన అవినీతి కుంభకోణాల భారీమొత్తాల్లో పార్టీ నిధుల రూపేణ కొంత ధనం కాంగ్రెస్ నేత శ్రీ రాజీవ్‌కు కూడా చేరిందని అందుకే ముఖ్యమంత్రికి ఆ అక్రమాలను గురించి విచారణ జరిపించే ధైర్యంలేదని ఆయన వ్యాఖ్యానించారు.

తాము సమర్పించిన సాక్ష్యాధారాలు సరైనవోకావో తేల్చడానికిగాను న్యాయవిచారణాధికారితో కూడిన ఒక కమీషన్‌ను ఏర్పాటుచేయాలని లేదా పాత్రికేయులతో కూడిన కమిటీనైనా వేయాలని శ్రీ బాబు డిమాండ్ చేశారు. తమ ఆరోపణలూ తాము సమర్పించిన సాక్ష్యాధారాలు అన్నీ నిర్దిష్టమైనవేనని శ్రీ బాబు తెలిపారు.

అధికధరలపై ఆగ్రహం

రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని 'గల్ఫ్' యుద్ధం ప్రారంభంకాకముందు నుండే ఈ ధరల పెరుగుదల మొదలైందని శ్రీ బాబు అన్నారు. ధరలను నియంత్రించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

దేశంలోని మిగతా ప్రాంతాలకంటే ఆంధ్రప్రదేశ్‌లోనే ధరల పెరుగుదల హెచ్చుగా వున్నదని, తమిళనాడు ధరలతో పోల్చి చూస్తే ఈ విషయం స్పష్టమవుతుందని శ్రీ బాబు అన్నారు.

కనీవినీఎరుగనియుద్ధం

లండన్, జనవరి 25:

గల్ఫ్ యుద్ధ పరిస్థితిని వివరించే అంశంపై బ్రిటిష్ సమాచారశాఖల నిపుణులు ఒక విశ్లేషణ చేశారు. జర్నలిస్టులకున్న విచ్చుకత్తిధర్మాలననుసరించి యుద్ధ వార్తలను ప్రజలకు అందించడం జరుగుతుందని నిపుణులు పేర్కొన్నారు. గల్ఫ్ ప్రాంతంలో ఉపయోగించే శాటిలైట్ కమ్యూనికేషన్ ద్వారా లభ్యమయ్యే సమాచారాన్ని గురించి మిలిటరీ అధికారులు విలేకరులకు వివరిస్తారు.

టెలివిజన్‌లో ప్రసారమయిన ఈ చర్చలో 'డైలీ టెలిగ్రాఫ్' ఎడిటర్ మాక్స్ హాస్టింగ్స్, ప్రముఖ బ్రిటిష్-జర్నలిస్ట్ జాన్‌పిల్గర్, 'ఇండిపెండెంట్ టి.వి న్యూస్' ఎడిటరి స్టెవర్ట్ పర్విస్, ప్రముఖ రచయిత జాన్ ఒవెన్ ప్రభృతులు పాల్గొన్నారు. గల్ఫ్ యుద్ధ సమయంలో ప్రచారసాధనాల, జర్నలిస్టుల పాత్ర అనే అంశాన్ని వీరు చర్చించారు.

గల్ఫ్ యుద్ధంపై పలువురు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇటువంటి యుద్ధం ఇంతకుముందు ఎప్పుడూ జరగలేదని చాలా మంది అభిప్రాయపడ్డారు. యుద్ధ సమయాలలో మిలిటరీ అధికారులు, సత్యాన్ని వక్రీకరించి చెప్పడమో, కప్పిపుచ్చడమో జరుగుతుందన్న ఆరోపణను వారు అంగీకరించారు.

మీడియాపై అమెరికా ఇలా నిబంధన విధించడాన్ని చాలా మంది జర్నలిస్టులు నిరసించారు. ఇది చట్ట విరుద్ధమని వారు ఆరోపించారు. అధికారిక సమాచారంపైనే ఆధారపడితే ముఖ్యమయిన అనేక విషయాలను కోల్పోతామని జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. రిపోర్టర్లు సమాచారాన్ని లెక్కలోకి తీసుకుని ప్రజలకు కొంతయినా నిజాన్ని తెలియపరచగలరని వారన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని గురించి ప్రస్తావిస్తూ జర్నలిస్టులు, మిలిటరీ కమ్యూనికేషన్లను జైపాన్ చేసుకునే శక్తి ప్రసార సాధనాలకు ఉండాలి అన్నారు.

ఇరాన్-ఇరాక్ మధ్య జరిగిన సుదీర్ఘ పోరాటంలో ఇరాకీలు యుద్ధేచ్ఛగా సత్యాన్ని వక్రీకరించారని చర్చలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

అమెరికన్ పైలట్‌పై రాళ్లు

లండన్, జనవరి 25:

ఇరాక్ చేతిలో చిక్కిన అమెరికన్ పైలట్‌ను కొందరు రా

నింగినంటిన నిత్యావసర సరుకులు

న్యూఢిల్లీ, జనవరి 25: గల్ఫ్‌లో యుద్ధం ప్రారంభమయిన నాటి నుంచి సరకుల కొరత ఏర్పడుతుందేమోనన్న అనుమానంతో ప్రజలు విరివిగా సరుకులను కొనుగోలు చేయడంవల్ల దేశంలోని అనేక నగరాలలో వ్యాపారస్తులు నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచేశారు.

నిత్యావసర వస్తువుల ధరలలో పెరుగుదల ఉండబోదని అధికారులు,వ్యాపారసంస్థలు ప్రకటించినప్పటికీ, వినియోగదారులలో మాత్రం ధరలు పెరగవచ్చునన్న అనుమానం రోజురోజుకూ ప్రబలుతోంది. ఈమేరకు యు.ఎన్.ఐ. ఒక సర్వేను నిర్వహించింది. వంటనూనెలు బియ్యం, గోధుమ, పంచదార వంటి వస్తువులలో గత పది రోజులలో ధరలు ఒకే రీతిలో పెరగగా, ఉల్లిపాయలు, టామాటోలు, ఇతర కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయని ఈ సర్వేలో వెల్లడైంది.

పెరిగిన ధరలను అదుపులోకి తెచ్చేందుకు అధికారులు చాలా ప్రాంతాలలో అక్రమ నిల్వదారులపై దాడులు నిర్వహించడం వంటి అనేక చర్యలు తీసుకుంటున్నారు. యు.ఎన్.ఐ. ధరల పెరుగుదలపై రాష్ట్రాలవారిగా సర్వే నిర్వహించింది. పెరిగిన ధరలను అదుపులోకి తెచ్చేందుకు వ్యాపారరంగాలపై నిఘా ఉంచామని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.కె.నయనార్ తెలిపారు. రు 800 టన్నుక్వింటాలు పంచదార యుద్ధ కారణంగా రు.900 కు పెంచారని దానిని రు. 790 కు తగ్గేలా చర్యలు తీసుకున్నామని అలాగే మిగతా వస్తువుల ధరలను కూడా అదుపులో పెట్టగలిగామని ఆయన చెప్పారు.

ఇంకా అనేక ఇతర నగరాల నుంచి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. కొచ్చిన్‌లో నిత్యావసర వస్తువుల ధరలు 10 నుంచి 20 శాతం వరకు పెరిగాయి.

వంటనూనెల ధరలు కిలోకు ఆరు నుంచి ఏడు రూపాయల వరకు పెరగడమే కాక, పాపులర్ బ్రాండ్ సరకులు మార్కెట్‌లో దొరకడమేలేదని ఈ సర్వే పేర్కొంది.

గత కొద్దిరోజులలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా బియ్యం, వంటనూనెలు, కూరగాయల వంటి నిత్యావసర వస్తువులు ధరలు కూడా పెరిగాయి. అయితే పామోలిన్ తప్ప బియ్యం, గోధుమ, పంచదార, కిరోసిన్, పెట్రోలు వంటి వస్తువులలో ఎటువంటి కొరతలేదని చీఫ్ రేషనింగ్ అధికారి శ్రీ అజయ్ మిశ్రా తెలిపారు.

ఇదిలా ఉండగా వ్యాపార వేత్తలు మాత్రం ధరలలో ఎటువంటి పెరుగుదలలేదని, ధరల పెరుగుదల గురించి వినియోగదారులు రకరకాల కథలను చెబుతున్నారని అంటున్నారు.

పౌరసరఫరాల విభాగానికి చెందిన అధికారులు అక్రమ నిల్వ దారులపైన, బ్లాక్ మార్కెటర్ల పైన దాడులు జరిపి ధరలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గత కొద్దిరోజులలో వారు దాడులు జరిపి లక్షలాది రూపాయల విలువగల అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.

తమిళనాడులో యు.ఎన్.ఐ. సర్వే జరపగా అక్కడ నిత్యావసర వస్తువులకు ఎటువంటి కొరతలేదని, అయితే ధరలు మాత్రం విపరీతంగా పెరిగాయని వెల్లడైంది. గల్ఫ్‌లో యుద్ధానికి ముందు క్వింటాలు రు. 3,650 ఉన్న వేరుసెనగనూనె ఇప్పుడు రు. 3,800 కు పెరిగింది.

అక్కడ కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. ఎప్పుడూ లేని విధంగా ఉల్లిపాయలు కిలో రు. 10 పలుకుతోంది. క్వింటాలు పంచదార రు. 795 నుంచి రు. 850 కు పెరిగింది.

పాండిచ్చేరిలో యుద్ధ భయంతో ముందుగానే కూరగాయల ధరలను పెంచేసినప్పటికీ, అవి ఇప్పుడు నెమ్మదినెమ్మదిగా తగ్గుముఖం పడుతున్నాయి. అయితే వంటనూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం. ఆకాశాన్నంటుతున్నాయి.

ఇక కర్నాటకలో ధరలు మరీ పెరిగాయి. సోనామసూరి బియ్యం కిలో రు.7-10 నుంచి 8-30 కు పెరగగా, గోధుమలు కిలో 5-60 నుంచి రు. 8-20 కి, పంచదార కేజీ రు. 8-50 నుంచి పదికూపాయలకు పెరిగాయి. అలాగే వేరుశనగనూనె కూడా కిలో రు. 38 నుంచి రు. 42 కు పెరిగింది. అయితే రాష్ట్రంలో పాయిల్ కొరత ఉందని, పంచదార రేషన్‌కార్డుల మీద దొరకడంలేదని సర్వే తెలిపింది.

రాజస్థాన్‌లో ధరలు 15 నుంచి 30 శాతం వరకు పెరిగాయి. నిత్యావసరవస్తువులు మామూలు ధరలలో లభించేలా చూచేందుకు రాష్ట్ర అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అందే గోధుమకోటాను 20,000 టన్నులకు పెంచారు.

మధ్యప్రదేశ్‌లో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గతవారం కేజీ 66 రుపాయలున్న నెయ్యి ఇప్పుడు రు 74కు పెరిగింది. కేజీ పంచదార రు.9, వేరుసెనగనూనె కిలో రు. 41 ఉండగా కూరగాయలు కిలో 12 రూపాయల వరకు పెరిగాయి. ధరల పెరుగుదలను తగ్గించేందుకు ఎనిమిది పరిశోధక బృందాలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అయితే ఇక్కడ డీసెల్, వంటగ్యాస్, కిరోసిన్ కొరత ఉన్నట్లు సర్వే వెల్లడిచేసింది. డీసెల్ మాత్రం లీటరు రు. 12 కొన్నన బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు.

యుద్ధఖర్చుఅంచనా

వాషింగ్టన్, జనవరి 25: గల్ఫ్‌యుద్ధం మూడునెలలు జరిగితే అమెరికాకు 86 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందని కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం అంచనావేసింది. ఒక నెలకు కనీసం 17 బిలియన్ డాలర్లు ఖర్చవుతుందని అంచనా.

యాదవ యువజనసంఘం మహజరు

హైదరాబాద్, జనవరి 25: ఆంధ్రప్రదేశ్ యాదవ యువజన సంఘం ప్రతినిధిబృందం ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డిని వారి నివాసగృహంలో కలుసుకొని విజ్ఞాపనపత్రం అందజేసినారు. ఈ ప్రతినిధి బృందానికి ఆంధ్రప్రదేశ్ యాదవ యువజనసంఘం అధ్యక్షులు జె.శ్రీనివాస్ యాదవ్, కన్వీనర్ ఎ.రాజేశ్వర్‌యాదవ్ నాయకత్వం వహించారు. ఇంకా ఈ ప్రతినిధి బృందంలో ఎం.బి.కృష్ణయాదవ్, భీమ్‌రావ్‌యాదవ్, జి.నర్సింగరావ్‌యాదవ్, వి.కృష్ణారావ్ వున్నారు.

రాష్ట్రములో ఒక కోటి 50లక్షల మంది యాదవులు వున్నారని వారు తెలిపారు. రాష్ట్రములో యాదవులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు వివరించారు. వారి సంక్షేమం, అభివృద్ధికి తగిన ప్రోత్సాహం ఇవ్వవలసినదిగా కోరారు. ముందునుండి అధికశాతం యాదవులు కాంగ్రెస్‌పార్టీని బలపరుస్తూ కాంగ్రెస్‌పార్టీలోనే వున్నారని వివరించారు.

రాష్ట్ర యువజనకాంగ్రెస్‌లోగాని, పి.సి.సి.లోగాని, మంత్రివర్గంలో, వివిధ కార్పొరేషన్లలో యాదవ వర్గానికి సరైన ప్రాతినిధ్యం లేదని వారు ముఖ్యమంత్రికి విన్నవించారు. ముఖ్యమంత్రి ఈ మహజరు పరిశీలించి తగుచర్యలు తీసుకొని న్యాయం చేస్తామని హామీఇచ్చినట్లు శ్రీనివాస్‌యాదవ్, రాజేశ్వర్‌యాదవ్ తెలిపారు.

టి. వి. 26-1-91 శనివారం

ఉ. 7.00 ఉదయంప్రసారాలు
9.30 న్యూఢిల్లీలో జరిగే రిపబ్లిక్ దినోత్సవవేడుకల ప్రత్యక్షప్రసారం
మ. 1.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
2.00 హిందీలోవార్తలు
2.08 మర్‌బాహర్
2.30 వైరైటీకార్యక్రమాలు
3.00 ఆంగ్లంలోవార్తలు
3.08 యువజనకార్యక్రమం-దేశభక్తి గేయాలు
3.30 డాక్యుమెంటరీ
4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా. 5.00 పాశ్చాత్యసంగీతం
5.30 హిందీచలనచిత్రం
7.30 వార్తలు
7.50 హిందీచలనచిత్రం తరువాయిభాగం

జాతీయకార్యక్రమాలు

8.30 సమాచార్
9.00 చరిత్రహీన్-సీరియల్
9.30 దిన్యూస్
10.00 రిపబ్లిక్ దినోత్సవ వేడుకలపై టి.వి.నివేదిక
10.30 కవిసమ్మేళన్
11.30 ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్-ముఖ్యాంశాలు

ఆకాశవాణి 26-1-91 శనివారం

హైదరాబాద్ "ఎ"

ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, ప్రభాతగీతం
6.10 భక్తిరంజని
6.30 జ్యోతిషం
7.00 ఈనాటిప్రసారవిశేషాలు
7.15 రిపబ్లిక్ దినోత్సం సందర్భంగా గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ సందేశం
8.30 కర్నాటకసంగీతం
9.30 ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ దినోత్సవ వేడుకలపై ప్రత్యక్షవ్యాఖ్యానం-ఇంగ్లీషులో
సా. 6.30 గ్రామసీమలు
7.15 ఇల్లువాకిలి
రా. 9.30 జాతీయసంగీత కార్యక్రమం
11.10 వాతావరణసూచన

హైదరాబాద్ "బి"

ఉ. 6.30 వందేమాతరం, మంగళధ్వని
7.45 కర్నాటకసంగీతం
8.00 యువవాణి-తెలుగు
8.25 యువవాణి-హిందీ
9.10 న్యూఢిల్లీ జరిగే రిపబ్లిక్ దినోత్సవాలపై ప్రత్యక్షవ్యాఖ్యానం-హిందీలో
మ. 1.30 రైల్వేసమాచారం, శాస్త్రీయసంగీతం
2.30 కన్నడకార్యక్రమం
సా. 6.45 నూర్జహాన్-క్లారినెట్
7.05 రైల్వేసమాచారం, యువవాణి-తెలుగు
రా. 8.10 తమిళజానపదగేయాలు
8.30 హిందుస్తానీసంగీతం
9.30 రైల్వేసమాచారం, నయూరంగ్-ఉర్దూకార్యక్రమాలు
10.30 వాతావరణసూచన

ఆలోచన

"మా ఆలోచన" ఆవిష్కరిస్తున్న "ఆంధ్రప్రభ" సంపాదకుడు శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు. చిత్రంలో పత్రికా సంపాదకుడు శ్రీ తడ్కా యాదగిరి ఉన్నారు

ప్రజలఆలోచనకు పత్రికలుపదును పెట్టాలి!

భూదాన్‌పోచంపల్లి, జనవరి 25: పత్రికలు సమాచారాన్ని అందించడమే ప్రధానంకాదని సృజనాత్మకత పెంపొందించి ప్రజల ఆలోచనలను ప్రభావితం చేయగలిగినప్పుడే ఏ పత్రిక లక్ష్యమైనా నెరవేరుతుందని 'ఆంధ్రప్రభ' ఎడిటర్ శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఇటీవల నల్లగొండ జిల్లా భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రంలోని 'మా ఆలోచన' కుడ్య(షక్ష) పత్రిక ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కర్తగా విచ్చేసిన శ్రీ పొత్తూరి సంచికను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగిస్తూ నేటి ఆధునిక ప్రపంచంలో ఉపగ్రహాలద్వారా దేశ, విదేశాలనుండి వార్తలను సేకరిస్తూ వివిధ ప్రాంతాలనుండి ప్రచురించే పత్రికలున్న పరిస్థితుల్లో కుడ్య పత్రిక వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. పత్రికల సర్క్యులేషన్ ముఖ్యంకాదని ఆ పత్రిక నిజాలను ఎంతవరకు ప్రచురిస్తుందో అదే ముఖ్యమని ఆయన అన్నారు. ఈ సమావేశానికి శ్రీ బి.రాములు (జర్నలిస్టు) సభాధ్యక్షత వహించారు. ఈ ఆవిష్కరణోత్సవంలో 'ఆంధ్రప్రభ' డిప్యూటీ ఎడిటర్ శ్రీ సుబ్బారాయుడు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక మండల అధ్యక్షులు శ్రీ బడుగు దానయ్య, జూలూరు సర్పంచ్ శ్రీ కె.గిరి, ఉపాధ్యక్షులు శ్రీ ఎల్. కాళిదాసురావులు ప్రసంగించారు. ఈ పత్రిక ఎడిటర్ శ్రీ తడ్క యాదగిరి స్వాగతం పలుకగా సంపాదక మండలి సభ్యుడు శ్రీ డి.లక్ష్మణ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

27న కవి సమ్మేళనం

హైదరాబాద్, జనవరి 25: అంబర్‌పేట మున్సిపల్ కాలనీలో శాంతి సంక్షేమ సమన్వయ కేంద్ర సమితి ఆధ్వర్యాన 'మత సామరస్య త్రిభాషా కవి సమ్మేళనం' 27న జరుగుతుంది. శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహిస్తారు. శ్రీ అబిద్ అలీ ఖాన్ ప్రారంభం చేస్తారు.

తెలుగు, హిందీ, ఉర్దూ భాషల ప్రముఖ కవులు యీ సమ్మేళనంలో పాల్గొంటారు.

జయరామన్ అస్తమయం

మద్రాసు, జనవరి 25: ప్రముఖ కర్నాటక సంగీత వాద్యకారుడు, సంగీత నాటక అకాడమీ అవార్డుగ్రహీత శ్రీ డి.కె. జయరామన్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 62 సంవత్సరములు. శ్రీ జయరామన్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

భారతదేశంలోను, విదేశాలలోను ఆయన కర్నాటక సంగీత ఉపాధ్యాయునిగా పని చేశారు. ఈ ఏడాది ఆయనకు మద్రాసు సంగీత అకాడమీ 'సంగీత కళావిధి' అవార్డును ప్రదానం చేసింది.

శ్రీ జయరామన్ కంచీపురం సమీపాన గల దమల్ వద్ద 1928 జూలై 22 న జన్మించారు.

జాతీయ మహిళాక్రీడోత్సవాలు

ఓవరాల్ ఛాంపియన్ పంజాబ్

హైదరాబాద్, జనవరి 25: ఈనెల 20నుండి 24వ తేదీ వరకు నిర్వహించిన 15వ జాతీయమహిళా క్రీడోత్సవాలలో పంజాబ్ మహిళలజట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకొన్నది. హాకీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడీ, టేబుల్‌టెన్నిస్ పోటీలలో స్వర్ణపతకాలను చేజిక్కించుకొన్న పంజాబ్ మహిళలు, జిమ్నాస్టిక్స్ పోటీలలో రజతపతకం సాధించి మొత్తం 33 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచారు. ఆంధ్రప్రదేశ్ మహిళలు 21పాయింట్లతో ద్వితీయస్థానం, పశ్చిమబెంగాల్‌జట్టు 17పాయింట్లతో తృతీయస్థానం సంపాదించారు. కర్నాటక జట్టుకు కూడా 17పాయింట్లు లభించాయి.

అథ్లెటిక్స్‌లో తమిళనాడుజట్టు 80 పాయింట్లతో ప్రథమస్థానం పొందింది. స్విమ్మింగ్‌లో కర్నాటకమహిళలు 99పాయింట్లతో ప్రథమస్థానం, పశ్చిమబెంగాల్ జట్టు 44పాయింట్లతో ద్వితీయస్థానం పొందాయి.

ఈక్రీడోత్సవాలలో ఉత్తమ అథ్లెట్‌గా తమిళనాడుకు చెందిన ఏంజిలాలిస్సీ ఎంపికైంది. కర్నాటకకు చెందిన ఇ.బి.శైల 100 మీటర్ల పరుగుపోటీలో 12.19 సెకన్లలో పూర్తిచేసి స్ప్రింట్‌క్వీన్‌గా ఎంపికైంది. ఢిల్లీ క్రీడాకారిణి సురేష్‌బాల 1500మీటర్ల పరుగుపోటీలో 4నిముషాల 39.9 సెకన్లలో గమ్యంచేరి ఈ పోటీలలో రెండవ స్వర్ణపతకాన్ని చేజిక్కించుకొన్నది.

4x400 మీటర్ల రిలే పరుగుపోటీలో తమిళనాడుకు స్వర్ణ, కర్నాటకకు రజత, పంజాబ్‌కు కాంస్యపతకాలు లభించాయి.

గురువారం సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్సవసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్.జనార్దన్‌రెడ్డి విజేతలకు బహుమతులను అందచేశారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ కొండా లక్ష్మారెడ్డి సభకు అధ్యక్షతవహించారు. "శాప్" వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్.భట్టాచార్య అతిథులకు స్వాగతం పలికారు. భారత క్రీడాసంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డా. డి.కె.టాండన్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ వి.పి.రామారావు తదితరులు సభలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో స్పోర్ట్స్‌స్కూల్

రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి త్వరలో రాజధానిలో ఒక ప్రత్యేక క్రీడల పాఠశాలను నెలకొల్పుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. క్రీడలలో ప్రతిభ చూపించిన బాలబాలికలకు ఈ పాఠశాలలో ప్రవేశం కల్పించి, వారికి విద్య గరపడంతోపాటు, క్రీడలలో ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు. ఈ పాఠశాల తగిన ఫలితాలను ఇస్తే, జిల్లాకేంద్రాలలో కూడా ఇటువంటి పాఠశాలలను నెలకొల్పుతామని ఆయన అన్నారు.

జోర్డాన్‌లో ఇస్లామిక్ ఉగ్రవాదనాయకుని అరెస్టు

అమ్మన్, జనవరి 25: ఇస్లామిక్ ఉగ్రవాద దళం నాయకుడు 'అల్టా అబురషిద్'ను అరెస్టు చేశారు. ముస్లింలందరు ఏకమై అమెరికా, మిత్రరాజ్యాల ప్రయోజనాలను నాశనం చేయవలసిందిగా ఆయన ఇంతకుముందు పిలుపునిచ్చారు.

జోర్డాన్ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని సహించబోదని యీ అరెస్ట్ స్పష్టం చేస్తున్నది. ఆ ఉగ్రవాద సంస్థపేరు ఇస్లామిక్ విమోచన పక్షం. ఆయన ఇచ్చిన పవిత్రయుద్ధం పిలుపుకు ఈజిప్ట్, సిరియా, మొరాకో, పాకిస్తాన్‌లు నాయకులు పదవీచ్యుతులు కాగలరని వివరించారు.

నొప్పి, బాధ వచ్చినప్పుడు ఉపశమనానికి మీరు ఎవరి దగ్గరికి వెళ్తారు?

'పోయిందే!'

అమృతాంజన్. సుమారు నూరు సంవత్సరాలుగా అమృతాంజన్ మీ తలనొప్పులకు, వెన్ను నొప్పులకు, బెణుకులకు, ఇతర శారీరక బాధలకు ఉపశమనం కలగచేస్తోంది. విశ్వసించిన, ఉపశమనం కలగచేసే అమృతాంజన్ — మీ జీవిత కాలమంతా మీ వెంటవుండే సహాయకారి.

అమృతాంజన్
పెయిన్‌బామ్
అమృతాంజన్ లిమిటెడ్
O&M 1782 TG

మీరు చేసే పొదుపు-దేశ సౌభాగ్యానికే సోపానం

1987 జాతీయ పొదుపు పథకం

ద్వార రూ. 40,000 ల వరకు పూర్తి పన్నురాయితీ పొందండి.

- ఈ ఖాతాను వ్యక్తులు తమ పేరు మీద గాని, తాను గార్డియన్‌గా వుంది మైనరు పేరుమీద గాని, హిందూ అవిభక్త కుటుంబ పెద్ద పేరుమీద గాని, వ్యక్తులతో కూడిన సంస్థల పేరుమీద గాని ప్రారంభించవచ్చు.
- 100 రూ.ల గుణకాలతో నెలకు రెండు డిపాజిట్లు మాత్రమే అనుమతించబడతాయి. సాలుకు 100 రూ.లకు తగ్గకుండా 40 వేల రూ.ల వరకు జమచేసుకోవచ్చు. ఆదాయం పన్ను చట్టం 80 సి.సి.ఎ) సెక్షన్ ప్రకారం ఈ జమలకు పన్నురాయితీకి అర్హత లభిస్తోంది.
- విత్‌డ్రా సమయంలో విత్‌డ్రా చేసుకున్న పూర్తి సొమ్ము వడ్డీతో సహా ఆదాయం పన్ను లెక్కింపులోకి వస్తుంది.



- అవసరమనుకుంటే 3 సం.ల తరువాత ఖాతాను రద్దు చేసుకోవచ్చు.
- పెట్టుబడి మీద లభించే వడ్డీమీద పూర్తి పన్నురాయితీ లభిస్తుంది.
- నామినేషన్ సౌకర్యం కలదు.
- పెట్టుబడి మీద సాలుకు 11% వడ్డీ లభిస్తుంది.
- ఖాతాను ఏ ప్రధాన తపాలా కార్యాలయంలో గాని శాఖా ఎంపిక చేయబడిన ఉప తపాలా కార్యాలయాల్లో ప్రారంభించవచ్చు.
- ఖాతాలో జమచేసే పూర్తి సొమ్ముకు సంపద పన్నురాయితీ లభిస్తుంది.

వివరాలకు:
మీ సమీపంలోని పోస్టాఫీసులో, కలెక్టరు కార్యాలయంలోని తాసిల్దార్ని లేదా జాతీయ పొదుపు సంస్థ జిల్లా పొదుపు అధికారిని లేదా ఈ సంస్థ ఏజంట్లను సంప్రదించండి

కమిషనర్
చిన్నమొత్తాల పొదుపు సంస్థ
తిలక్‌రోడ్, అబిడ్స్, హైదరాబాద్
ఫోను: 232939/234412

Printed and Published By Nageswararao Estates Ltd., at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-500 029, Editor: G.Sreeramamurthy, (Hyderabad) Phones: Business: 68092; Editorial: 68037.